epaper.vaartha.com
WWW.VAARTHA.COM
: fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

27-12-2024 శుక్రవారం
సంపుటి: 30 సంచిక: 329
పేజీలు: 10+4 వెల: 6.50

తాడేపల్లిగూడెం




# మన్మోహన్ అస్తమయం

● దేశంలో ఆర్థిక సంస్కరణల కర్తగా ఖ్యాతి ● కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో మాజీ ప్రధాని ● ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత ● 2004 నుంచి 14 వరకు యుపిఎ హయాంలో ప్రధానిగా బాధ్యతలు ● ఆర్థిక మంత్రిగా చెరగని ముద్ర.. ప్రణాళికా సంఘం చైర్మన్, ఆర్బీఐ గవర్నర్‌గా విశిష్ట సేవలు ● కేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ సహా పలు వర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్న నేత ● 1991 నుంచి 96 వరకు పివి కేబినెట్‌లో ఆర్థిక మంత్రి ● పద్మవిభూషణ్ సహా వివిధ పురస్కారాలందుకొన్న మన్మోహన్ ● ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసిన ప్రధాని మోడీ, సోనియా, రాహుల్, ప్రియాంక తదితర నేతలు



గురువారం ఎయిమ్స్‌లో మన్మోహన్ భౌతికకాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, న్యూఢిల్లీ, డిసెంబరు26:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం దిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అంతకు ముందు ఆయన ఇంట్లో మన్మోహన్ అస్వస్థతకు గురికాగా వెంటనే కుటుంబ సభ్యులు రాత్రి 8.06 గంటలకు ఎయిమ్స్‌కు తరలించారు. వైద్యులు ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ రాత్రి 9.51 గంటల నిమిషాలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణాన్ని ధృవీకరిస్తూ ఎయిమ్స్ వైద్యులు అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26,1932లో అప్పటి అవిభక్త భారతదేశంలో, ఇప్పటి పాకిస్తాన్ పంజాబ్‌లోని గాహ్‌లో జన్మించారు. విభజన సమయంలో ఆయన కుటుంబం భారత్‌కు వచ్చేసింది. అక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు, ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైయజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1982 సెప్టెంబర్ 15 నుంచి 1985 జనవరి 15 వరకు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశారు. 1987లో పద్మవిభూషణ్ అవార్డు అందుకున్నారు. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్‌సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను >>7

## అమరావతి, పోలవరానికి కేంద్రం సానుకూలం

### విభజన హామీలు, రావాల్సిన నిధులపై కేంద్రాన్ని కోరామన్న సిఎం చంద్రబాబు

### పెండింగ్ నిధులపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. డిసెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధానుల నిర్మాణానికి సహకరించేందుకు కేంద్రం సానుకూలరీతిలో ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు.'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు పలు విషయాలు పంచు కున్నారు.రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు అమలు,రావాల్సిన నిధులు ఇతరంశాలపై కేంద్రా న్ని కోరినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ముగిసింది. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదారాబాద్‌కు చేరుకున్నారు.నేడు ఆయన రాష్ట్ర మంత్రి టిజిభరత్ కుమార్తె వివాహానికి హాజరవుతారు. తరువాత హైదారాబాద్‌లోని తన నివాస గృహంలో బసచేస్తారు. ఆయన ఢిల్లీ పర్యటన వివరాలను, సిఎంఒ, సమాచార శాఖ నేడు అధికారి కంగా ప్రకటించాయి.చంద్రబాబు తన పర్యటనల్లో భాగంగా పలు కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొ న్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి >>2

## కోస్తాకు భారీ వర్ష సూచన

**విశాఖపట్నం, డిసెంబరు 26, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏపీలో రానున్న మూడు రోజుల్లో దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లోనూ, ఉత్తరకొస్తాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది. అల్పపీడన ప్రభావంతో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీచేసింది. బంగాళా ఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 24 గంటల్లో అల్పపీడనం బలహీన పడే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, >>2




గురువారం కర్ణాటకలోని బెలగావిలో సిడబ్ల్యుసి సమావేశానికి ర్యాలీగా వస్తున్న ఖర్గే, రాహుల్, సిఎం సిద్దరామయ్య, డికె తదితర నేతలు, కార్యకర్తలు

2లో

## 'ఎన్‌డిఎ సర్కార్ గుప్పెట్లో నలుగుతున్న ఎన్నికల సంఘం'







గురువారం బెలగావిలో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో ప్రసంగిస్తున్న ఖర్గే. చిత్రంలో రాహుల్ తదితరులు

# చంద్రబాబు భద్రతలో మార్పులు

## అటానమస్ డ్రోన్ల సాయంతో సెక్యూరిటీ

**విజయవాడ, డిసెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రతలో నూతన మార్పులు తీసుకుని వచ్చారు. ముఖ్యమంత్రి భద్రతకు సంబంధించి సాంకేతికను పెంచి సెక్యూరిటీని తగ్గించారు. చంద్రబాబు నివాసంలో అటానమస్ డ్రోన్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఏపీ 1 తన భద్రత పేరుతో ప్రజలు, కార్యకర్తలకు దూరం చేయొద్దని గతంలో చెప్పిన సీఎం.. ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో భద్రతను కుదించారు. ఉండవల్లి నివాసంలో డ్రోన్ తో పర్యవేక్షణ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి భద్రత పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. తిరుపతి వెళ్లిన సమయంలో భద్రత పేరుతో పరదాలు కట్టగా.. వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆ తర్వాత తన కోసం గంటల తరబడి ట్రాఫిక్ ను ఆపొద్దని సూచించారు. ప్రజలు, కార్యకర్తలను దూరం చేసేలా సెక్యూరిటీ ఉండకూడదని ఆదేశించారు. కానీ నిఘా విభాగం, సెక్యూరిటీవింగ్ మాత్రం ప్రోటోకాల్ ప్రకారం తప్పదని చెబుతోంది. ఈ క్రమంలో పోలీసులు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో అత్యాధునిక డ్రోన్ ను ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి షెడ్యూల్ కు తగినవిధంగా ప్రతి రెండుగంటలకు ఒకసారి డ్రోన్ షూట్ చేస్తున్నారు. ఒకవేళ అనుమానస్పదంగా ఏదైనా కనిపిస్తే మానిటరింగ్ టీమ్ కు సమాచారం అందిస్తారు. చంద్రబాబు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ డ్రోన్ అటానమస్ విధానంలో ఆటో పైలట్ గా ఆ సమయానికి ఎగురుతుంది. మళ్లీ దానికి అదే డెక్ పై ల్యాండ్ కాగానే చార్జింగ్ అవుతుంది.

# కేంద్రం సానుకూలం

>> జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నివాసంలో జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఎన్డీఏ మీటింగ్ అనంతరం కేంద్ర ఉక్కుశాఖామంత్రి కుమార స్వామిని సిఎం చంద్రబాబు కలిశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసే విషయంపై కేంద్ర మంత్రితో చర్చించారు. అనంతరం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. విశాఖ రైల్వే జోన్ పనుల శంకుస్థాపన, రాష్ట్రంలో చేపట్టిన, చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేసే అంశంపై చర్చించారు. అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు చేసినందుకు సిఎం ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం ముఖ్యమంత్రి ప్రధాని మోడీని ఆయన నివాసానికివెళ్లి కలిశారు. 45 నిముషాల పాటురాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని మోడీకి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎపికి కీలకమైన రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని, దాని వల్ల జరిగిననష్టాన్ని ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తెచ్చారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించామని అన్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధానికి వివరించిన సిఎం....ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చేడాలని ప్రధానిని కోరారు. దీంతో పాటు ఈ సంస్థ ఏర్పాటుకు వివిధ శాఖలకు సంబంధించి అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలని ప్రధానికి సిఎం విన్నవించారు. సాంకేతిక ఇబ్బందులు తొలగితే ప్రాజెక్టు వేగంగా పట్టాలు ఎక్కుతుందని... దీనికోసం సహకరించాని సిఎం కోరారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్తం చేసిందని 5 ఏళ్లకు రావాల్సిన రెవెన్యూ డెఫిషిట్ గ్రాంట్ ను మూడేళ్లలోనే వాడేసిందని తెలిపిన ముఖ్యమంత్రి.స్పెషల్ అసిస్టెన్స్ ద్వారా ఆర్థిక సాయం చేయాలని ప్రధానిని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి ఎపి ప్రభుత్వం విడుదల చేసిన స్వర్ణాంధ్ర విజన్ 2047ను ప్రధానికి అందజేశారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా....తమ వంతుగా రాష్ట్రం నిర్ధేశించుకున్న లక్ష్యాలను, వాటిని చేరుకునేందుకు సిద్ధం చేసిన ప్రణాళికలను, ఆలోచనలను ప్రధాని మోడీకి సిఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సాయం అందించాలని సిఎం కోరారు. వచ్చే నెలలో ప్రధాని చేతుల మీదుగా రాష్ట్రంలో భారీగా తలపెట్టిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిపే ప్రాజెక్టులపై ప్రధానితో ముఖ్యమంత్రి చర్చించారు.
అనంతరం కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో సిఎం భేటీ అయ్యారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సిఎం చంద్రబాబు వివరించారు.రాష్ట్ర అర్థిక పరిస్థితులు, వాటిని గాడిన పెట్టేందుకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. వివిధ శాఖలకు సంబంధించి కేంద్ర నిధులు విడుదల వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పట్టుకుని ప్రత్యేక సాయం చేయాలని కేంద్ర మంత్రులను సిఎం చంద్రబాబుకోరారు. ఈ భేటీల్లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, ఎంపీలు పాల్గొన్నారు.




గురువారం న్యూఢిల్లీలో పలువురు బాలలకు ప్రధాని పురస్కారం అందించిన రాష్ట్రపతి ముర్ము
బాలలతో ప్రధాని మోదీ

## 17 మంది బాలబాలికలకు

# 'ప్రధాని బాలపురస్కార్'

## ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** రాష్ట్రంలో విభిన్నరంగాల్లో అత్యున్నతంగా రాణించిన 17 మంది చిన్నారులకు ప్రధానమంత్రి బాలపురస్కార్ అవార్డులను ప్రదానంచేశారు. రాష్ట్రపతి నిలయంలోని సాంస్కృతిక కేంద్రంలో గురువారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముస్వయంగా ఈ బాలలకు అవార్డులు పంపిణీచేసారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలబాలికలను ఈ అవార్డులకు ఎంపికచేసారు. మొత్తం 17 మందిలో ఏడుగురు బాలురు, పది మంది బాలికలున్నారు. 14 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల నుంచి వీరిని ఎంపికచేసారు. సాహసం, కళలు, సాంస్కృతికం, పర్యావరణం, సృజనాత్మకత, సైన్స్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడల్లో రాణించినవారిని ఎంపికచేసి సత్కరించారు. అవార్డుగ్రహీతలకు పతకాలు, సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు అందచేసారు. అవార్డులు సాధించిన బాలబాలికలను రాష్ట్రపతి అభినందించారు. ఈ ప్రతిభ కలిగిన బాలబాలికలే నవీనభారతావనికి రూపశిల్పులు అవుతారని ఆమె ఆకాంక్షించారు. కాగా అవార్డు గ్రహీతల్లో ముగ్గురు దివ్యాంగ చిన్నారులు కూడా ఉన్నారు. వారిని కూడా వారి అభీష్టానికి అనుగుణంగా వారి రంగాల్లోప్రోత్సహించాలని రాష్ట్రపతి సూచించారు.

## గోదావరి, కృష్ణా, పెన్నా డెల్టా

# ఆధునీకరణ పనులకు రూ.800 కోట్లు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి** ఎపి ప్రభుత్వం జలవనరుల పనులకు నాబార్డు ద్వారా రూ.1000 కోట్ల రుణం సమీకరించనున్నది.ఈ నిధుల్లో అత్యధిక భాగం సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా కీలకమైన గోదావరి కృష్ణా, పెన్నా డెల్టా ఆధునీకరణ పనులకు ఇందులో రూ.800 కోట్లవరకు వ్యయం చేసేందుకు నిర్ణయించారు.ఇందుకు వీలుగా జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పర్యవేక్షణలో ఇరిగేషన్ అధికారులు ప్రణాళిక సిద్దం చేసారుజ చిన్ననీటి వనరుల అభివృద్దికి మరో రూ.100 కోట్లు, ఎత్తిపోతల పథకాల కోసం మరో రూ.100 కోట్లు నాబార్డు రుణంతో ఖర్చు చేయాలని పథక రచన చేశారు. జలవనరుల శాఖ నుంచి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఆర్ధికశాఖకు చేరుకున్నాయి. పురాతన గోదావరి డెల్టా కాలువల వ్యవస్థ ఆధునీకరణకు రూ.450 కోట్లు వెచ్చించాలని ఇందులో ప్రతిపాదించారు. గోదావరి తూర్పు డెల్టాలో 281303 ఎకరాలు, మధ్య డెల్టాలో 201896 ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 529962 ఎకరాల చొప్పున ఆయకట్టు ఉంది. వరి ఉత్పత్తిలో గోదావరి డెల్టాది కీలక పాత్ర గోదావరి కాలువల అస్తవ్యస్తమయ్యాయి. జగన్ సర్కార్‌లో వీటిని పట్టించుకున్న నాధుడే లేడు. కృష్ణా డెల్టాకు నాబార్డు నిధుల్లో రూ.250 కోట్లు వెచ్చించాలని ప్రణాళిక. కృష్ణా తూర్పు డెల్టాలో 736531 ఎకరాలు, పశ్చిమ డెల్టాలో 571351 ఎకరాల చొప్పున ఆయకట్టు ఉంది. గతంలో ఇక్కడ రూ.457 కోట్లతో పాలనామోదం ఇచ్చినా ఖర్చు చేసింది సగమే. పెన్నా డెల్టా ఆధునికీకరణకు రూ.100 కోట్లు వెచ్చించాలనేది ఆలోచన. 2019 తర్వాత వరుసగా వర్షాలు పడటంతో కాలువలు బాగా దెబ్బతిన్నాయి. సోమశిల జలాశయం, పెన్నానదికి అనుబంధంగా ఉన్న కాలువల పరిస్థితి అధ్వానంగా ఉంది. జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఆధీనంలో ఇప్పటికే నిర్మించిన 1047 ఎత్తిపోతల పథకాల్లోనూ 615 పక్కాగా పని చేస్తున్నాయి. మరో 188 పాక్షికంగా పనిచేస్తున్నాయి. 244 పూర్తిగా పాడయ్యాయి. పాడైన పాక్షికంగా పని చేస్తున్న 432 ఎత్తిపోతల పథకాలను మళ్లీ గాడిన పెట్టాలంటే రూ.948 కోట్లు అవసరమని లెక్కించారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల

# సిఎం చంద్రబాబు ప్రగాఢ సంతాపం

**విజయవాడ,డిసెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) మృతి పట్ల సిఎం చంద్రబాబు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) అస్వస్థతతో గురువారం సాయంత్రం ఢిల్లీ ఎయిమ్స్ లోచేరిన ఆయనకు అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. అయితే ఆరోగ్య పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎయిమ్స్ వెల్లడించింది. పలువురు ప్రముఖులు ఎయిమ్స్ కు చేరుకుంటున్నారు. మన్మోహన్ సింగ్ అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహా రావు ప్రధానిగా ఉన్న సమయంలో, ఆర్థిక మంత్రిగా పని చేశారు మన్మోహన్ సింగ్. ఆ సమయంలో చేపట్టిన ఆర్థిక సంస్కరణల్లో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. ప్రపంచానికి భారత్ ఆర్థిక వ్యవస్థను ఓపెన్ చేశారు. అనంతర కాలంలో 2004-2019లో యుపిఎ ప్రభుత్వంలో అనూహ్య పరిణామాల నడుమ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు.దేశంలో ఆర్థిక సంస్కరణలు,సాంకేతిక రంగంలో మార్పులకు ఆయన కృషి చేసారు. మన్మోహన్ మృతికి డిప్యూటీ సిఎంఎం పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలియజేశారు.

# కోస్తాకు భారీ వర్ష సూచన

>> మన్యంతో పాటు గుంటూరు విజయవాడ ప్రాంతాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

**విశాఖ తీరంలో 12 మీటర్ల వెనక్కి వెళ్లిన సముద్రం**

ఈ సంవత్సరం ఎపిలో ఏర్పడిన అల్పపీడనాలు వాతావరణ నిపుణుల అంచనాలకు దొరక్కుండా చక్కర్లు కొడుతున్నాయి. గడిచిన 10 రోజులుగా ఎపిలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. అల్పపీడనాలు వాయుగుండం ప్రభావంతో పది రోజుల కిందట నుంచి సముద్ర కెరటాలు తీరాన్ని ఢీకొంటున్నాయి. దీంతో విశాఖ బీచ్ రోడ్ లోని ఉన్న రక్షణ కూడా చాలా వరకు దెబ్బతింది. సముద్ర కెరటాలు సుమారు 20 మీటర్ల మేర ముందుకు రావడం వల్ల ఈ పరిస్థితి చోటు చేసుకుంది. అయితే గురువారం అకస్మాత్తుగా సముద్రం 12 మీటర్ల వెనక్కి వెళ్లిపోయింది. దీంతో తీరం వెంబడి ఉన్న ఇసుక తిన్నలన్నీ చాలా రోజుల తర్వాత బయటపడ్డాయి. అల్పపీడనాలు, వాతావరణంలో వస్తున్న అనూహ్య మార్పులు కారణంగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటాయని వాతావరణ నిపుణులు తెలియజేస్తున్నారు. సముద్రం వెనక్కి వెళ్ళిందన్న విషయం తెలుసుకుని నగరవాసులు చాలామంది ఆర్కే బీచ్ వద్దకు చేరుకోవడం గమనార్హం.

# గుంతకల్లు డిఆర్ఎంగా సిఎస్ గుప్త



**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 26,ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా చంద్రశేఖర్ గుప్త నియమితుల య్యారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్‌కు చెందిన 1994వ బ్యాచ్ అధికారి రైల్వే విద్యుత్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలలో పనిచేస్తూ ప్రస్తుతం రెండో దశ బిఎంఆర్‌సిఎల్‌లో డిప్యుటేషన్‌లో పనిచేస్తున్న గుప్తను గుంతకల్లు డిఆర్ఎంగా నియమిస్తూ రైల్వే బోర్డు యాజమాన్యం ప్రత్యేక సంచాల కులు రవీందర్ పాండే గురువారం ఆదేశాలు జారీ చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 543451
2nd Prize Rs.7000/- 72992
3rd Prize Rs.3500/-
12735 19393 42274 48492 49429
63582 73616 86606 93698 95350
4th Prize Rs.200/-
1395 1766 1963 5915 6187
7149 8181 9012 9500 9568
5th Prize Rs.100/-
1488 2125 4044 4125 5352
7112 7199 7772 7826 8410
6th Prize Rs.50/-
0063 2089 3848 5184 7143 8874
0119 2141 3919 5356 7161 8938
0143 2713 4092 5384 7249 8974
0217 2908 4171 5483 7371 9086
0256 2991 4300 5679 7421 9224
0293 3191 4319 5708 7565 9246
0427 3207 4363 5999 7602 9247
0840 3217 4621 6076 7740 9282
1042 3277 4668 6305 7783 9373
1118 3346 4683 6328 8007 9469
1126 3446 4707 6352 8039 9745
1206 3482 4772 6366 8217 9820
1451 3593 4897 6379 8545 9840
1595 3652 4930 6450 8625 9888
1944 3775 4947 6806 8699 9896
1961 3799 4983 6853 8711
2072 3805 5159 6934 8782

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 225323
2nd Prize Rs.7000/- 32148
3rd Prize Rs.3500/-
03489 09813 17695 22118 42814
43034 51199 76897 78020 87857
4th Prize Rs.200/-
0957 1906 2386 3852 5838
6064 8123 8647 8785 9927
5th Prize Rs.100/-
0991 1792 5342 5449 6462
6570 7398 7801 8820 9224
6th Prize Rs.50/-
0214 1815 3359 5427 6703 8884
0330 1831 3418 5435 6812 8965
0384 1834 3454 5458 7012 8974
0436 1901 3461 5569 7044 9135
0449 2067 3595 5743 7054 9178
0460 2160 3657 5761 7117 9206
0649 2167 3760 5892 7142 9307
0771 2293 3768 5974 7195 9354
0926 2355 3812 6067 7373 9427
1039 2434 3843 6095 7387 9470
1158 2482 3963 6097 7480 9606
1189 2483 4211 6183 7595 9628
1192 2502 4311 6247 8224 9848
1358 2611 4486 6295 8273 9968
1546 2724 4643 6300 8372 9989
1641 2855 5115 6305 8530
1737 3017 5209 6390 8774

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 865867
2nd Prize Rs.7000/- 85067
3rd Prize Rs.3500/-
05491 08861 27574 42901 59125
72279 75850 90805 95201 97117
4th Prize Rs.200/-
1937 1944 2513 3068 3127
4255 5657 7007 8759 9826
5th Prize Rs.100/-
0969 1437 1730 3056 3664
4393 4735 5649 7188 7942
6th Prize Rs.50/-
0207 2093 3766 4874 6859 8211
0261 2159 3813 5029 7006 8346
0355 2321 3837 5163 7016 8644
0362 2366 3845 5413 7120 8711
0430 2413 4061 5442 7421 8898
0675 2434 4213 5468 7440 8957
0940 2524 4234 5527 7532 9082
1248 2800 4275 5688 7571 9386
1274 2865 4425 5899 7580 9613
1453 3110 4455 5960 7786 9672
1571 3217 4458 6057 7809 9695
1620 3219 4512 6281 7947 9698
1661 3351 4549 6284 7967 9747
1673 3363 4678 6295 8008 9797
1780 3404 4687 6331 8082 9973
1899 3479 4842 6446 8140
1942 3484 4868 6809 8184

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 147196
2nd Prize Rs.7000/- 78466
3rd Prize Rs.3500/-
00575 04076 38380 45883 49463
58731 61640 62546 63622 83705
4th Prize Rs.200/-
2004 2483 2684 3398 4018
6422 8612 8852 8877 9679
5th Prize Rs.100/-
0341 0825 1219 1858 2753
3428 4679 4729 6163 7812
6th Prize Rs.50/-
0131 2010 3931 5484 6866 8177
0455 2222 3982 5498 7094 8337
0701 2319 4019 5517 7130 8538
0734 2544 4181 5533 7149 8722
0784 2598 4239 5542 7168 8857
0841 2629 4693 5563 7257 8939
0871 2828 4737 5640 7545 8959
0914 2913 4759 5813 7551 8960
1202 2941 4912 5820 7664 9302
1308 3169 5162 5836 7688 9619
1325 3279 5180 5896 7735 9621
1369 3429 5188 5978 7798 9706
1427 3446 5278 6087 7840 9735
1478 3470 5406 6467 7918 9808
1616 3562 5412 6610 7930 9886
1825 3593 5438 6674 7967
1958 3682 5442 6804 8092

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 374843
2nd Prize Rs.7000/- 63494
3rd Prize Rs.3500/-
02339 10291 10332 45308 62222
72402 85284 89909 90376 95056
4th Prize Rs.200/-
2886 3213 3520 3639 3697
3811 5008 5614 6918 7488
5th Prize Rs.100/-
0810 1574 3594 4180 4268
5320 6184 6872 7052 8062
6th Prize Rs.50/-
0047 1836 4567 6091 7288 8689
0317 2192 4650 6108 7302 8730
0371 2255 4775 6275 7310 8880
0438 2311 4786 6333 7363 8891
0586 2476 4893 6342 7380 9049
0685 2645 4980 6393 7412 9137
0716 2648 5003 6439 7440 9162
0850 2700 5089 6507 7547 9179
0882 2810 5317 6581 7618 9258
0939 2818 5363 6599 7830 9576
0941 3175 5390 6726 7886 9623
0971 3284 5410 6729 7939 9667
1052 3445 5445 6780 8021 9705
1388 3865 5812 6906 8152 9929
1396 4007 5873 6911 8263 9974
1641 4187 5958 6993 8415
1796 4319 6067 7149 8509

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 799655
2nd Prize Rs.7000/- 80881
3rd Prize Rs.3500/-
10433 14077 18527 38429 38607
42032 46748 47009 64628 73525
4th Prize Rs.200/-
1095 2076 3911 6514 7212
7470 7729 7822 8015 8671
5th Prize Rs.100/-
0537 0818 1421 1855 3874
4286 7065 7486 7535 8565
6th Prize Rs.50/-
0090 2798 4582 6229 7548 8971
0160 2842 4591 6251 7691 8994
0176 3024 4654 6529 7740 9059
0339 3168 4741 6542 7779 9090
0601 3206 4901 6550 7873 9107
0744 3357 4966 6726 7883 9226
0816 3537 5005 6750 7927 9403
0963 3582 5023 6779 8052 9530
1050 3680 5041 6861 8105 9627
1084 3825 5501 6937 8116 9710
1091 4078 5565 6988 8121 9733
1469 4101 5744 7013 8281 9806
1772 4198 5761 7042 8338 9811
2105 4207 5863 7135 8401 9940
2621 4302 5919 7144 8521 9990
2643 4419 6054 7164 8670
2701 4448 6125 7283 8757

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 223396
2nd Prize Rs.7000/- 85664
3rd Prize Rs.3500/-
05371 26532 45730 57770 60825
63287 64743 74588 76236 82626
4th Prize Rs.200/-
0874 0967 2943 3227 4584
5529 7435 8120 9162 9589
5th Prize Rs.100/-
0074 0285 1311 3866 5726
6429 7012 7699 8911 9719
6th Prize Rs.50/-
0174 2135 4394 5902 7438 8686
0247 2251 4434 5954 7525 8864
0265 2362 4534 6023 7533 8932
0460 2429 4613 6094 7579 8972
0516 2446 4634 6372 7633 8979
0579 2612 4645 6459 7776 9003
0720 2783 4666 6478 7826 9042
1142 2919 4950 6593 7861 9051
1250 3044 5082 6602 7935 9452
1324 3269 5247 6640 8045 9567
1363 3403 5310 6712 8125 9620
1442 3436 5407 6892 8206 9669
1511 3755 5568 6971 8224 9681
1657 3940 5669 7013 8261 9718
1694 4084 5698 7052 8274 9870
1917 4118 5791 7318 8635
2081 4261 5847 7400 8667

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 934943
2nd Prize Rs.7000/- 62403
3rd Prize Rs.3500/-
09507 27695 37276 41162 49060
52753 61612 72389 83723 86569
4th Prize Rs.200/-
0345 1968 2783 3738 4102
4128 4205 4264 4881 5863
5th Prize Rs.100/-
1324 1837 3067 3432 5246
5691 6398 7978 8816 9313
6th Prize Rs.50/-
0091 1657 3381 5131 7284 8835
0524 1688 3405 5227 7403 8875
0537 1766 3627 5534 7485 9200
0775 1870 3855 5651 7699 9209
0801 2127 3944 5716 7916 9304
0866 2271 3975 5730 7924 9306
0874 2341 4057 5922 7960 9353
0877 2539 4120 5931 8014 9446
1101 2558 4198 6037 8165 9558
1226 2629 4434 6226 8264 9561
1258 2671 4473 6354 8344 9589
1305 2673 4761 6396 8392 9714
1326 2819 4838 6397 8394 9820
1432 2907 4963 6577 8556 9902
1441 2954 4980 6770 8566 9981
1504 2956 5046 7040 8716
1632 3034 5091 7232 8829

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 529766
2nd Prize Rs.7000/- 13631
3rd Prize Rs.3500/-
14570 17415 38715 43686 51979
56477 89280 94040 97396 99327
4th Prize Rs.200/-
0195 1550 3261 5398 5571
5867 7269 7494 8554 9722
5th Prize Rs.100/-
0949 1464 2471 3776 4000
4480 6954 8216 9419 9696
6th Prize Rs.50/-
0059 2076 3238 5649 7280 8728
0224 2129 3307 5682 7358 8857
0259 2206 3444 5752 7591 9001
0359 2232 3500 5868 7645 9035
0522 2239 3519 5939 7662 9097
0603 2443 3526 5941 7792 9183
0700 2481 3679 5944 7805 9274
0794 2648 3800 6001 7838 9326
0879 2746 3801 6148 7971 9377
1259 2785 3848 6367 7980 9396
1275 2793 4099 6500 8007 9495
1380 2803 4284 6553 8251 9557
1420 2968 4999 6590 8295 9627
1422 3001 5103 6612 8310 9674
1494 3057 5173 6742 8347 9814
1873 3073 5228 6759 8543
2016 3218 5431 6844 8657

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 318217
2nd Prize Rs.7000/- 22121
3rd Prize Rs.3500/-
01491 32431 35477 42661 44923
51471 63545 70468 88511 92860
4th Prize Rs.200/-
0048 1474 2728 3330 3836
4173 5386 6717 7842 8187
5th Prize Rs.100/-
2577 3107 3284 4275 4753
5726 5764 5796 5962 7372
6th Prize Rs.50/-
0223 1416 3739 5901 7064 8560
0299 1911 3845 6015 7114 8566
0610 1930 3854 6096 7256 8635
0757 1940 3953 6140 7320 8696
0763 2028 3995 6154 7355 8701
0846 2068 4407 6191 7422 8717
0859 2081 4533 6204 7488 8945
0915 2209 4556 6402 7503 9281
0926 2314 4745 6427 7555 9421
0984 2525 4911 6505 7599 9426
1046 2585 4971 6755 7619 9507
1191 2874 5235 6763 7867 9536
1257 3079 5261 6832 7931 9547
1308 3116 5295 6899 8293 9609
1381 3373 5452 6964 8295 9745
1383 3424 5475 7032 8334
1392 3465 5498 7039 8459

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 436811
2nd Prize Rs.7000/- 93715
3rd Prize Rs.3500/-
14545 25194 25532 36369 47811
58761 69373 69941 82557 93567
4th Prize Rs.200/-
0567 1522 2368 3193 4342
4405 5078 7945 8803 8995
5th Prize Rs.100/-
0188 4206 4452 5054 5149
6958 6979 7173 7640 8332
6th Prize Rs.50/-
0037 1910 3408 5323 6920 8651
0080 1946 3766 5544 6987 8678
0149 2123 3785 5547 7063 8713
0177 2145 3819 5729 7202 8804
0193 2326 4065 5750 7326 8951
0313 2357 4234 6009 7372 8960
0396 2473 4373 6126 7542 8963
0485 2700 4389 6195 7543 8998
0520 2843 4409 6521 7557 9158
0712 2870 4421 6547 7921 9180
1062 3140 4563 6620 7934 9328
1295 3194 4626 6653 8158 9339
1662 3195 4629 6664 8282 9480
1664 3318 4722 6694 8360 9640
1763 3356 4893 6754 8475 9912
1764 3361 4996 6856 8537
1837 3388 5157 6868 8616

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 824841
2nd Prize Rs.7000/- 46164
3rd Prize Rs.3500/-
13815 24431 35914 46761 57427
57773 68127 79586 81907 92345
4th Prize Rs.200/-
0029 1218 1705 3065 6273
7229 7600 7943 9846 9925
5th Prize Rs.100/-
0195 3147 3644 4274 5318
5881 6397 6472 6778 7993
6th Prize Rs.50/-
0055 1967 3406 5068 6762 8410
0171 2041 3419 5115 6895 8520
0228 2251 3458 5190 7308 8592
0404 2515 3621 5362 7390 8780
0775 2725 3664 5369 7402 8798
0783 2730 3672 5418 7450 8887
0972 2746 3751 5567 7548 8907
1047 2857 3754 5848 7572 8918
1078 2896 3897 5863 7597 8922
1307 2940 4324 5931 7645 9265
1316 2992 4441 6047 7649 9479
1328 3051 4563 6145 7680 9533
1343 3054 4814 6187 7700 9753
1370 3057 4894 6292 8013 9763
1555 3171 4996 6387 8186 9928
1684 3247 5017 6535 8261
1924 3387 5064 6714 8297

# వేగంగా అమరావతి నిర్మాణం

>>హైకోర్టు, అసెంబ్లీ భవనాల ర్యాఫ్ట్ ఫౌండేషన్లు గతంలోనే పూర్తయ్యాయి. అయితే గత ఐదేళ్లుగా వీటిపై అప్పటి ప్రభుత్వం దృష్టి పెట్టలేదంటున్నారు.దాంతో చుట్టూ నీరు చేరి ఆ ప్రదేశమంతా తటాకాన్ని తలపిస్తోంది. దీంతో వీటి పటిష్ఠతపై ఇప్పటికే మద్రాస్, హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందంతో అధ్యయనం చేయించారు. వారు ఇక్కడ చేరిన నీటిలో పడవలు వేసుకుని వెళ్ళి మరి పరిశీలన, భవన నిర్మాణ జరిగితే పరిస్థితి ఎమిటనే అంశంపై అధ్యయనం చేసారు.శాస్త్రీయ అధ్యయనం చేసిన నిపుణుల బృందం ఫౌండేషన్‌కి ఎటువంటి ఢోకా లేదని తేల్చింది. దీంతో ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తున్నారు. రెండు ట్రాక్టర్లకు భారీ మోటార్లు బిగించి పైప్‌లైన్ల ద్వారా నీటిని పాలవాగులోకి వదిలి తరలిస్తున్నారు. అక్కడి నుంచి కృష్ణా నదిలోకి పంపిస్తున్నారు. జిఎడి టవర్స్ బేస్‌మెంట్, గ్రౌండ్‌తో పాటు 47 అంతస్థులు, టెర్రస్, హెలీప్యాడ్‌తో సహా నిర్మాణం చేపట్టనున్నారు. హెచ్ఒడి టవర్స్ బేస్‌మెంట్, గ్రౌండ్, 39 అంతస్థులు, టెర్రస్‌లతో నిర్మించనున్నారు.
అసెంబ్లీ భవనం 250 మీటర్ల టవర్ ఎత్తుతో 103 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో నిర్మించేందుకు నిర్ణయించారు. హైకోర్టు నిర్మాణంలో బేస్‌మెంట్, గ్రౌండ్, 7 అంతస్థులతో 55 మీటర్లు ఎత్తు ఉండేలా నిర్మించనున్నారు. ఇప్పటికే వీటన్నింటికీ ర్యాఫ్ట్ ఫౌండేషన్ పూర్తికాగా, జనవరి నుంచి పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డుని ఎక్కువ మలుపులు లేకుండా నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ, ఆర్ అండ్ బీ, సీఆర్‌డీఏ అధికారులతో సమీక్షించిన సీఎం పలు మార్పులు సూచించారు. ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌కి సీఆర్‌డీఏ ఇప్పటికే ఎన్ఓసీ జారీ చేసింది. ఆర్ అండ్ బి శాఖ కూడా ఎన్ఓసీ జారీ చేస్తే, ఆ ప్రతిపాదనను ఎన్‌హెచ్ఏఐ కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆమోదం కోసం పంపిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. అలైన్‌మెంట్ ఖరారైతే భూసేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామన్నాయి. మరోవైపు ఓఆర్ఆర్ నిర్మాణానికయ్యే మొత్తం ఖర్చు భరించేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఓఆర్ఆర్‌ని ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో 189 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్నారు. దీనిని ఏడు జాతీయ రహదారులతో అనుసంధానించనున్నారు. అనంతపురం జిల్లా కొడికొండ చెక్‌పోస్టు నుంచి ముప్పవరం వరకు నిర్మిస్తున్న యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఓఆర్ ఆర్ వరకు పొడిగించనున్నారు.

## ఎన్‌డిఏ సర్కార్ గుప్పెట్లో నలుగుతున్న

# ఎన్నికల సంఘం

**కర్ణాటకలోని బెలగావిలో మొదలైన సిడబ్ల్యుసి సమావేశం 'సత్యాగ్రహ బైఠక్'లో ఖర్గే**

**మహాత్మాగాంధీ త్యాగాలను మంటగలుపుతున్న బిజెపి, ఆర్ఎస్ఎస్: సోనియా సందేశం**

**బెలగావి,డిసెంబరు 26:**స్వాతంత్ర్యోద్యమకాలంలో ప్రాణాలు సైతం పణంగా పెట్టి సత్యాగ్రహాలు నిర్వహించిన జాతిపిత మహాత్మాగాంధీ వైభవాన్ని ప్రస్తుత బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మంటగలుపుతున్నాయని, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ ధ్వజమెత్తారు. రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన సంస్థలను నిర్వీర్యంచేసి మొత్తం తన అధీనంలోకి తెచ్చుకునే కుట్రలు చేస్తున్నాయని సోనియా బెలగావిలో జరుగుతున్న సత్యాగ్రహ్‌బైఠక్‌కు పంపించినసందేశంలో వెల్లడించారు. ఈసంస్థలు ఎప్పుడూ స్వాతంత్ర్యం కోసం పోరాడినవి కాదని మహాత్మాగాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని గుర్తుచేసారు. ఆయన హంతకులను ప్రోత్సహించినవారయ్యారన్నారు. గాంధేయవాదంతో ఏర్పడిన సంస్థలు దేశంలో అనేక చోట్ల దాడులకు గురవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. వాటి పవిత్రతను దెబ్బతీసేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలుచేస్తున్నాయని విమర్శించారు. బెలగావిలో వర్కింగ్‌కమిటీ సమావేశం నిర్వహించడానికి ప్రత్యేకత ఉంది. ఆనాడు ఇక్కడే జరిగిన సమావేశంలో మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. కాగా బెలగావి సత్యాగ్రహ్ బైఠక్‌లో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే మాట్లాడుతూ నెహ్రూ, గాంధీ సిద్ధాంతాలు, అంబేడ్కర్ గౌరవంకోసం చివరిశ్వాసవరకూ మేమంతా పోరాడ తామని, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగపరమైన సంస్థలను బిజెపి తన గుప్పిట్లో పెట్టుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం క్రమంగాసన్నగిల్లుతోందని, ఈసీ నిష్పాక్షికతపై సందేహాలున్నాయని ఎన్నికల నియమావళిలో మార్పులద్వారా కేంద్రం కుట్రలకు ప్రయత్నిస్తోందని ఖర్గే ధ్వజమెత్తారు. పార్టీలో ఖాళీగా ఉన్న స్థానాలను వచ్చే ఏడాదిలో భర్తీచేస్తామని ఖర్గే అన్నారు. ఎన్నికల్లో గెలిచే నైపుణ్యాలతో పార్టీని మరింత బలంగా సన్నద్ధంచేస్తామన్నారు. సమయానుకూలంగా వ్యూహాలను అమలుచేస్తామని, కొత్తనాయకత్వానికి అవకాశం ఇవ్వాలని ఖర్గే అన్నారు. కర్ణాటకలోని బెలగావిలో సత్యాగ్రహబైఠక్ అంటే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. పార్టీ పతాకం ఎగరవేసి ఖర్గే కార్యక్రమాలుప్రారంభించారు. సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ, జైరామ్‌రమేష్, సిద్ధరామయ్య, డికెశివకుమార్, భూపీందర్‌హుడా, రాజీవ్‌శుక్లా తదితరులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 27-12-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.2.27
విశాఖ రా.8.28
వర్జ్యం : రా.12.45-2.28
దు.ఉ.8.56-9.40,
2) మ.12.38-1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పాదముల బాధలు, వళ్ళునొప్పులు, కీళ్ళనొప్పులు బాధించే సూచనలున్నాయి.

**వృషభం :** చాలావరకు విషయాలలో సమర్థవంతంగా నిర్మోహమాటంగా ప్రదర్శిస్తారు.

**మిథునం:** విద్యాసంబంధిత విషయాలు, రాజకీయ వ్యవహారాలు దైవానుగ్రహం వలన చక్కబడతాయి.

**కర్కాటకం:** సహోదరీ వర్గమునకు మీ శక్తికి మించి సహాయపడవలసి వస్తుంది.

**సింహం:** సాదాసీదా పనులకు కూడా తాము ఆందోళన పడి మిమ్మల్ని ఆందోళనకు గురిచేస్తారు.

**కన్య :** ముఖ్యమైన పాత్రాలు చేతికి అందుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**తుల :** నూతన పెట్టుబడులలో తొందర పాటు నిర్ణయాలు వద్దు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**వృశ్చికం:** కోర్టుకేసులు నిదానంగా పరిష్కారమవుతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** సన్నిహితులు నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. క్రయ విక్రయాలలో లాభాలు.

**మకరం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీల సూచన. పిల్లల విద్యావిషయంపై ఎక్కువగా యోచన చేస్తారు.

**కుంభం :** వాయిదా వేయుటకు వీలులేని పరిస్థితులో నిర్మోహమాటముగా మీ అభిప్రాయములను తెలియజేయవలసి వస్తుంది.

**మీనం :** వృత్తి వనుల వారికి అనుకూలం. శారీరక మానసిక శ్రమ అధికంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# ఛార్జీలు పెంచి ధర్నాలు చేస్తున్నారు

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాత వార్తప్రతినిధి:** తుగ్లక్ చర్యల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మైలురాయిని దాటారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ కు అయినా జగన్ రెడ్డి కోలుకుంటారు అనుకుంటే.. ఇంకా అదే పంథాలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. 2019 లో తెలుగుదేశం పార్టీ అధికారంలో కోల్పోనాటికి రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డికి అప్పగిస్తే... ఐదేళ్లలో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని విమర్శించారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన వారికి దోచిపెట్టేందుకు జగన్ రెడ్డి విద్యుత్ లోటును సృష్టించినట్లు చెప్పారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి... 10 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ను రాష్ట్రం కోల్పోయేలా చేశారని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కో ను జగన్ మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ప్రజల విద్యుత్ అవసరాలు అనే పేరు చెప్పి విచ్చల విడిగా విజయసాయి రెడ్డి అండ్ కో నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ రంగ నాశనానికి పునాది వేశారన్నారు. యూనిట్ ధర రూ. 5కు అందుబాటులో ఉన్నా కానీ కమీషన్ల కోసం బహిరంగ మార్కెట్ లో యూనిట్ ను రూ. 8 నుంచి రూ. 14 వరకు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కొనుగోలు చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపుకు కేవలం జగన్ రెడ్డి అవినీతి, కక్ష సాధింపు, స్వార్థ రాజకీయాలే కారణమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాపాలుగా మారి ఇంధన సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారంగా మారాయని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొను గోళ్లు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడే జగన్ రెడ్డి ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గుర్తు చేశారు. ద్రిశి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 2021 2022 కి తిశినిళిది ఆమో దించిన రూ. 3,082 కోట్లను జగన్ మోహన్‌రెడ్డి ప్రజలపై రుద్దారు.

- ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే..
- సిఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి..
- పిపిఎల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యాడు : మంత్రి గొట్టిపాటి



## విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలే

-పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలే అని ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనే అంటూ వ్యాఖ్యలు చేశారు. కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ప్రధాని మోదీకి ఆంధ్రుల హక్కు మీద లేదన్నారు. విశాఖ స్టీల్‌ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయన్నారు. మోదీ దోస్తులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్‌ను చంపేసే కుట్ర కేంద్రం చేస్తూనే ఉందని విరుచుకుపడ్డారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్‌కు రూ.15 వేల కోట్ల సహాయం అందించి.. స్టీల్ ప్లాంట్‌ను బ్రతికించారని తెలిపారు. 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్‌కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి, 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్‌ను ఆదుకోవడానికి మనసు లేద న్నారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిథ్యం ఉండే జేడీ(ఎస్) రూ.15వేల కోట్లు నిధులు రాబట్టు కుంటే.. ఎన్డీఏకు ఊపిరి పోసిన టీడీపీ జనసేన పార్టీలు మోదీకి సలాం కొడుతున్నా యని మండిపడ్డారు. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని అన్నారు. ఇది నిజంగా సిగ్గు చేటని.. ఏపీ ఎంపీల అసమర్ధతకు నిదర్శనమని దుయ్య బట్టారు.

## 'ప్రధాని సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ'కి ప్రజల ఆదరణ పెంచండి

### వర్చువల్ ప్రసంగంలో అధికారులను ఆదేశించిన ప్రధాని మోడీ

**పధాని అమరావతి,26 డిసెంబరు:** దేశవ్యాప్తంగా 202627 వరకు అమలు చేస్తున్నప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను ప్రజలు పెద్దఎత్తున వినియోగించుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ఈమేరకు గురువారం ఢిల్లీ నుండి ఆయన దేశవ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు,జాతీయ రహదారుల నిర్మాణం,మినరల్ బ్లాకుల వేలం,ప్రధానమంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన అమలుకు సంబంధించి ప్రగతి అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడి మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ సామర్ధంలో వాటాను పెంచడానికి మరియు నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సాధికారత కల్పించడానికి 29 ఫిబ్రవరి,2024న ప్రధాన మంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలీ యోజనను భారత ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని రూ.75,021 కోట్ల వ్యయంతో 202627 ఆర్ధిక సంవత్సరం వరకు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (విశితి) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (శీతిలు)అమలు చేస్తాయని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ యుటిలిటీ (డిస్కమ్‌లు లేదా పవర్,ఎనర్జీ డిపార్ట్‌మెంట్లు సందర్భానుసారంగా) రాష్ట్రం,యుటి స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (శీతి)గా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ సంబంధిత ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా నెట్ మీటర్ల లభ్యత సకాలంలో ఇన్‌స్టాలేషన్‌లను తనిఖీ చేయడం మరియు ప్రారంభించడం,వెండర్ రిజిస్ట్రేషన్ మరియు మేనేజ్‌మెంట్,సోలారైజింగ్ కోసం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కన్వర్జెన్స్ వంటి అనేక సులభతరమైన అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈపథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి పెద్దఎత్తున ఈపథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఎలా పనిచేస్తుందంటే? 2జూ సామర్థం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 మరియు 2 నుండి 3జూ సామర్థం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 సబ్సిడీని అందిస్తుంది. సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.

## నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గార్డును అప్రమత్తం చేసిందెవరు?



నాందేడ్ ఎక్స్‌ప్రెస్ ఘటనలో దెబ్బతిన్న పట్టా

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 26,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో బుధ వారం నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఘటన రైల్వే వర్గాల్లో చర్చానీయ మైంది. ఈ సంఘ టనలో ప్రత్యక్ష సాక్షి అయిన సిఅండ్‌డబ్ల్యు విభాగం ఎస్ఎస్ఇ మృతిచెందిన విషయం తెలిసిందే. బెంగళూరు నుండి నాందేడ్ వెళ్లే నెంబర్ 16593ఎక్స్‌ప్రెస్ బుధవారం ఉదయం గుంతకల్లు నుంచి బయలుదేరిన సమయంలో సదరు రైలుకు చెందిన ఎస్-7(నెంబర్ ఎస్‌డబ్ల్యుఆర్ 192096)బోగీకి చెందిన ముందు భాగం చక్రం(వీల్) యాంత్రిక లోపంతో ముందుకు వైపు కదలిక(తిరగక) లేకపోవడాన్ని గుర్తించిన సిఅండ్‌డబ్ల్యు విభాగం ఔట్‌డోర్ రోలింగ్ సిబ్బంది ఎస్ఎస్ఇ ముస్తఫా, పలువురు పాయింట్స్‌మెన్‌లు ఔట్‌డోర్ డిప్యూటీ ఎస్ఎస్ దృష్టికి తీసుకెళ్లి రైలును వెంటనే నిలిపి వేయవలసిందిగా కోరారు. అతను వాకీటాకీ ద్వారా గార్డుకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేసినా గార్డు స్పందించలేదు. దీంతో ఆయన నార్త్ క్యాబిన్ సిబ్బందిని అప్రమత్తం చేసి రైలు ఆపవలసిందిగా కోరారు. నార్త్ క్యాబిన్ సిబ్బంది సైతం ప్రమాదం సూచిక (డైంజర్ సిగ్నల్) చూపిస్తున్నప్పటికీ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలు అలానే వెళ్తున్న విషయాన్ని నార్త్ క్యాబిన్ సిబ్బంది డిప్యూటీ ఎస్ఎస్‌కు తెలిపారు. దీంతో లాబీ ద్వారా గార్డు ఫోన్‌నెంబర్ తీసుకుని గార్డుకు సియూజీ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఇదే విషయాన్ని విధుల్లో ఉన్న ట్రాక్ మెయింటెనర్ కూడా గార్డు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో నాందేడ్ ఎక్స్‌ప్రెస్ గార్డు,లోకో పైలట్‌కు విషయం చెప్పడం ఆయన రైలును వెంటనే నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. రైలు బోగీ చక్రం తిరగకుండానే ముందుకు వెళ్లడంతో చక్రంతో పాటు రైలు మార్గం పట్టా/కమ్మి కొంత మేరకు దెబ్బతిన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు గుర్తించారు.

## వీఎంరంగా నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడుతున్నా

- వైకాంగ్రెస్ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

### రాష్ట్రమంతటా రంగా వర్ధంతి కార్యక్రమాలు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు అండగా నిలిచేతత్వమే వంగవీటి మోహన రంగా కి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే ,దివంగత రంగా అనుచరుడు,మల్లాది విష్ణు అన్నారు. వీఎం రంగా వర్థంతిని పురస్కరించుకుని పాయకాపురంలో ఆయన విగ్రహానికి డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. 1980 నుంచి 1989 మధ్య దాదాపు దశాబ్ద కాలంపాటు రంగా నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. తాను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడానికి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి దివంగత నేత వంగవీటి మోహన రంగా ఆశీస్సులు ఎంతగానో ఉన్నాయన్నారు. పేద ప్రజలందరికీ పట్టాలివ్వాలన్న రంగా సంకల్పాన్ని గత జగనన్న ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. రాబోయే తరాలు వంగవీటి మోహన రంగా పేరు స్మరించుకునే విధంగా ఎల్బీఎస్ నగర్లో రూ.కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన కాపు కళ్యాణ మండపానికి ఆయన పేరు పెట్టినట్లు మల్లాది విష్ణు తెలిపారు. తెలుగు దేశం గత ప్రభుత్వంలో కాపు కళ్యాణ మండపాన్ని కేవలం జీవోలకు పరిమితం చేశారని ఆరోపించారు. గులాబీతోట, రాధానగర్లలో నిర్మిస్తున్నట్లు శిలాఫలకాలు వేసి హడావుడి చేసినా, ఏమాత్రం కార్యరూపం దాల్చలేదన్నారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో నేరుగా మాట్లాడి కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ మేరకు డిసెంబర్ 29,2021 న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.165 విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఫిబ్రవరి 23, 2023న ఎల్బీఎస్ నగర్‌లో కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన జరగగా ఏడాది కాలంలోనే పనులు పూర్తి చేసుకుని మార్చి 14,2024 న సకల హంగులతో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.



వీఎం రంగా వర్ధంతి కార్యక్రమాల్లో మల్లాది విష్ణు

## సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ కుంభకోణం కేసు: ముందస్తు బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయించిన వాసుదేవరెడ్డి

**విజయవాడ,డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం సీసాలపై ముద్రించే సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్ అప్పగింత కుంభకోణం కేసులో ముందస్తు బెయిలు కోసం ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ ఎండీ వాసుదేవరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ కారాణాలతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. తనను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తే నేరం ఒప్పుకోవాలని ఒత్తిడిచేస్తారన్నారు. చిత్రహింసలకు గురిచేసే అవకాశం ఉందన్నారు. కోర్టు విధించే షరతులకు కట్టుబడి ఉంటానన్నారు. ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై మంగళగిరి సీఐడీ పోలీసులు ఈ ఏడాది నవంబర్ 23న నమోదు చేసింది,.మద్యం సీసాలపై ముద్రించే సెక్యూర్టీ హాలోగ్రామ్‌ల తయారీ, సరఫరా టెండర్‌ను కట్టబెట్టే వ్యవహారంలో ఏపీఎస్‌బీసీఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొంటూ చెన్నైకు చెందిన సీనియర్ పాత్రికేయుడు వి.శివరామన్ ఈ ఏడాది నవంబర్ 23న సీఐడీకి ఫిర్యాదు చేశారు.. కుంభత్ హాలోగ్రాఫిక్స్ సంస్థ, హోలిస్టిక్ ఇండియా, అల్ఫా లేజర్ టెక్ సంస్థలను టెండర్ ప్రక్రియలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఈ మూడు సంస్థల్లో రెండు అప్పటికే బ్లాక్ లిస్ట్‌లో ఉన్నాయి.


## ఎస్సీలకు ప్యాసింజర్ ఆటోలు ప్రభుత్వానికయ్యే ఖర్చు రూ.122కోట్లు

**విజయవాడ డిసెంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీలకు సుస్థిర ఆదాయాన్ని సమకూర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం అజయ్, రాష్ట్ర ప్రభుత్వ పథకమైన ఉన్నతిని అనుసంధానించి ప్యాసింజర్ ఆటోలను, వ్యవసాయ పరికరాలను రాయితీపై ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు వీలుగా ప్రభుత్వం టెండరు విధానంలో ఆటోలు కొనుగోలు చేయాలని భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 4074 ప్యాసింజర్ ఆటోలను ఇవ్వాలని నిర్ణయించి వాటి సేకరణకుగాను టెండర్ కమీటీలను ప్రభుత్వం నియమించింది.ు మొత్తం రూ.122 కోట్లు ఖర్చవుతాయని అంచనాలుండగా కేంద్రం ఇచ్చే రాయితీ నిధుల విడుదలకు అనుగుణంగా పథకాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు. ఇదే పథకం కింద ఎస్సీ రైతులకు 1.50 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను కూడా రాయితీపై అందించనున్నారు. పవర్ స్ప్రేయర్లు, మోటార్ ఇంజిన్లు, బోర్ డ్రిల్లర్లు, మోటార్ రివైండింగ్ మెసిన్లు తదితరాలను ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2685 మంది రైతులకు వీటిని అందించనున్నారు. ఇందులో కూడా 50 శాతం రాయితీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించనున్నాయి. 10 శాతం లబ్ధిదారుని వాటాగా ఉండనుంది. రాయితీ రుణ పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి నెల వాయిదాల్లో చెల్లింపులు చేసే విధానం అమల్లోకి ఉంది.

## పార్టీలు కాపులకు ప్రాధాన్యతనివ్వాలి

- మిరియాల వెంకటరావు జయంతి వేడుకలో కాపునాడు నేతలు

**విజయవాడ, డిసెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్ని రాజకీయ పార్టీలూ కాపులకు ప్రాధాన్యతనివ్వాలని కాపు నేతలంతా కూడి స్థానిక చిత్రకళా సంసద్ భవనము మచిలీపట్నంలో ఏర్పాటుచేసిన కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మిరియాల వెంకటరావు 84వ జయంతి మహోత్సవ సందర్భంగా తీర్మానిం చారు. మచిలీపట్నం పార్లమెంటరీ నియోజక వర్గ కాపునాడు అధ్యక్షులు వడ్లమూడి వీరాంజనేయులు (చిన్నా) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమును రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రముఖ హరికథకులు మడమల రాంబాబు ప్రారంభం చేశారు. రాంబాబు ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా మాట్లాడుతూ కాపు లందరినీ నిర్మాణాత్మకంగా కార్యక్రమాలు చేసేలా ఒక తాటిపై తీసుకురావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రహ్మణ్యం గారు బందరు విశిష్టతను సభ్యులకు గుర్తు చేస్తూ వంగవీటి మోహన రంగా వెనుక ఆనాడు ఉన్నది ప్రధానంగా బందరు పట్టణమేనని అటువంటి బందరులో ఉన్న మీరంతా ఉత్తేజితులై సామాజికముగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పెద్దలు పెద్దిశెట్టి నాగభూషణరావు మాట్లాడుతూ మిరియాల వెంకటరావుతో వారికున్న అనుబంధాన్ని తెలియజేస్తూ నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్రరావు మాట్లాడుతూ కాపుల యొక్క పుట్టు పూర్వోత్తరాలు, సంబంధ బాంధ వ్యాలు అధ్యయనం చేయాలన్నారు.



# తిరుమల సమాచారం

## ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జనవరి 13నుండి భక్తులకు శ్రీవారి దర్శనం

- రాజీలేకుండా సౌకర్యాలు కల్పన - టిటిడి జెఇఒ గౌతమి



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వతేదీ నుండి ఫిబ్రవరి 26వరకు జరగనున్న మహా కుంభమేళాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఒ గౌతమి అధికారులను ఆదేశించారు. మహాకుంభ మేళాలో శ్రీవారి నమూనా ఆలయం పూర్తిచేసి, జనవరి 13నుండే తిరుమల ఆలయం తరహాలో ప్రయాగ్‌రాజ్‌లో స్వామివారి దర్శనాలు, ఆర్జితసేవలు అన్నీ నిర్వహించాలన్నారు. ఉత్తరాది భక్తులు వేంకటేశ్వరస్వామి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా పటిష్ట ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. గురువారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో జరిగిన సమావేశంలో జెఇఒ పలు అంశాలపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలహాబాద్‌లో 45రోజులపాటు జరిగే మహాకుంభమేళాకు దాదాపు 2.50ఎకరాల విస్తీర్ణంలో టిటిడి నుండి విస్తృత ఏర్పాట్లు చేస్తోందన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి ఆలయ నమూనా, స్వామివారికి కైంకర్యాలు చేపట్టాలని, టిటిడి అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు నిమగ్నమై సేవలందించాలన్నారు. స్వామివారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహాకుంభమేళాలో ప్రధానరోజుల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో భద్రత, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, డిపిపి కార్యదర్శి రఘునాథ్, డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు ఆర్.సెల్వం, శివప్రసాద్, ప్రశాంతి, గుణభూషణ్‌రెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## తిరుమలలో దర్శన ఏర్పాట్లు బావున్నాయి

- శ్రీవారి సేవలో మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ తెలిపారు. తెలుగు ప్రజలతో బాటు మహారాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యే గంగుల



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, రాబోయే ఆంగ్ల నూతన సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరికీ శుభాలు కలగాలి - తిరుమలలో న్యాయమూర్తులు



**తిరుమల, డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు న్యాయమూర్తులు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టిసిడి శేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ గురువారం ఉదయం కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

## శ్రీవారి సేవలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనాజైస్వాల్



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం టేబుల్‌టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన జైస్వాల్‌ను చూడటానికి, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో రద్దీ నియంత్రణ

భక్తుల భద్రతకు పటిష్ట బందోబస్తు - తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుమల,డిసెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి అశేషసంఖ్యలో తిరుమలకు భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌తో రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశించారు. ఇందుకోసం టిటిడి అధికారులతో, విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. లక్షలసంఖ్యలో తిరుమలకు భక్తులు చేరుకొంటారని, వారికి భద్రత, అత్యవసర సమయంలో వైద్యసదుపాయాలు,అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు సురక్షితమైన ,ఆనందకరమైన స్వామివారి దర్శనం కలిగేలా చూడటంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి వైకుంఠ ఏకాదశి జనవరి 10, వైకుంఠ ద్వాదశి జనవరి 11న మరీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తిరుమలకు వచ్చే అవకాశంఉండటంతో మరింత భద్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. భక్తుల భద్రత, క్యూలైన్ల నిర్వహణ, అదనపు పార్కింగ్ సదుపాయాలపై గురువారం ఉదయం తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, శ్రీరాముడు, హరిప్రసాద్,విజిలెన్స్ అధికారులతో కలసి ఎస్పీ సుబ్బరాయుడు అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. అనదపు పార్కింగ్ కోసం ఇప్పటికే ఆయా చోట్ల పరిశుభ్రం, వాహనాల పార్కింగ్ అనువుగా తీర్చిదిద్దాలన్నారు. టిటిడి అధికారుల సూచనలు పాటిస్తూ భక్తులు ప్రశాంతంగా ,ఎలాంటి అసౌకర్యం లేకుండా వాహనాలను పార్కింగ్ చోట్ల పార్కుచేసేలా చూడాలని, ఆలయంలోనికి చేరుకునేలా సేవలందించాలన్నారు.

వార్త


పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# సహకారానికి జవజీవాలు!

వెన్నెముక కోల్పోయిన సహకార రంగాన్ని సహకారంతో అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిటారుగా నిలబెట్టే ప్రయత్నంలో ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి పడ్తున్నాయి. నిజానికి సహకార రంగంలో రైతుకెన్నో సౌకర్యాలు కల్పించిన వ్యవసాయ పరపతి సంఘాలు దాదాపు దశాబ్ద కాలంగా నిర్వీర్యమైపోయాయి. దానికి కారణంపాలకుల నిర్ణయాల్లో స్పష్టత లేకపోవడం ఉన్నా, యాజమాన్య నిర్వహణలో కూడా ఎన్నో అవకతవకలు లొసుగులు సహకారసంస్థ మనుగడకు ముప్పు తెచ్చాయి. 1904లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయరంగానికి చేసిన సేవలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆనాటి సహకారోద్యమమే స్వాతంత్ర్యోద్యమానికి కూడా బాటలు వేసిందనే విషయం తెలిసిందే. ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు బాసటగా సహకారవ్యవస్థలో ఏర్పడినగ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు సైతం రైతాంగానికి ఎంతో చేయూత నిచ్చేస్థాయికి ఎదిగాయి. రైతాంగ ఆర్థిక సుస్థిరతకు చేయూతనిచ్చేస్థాయికి ఎదిగాయి. వ్యవసాయ రంగ పెట్టుబడుల వంటి ఆర్థిక అవసరాలను సమకూర్చేందుకు ఏర్పడిన నబార్డ్, ఎంఎస్ఎంఇలు, చిన్న, సన్నకారు రైతుల సూక్ష్మ చిన్నతరహా గ్రామీణ పరిశ్రమలకు కూడా ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ఏర్పడ్డాయి. కాగా రైతాంగ ప్రయోజనాలు, విస్తరణ,అభివృద్ధి వంటి విస్తృత అవకాశాలు అన్నఅంశం ప్రాతిపదికగా సహకారంతో అభివృద్ధి అనే నినాదంతో సహకార సంఘాలు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పునరంకితమైంది. అంతకు ముందు ప్రభుత్వాలు కూడా సహకారరంగ అభివృద్ధికి అంకిత భావంతో ముందడుగు వేసాయని చెప్పుకున్నా రాను రాను వాటిలో సహకారోద్యమ స్ఫూర్తి కొరవడింది. సహకార సంఘాల నిర్వహణలో అవినీతి, రాజకీయాలు చొరబడ్డాయి. కొన్ని దేశాలలో సహకారవ్యవస్థలో వ్యవసాయాభివృద్ధికే కాకుండా ఇతరత్రా రంగాల అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలబడ్డాయని మనకుతెలుసు. ఆ స్థాయిలోనే సహకార రంగాల సమూల ప్రక్షాళన కోసం ఎన్డీఏ ముందుకొచ్చింది. సహకార సంఘాలపై కేంద్రం పెత్తనం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే పరిస్థితి కూడా ఉంది. కానీ సహకార సొసైటీలను నడపడంలో చతికలపడ్డాయి. కొన్నిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో చాలా వరకు జిల్లా కోపరేటివ్ బ్యాంకులు నడపలేని పరిస్థితులున్నాయి. వీటిన్నిటి పరిస్థితి అవగతం చేసుకున్నాకనే కేంద్రప్రభుత్వం సహకారానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది. అప్పటివరకు సహకార రంగం వ్యవసాయ శాఖకు అనుబంధంగా ఉండేది చెప్పాలంటే సహకార రంగ విస్తృతి కోసం కేంద్రం చేపట్టిన పథకాల అమలుఇంకా నత్తనడకగానే నడుస్తోంది. వినూత్న లక్ష్యంతో ముందుకు సాగుతుందనుకున్న సహకారతత్వం ఎన్నో ప్రాథమిక సహకార సంఘాలను సజీవంగా ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఇంకా పూర్తి కాలేదు. కేంద్ర సహకారమంత్రిత్వశాఖ అధీనంలో వ్యవసాయ,మార్కెటింగ్ రైతు సహకార సంఘాలు, లఘు, వాణిజ్యకలాపాలు కూడా పర్యవేక్షిస్తుంది. మొత్తం సహకార సంఘాలు నిర్వహణ ఉంటుంది. సహకార సంఘాల మనుగడలో గతం కన్నా వైవిధ్యమైన ఆర్థిక అవసరాలను తీర్చాలన్న కేంద్రం సంకల్పం నెరవేరుతుందని ఆశాభావం ఉన్నా చురుకుగా వాటి నిర్మాణం జరగడంలేదు. ఎక్కడో ఏవో కొన్ని సొసైటీలు అత్యున్నత ప్రమాణాలు పాటించి వ్యాపారాత్మకంగా ఎదిగినా, సహకార వ్యవస్థను పటిష్టపరచడంలో ఇంకా చొరవ అవసరం. ఎన్నో ప్రాథమిక సహకార సంఘాలను ఆర్థిక దుర్వినియోగ రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయి. వీటన్నింటికీ కారణం వ్యవస్థ పురోగతిపై రాజకీయ ప్రభావం ఉందన్నది నిర్వివాదంశం. అందులో భాగంగానే సహకార సొసైటీల ద్వారానే పెట్రోలు బంక్‌లు ఏర్పాటు చేసేందుకు కూడాప్రభుత్వాలు సమాయత్తమవుతున్నాయి. తాజాగా అద్దె డ్రోన్‌ల ద్వారా ఆదాయం పొందేందుకు మహిళలకు ఆర్థిక సహాయం చేసే పథకాలను కూడా పొందుపరచడం విశేషం. వివిధ పథకాల ద్వారా ఇచ్చే ఉపాధి పథకాలను ఈ సొసైటీలే నిర్వహించేందుకు ప్రభుత్వం ప్లాన్‌లు సిద్ధంచేసింది. సహకార వాణిజ్యంలో సరైన ప్రణాళికలుంటే సహకార స్ఫూర్తిలో లాభదాయకతతో సొసైటీలు నడుస్తాయి. మహారాష్ట్ర,గుజరాత్, తమిళనాడు,కర్ణాటక వంటి రాష్ట్రాలు రైతుల కోసం ప్రత్యేకించి ఎరువులు, విత్తనాల డిపోలను ఇప్పటికే నిర్వహిస్తున్నాయి. కాగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఎరువుల డిపోలను నిర్వహించిచేతులు కాల్చుకున్నాయి. అయితే సక్రమనిర్వహణకు పటిష్టవిధానాలుంటే రైతు ముంగిటకే ఎరువులు, పురుగు మందులు వంటివి అందుబాటులో ఉంటాయి. కానీ దేశవ్యాప్తంగా ఒకే విధమైన సహకార సేవా విధానాలుండటం అవసరం. తెలుగు రాష్ట్రాల్లో చాలా జిల్లాల కోపరేటివ్ సొసైటీలు నష్టాల్లో కూరుకుపోయి ఖాయిలాపడ్డాయి. 2010 నాటికే అవి ఇప్పట్లో కోలుకునే పరిస్థితిలేదని ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం. తాజా కేంద్రప్రభుత్వ సహకార అభివృద్ధి కిందవాటిని కూడా నిలదొక్కుకునేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశవ్యాప్తంగా ఒక్కరోజునే 10వేల బహుళప్రయోజన ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటవడం ఇందులోభాగమే. ఇవన్నీ పునర్నిర్మాణ ప్రక్రియలో సొసైటీలు తమకార్యకలాపాలనుప్రారంభిస్తాయి. వచ్చే ఐదేళ్లకాలంలో రెండులక్షల సొసైటీల ఏర్పాటుకు కేంద్రం శ్రీకారంచుట్టబోతోంది. ప్రస్తుత కాల,మాన పరిస్థితుల రీత్యా సహకార వ్యవస్థకు జవజీవాలుకల్పించే విధానాలే వాటిని అభివృద్ధిపథంలో నడిపిస్తాయి.

మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.



షేక్‌స్పియర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# డిటెన్షన్‌తో డ్రాపవుట్ల 'టెన్షన్'?

**విద్యార్థులలో తరగతికి తగ్గట్టు సామర్థ్యాలు పొందాలి. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం, ఒకే రకమైన బోధన పద్ధతులు, ఒకే రకమైన బోధన అభ్యసనా వాతావరణం, ఒకే రకమైన పరీక్ష విద్యా విధానం, మరీ ముఖ్యంగా పూర్వ ప్రాథమిక, పాఠశాల విద్య, వారి వారి మాతృభాషలోనే ఉండేటట్లు చర్యలు చేపడితే తప్ప తారతమ్యం లేని విద్యావ్యవస్థ, ఏకరూప సమాజం ఏర్పడదు. అలా ఏర్పడాలి అంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన ఏకరూప విద్యావిధా నాన్ని అమలుపరచుటకు చర్యలు చేపట్టాలి. అప్పుడే అత్యంత జ్ఞానాత్మకమైన సమాజం ఏర్పడుతుంది.**

తరిగోపుల నారాయణ స్వామి

ప్రాథమిక విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దుచేసింది. దీనిప్రకారం ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు పరీక్షల్లో పాస్ అయినా, ఫెయిల్ అయినా, హాజరుశాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సాధారణ పరీక్షల్లో విద్యార్థి అనుత్తీర్ణులైతే, మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష పెడతారు. ఒకవేళ రెండోసారి రాసే పరీక్షల్లోనూ అనుత్తీర్ణులైతే, వారు 5, 8 తరగతులే మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఈ సమయంలో విద్యార్థి, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు మార్గదర్శకం చేయాలి. మదింపులో వివిధస్థాయిలో గుర్తించిన అభ్యసన అంతరాలకు అనుగుణంగా, ప్రత్యేక బోధన అందించాలి. ఈ విద్యార్థుల పురోగతిని ప్రత్యేకంగా పర్యవేక్షించాలి. పిల్లలకు నిర్వహించే పరీక్ష, పునఃపరీక్షలు వారి సమగ్రాభివృద్ధి సాధించేందుకు సామర్థ్య ఆధారంగా ఉండాలి. జ్ఞాపకశక్తి, విధానపరమైన నైపుణ్యాలపై ఆధారపడి ఉండకూడదు. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు, ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రంస్పష్టం చేసింది. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందునా, ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది. ఇప్పటికే ఢిల్లీ సహా,16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలితప్రాంతాలు 5, 8 తరగతుల్లో నో డిటెన్షన్విధానాన్ని రద్దు చేశాయి. ఈ అంశాన్ని మరి తెలుగు రాష్ట్రాలుఅమలు చేస్తాయా లేదా అనే అంశం ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఈఅంశం మీద భిన్నఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది ఈ విధానాన్ని అమలుపరచుట వలన, పిల్లలలో తరగతికి సంబంధించిన స్థాయి సామర్థ్యాలు మెరుగుపడతాయని అభిప్రాయపడుతున్నారు. మరికొందరు ఈ విధానం వలన, డ్రాప్ అవుట్ సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది అని, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనం ఈ విధానాన్ని అవలోకనం చేసుకుంటే, ప్రాథమిక విద్యారంగంలో ఉన్నటువంటి తారతమ్యాలను గురించి మాట్లాడుకోవాలి. ముఖ్యంగా ఈ విధానం ఇదివరకే 16 రాష్ట్రాలలో అమలవుతున్నది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోనూ ఒకే విద్యావిధానం ఉండాలి. అదే సమయంలో ప్రాథమిక విద్యలోకి ప్రవేశించే ముందు, పూర్వ ప్రాథమిక విద్యావిధానం కూడా ఒకే విధంగా ఉండాలి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో పూర్వప్రాథమిక విద్యావిధానం, ప్రభుత్వ రంగంలో కంటే ప్రైవేట్ రంగంలో మెరుగుగా ఉన్నదని మనం చెప్పవచ్చు. ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి పూర్వ ప్రాథమిక విద్యావిధానం, ఆ పాఠశాలలో ఉన్న విద్యార్థులతో పాటు అనేక రకమైన ఇతర బోధనేతర కార్యక్రమాలు పూర్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే కార్యకర్తలకు ఇవ్వడంవలన, శిశు విద్య కేంద్రీకృత విధానం పటిష్టంగా లేదు. అదే సమయంలో ప్రైవేటు రంగంలో నర్సరీ,ఎల్కేజీ ,యూకేజీ ఇలా భిన్నంగా వర్గీకరించి ,శిశు కేంద్రీకృత పూర్వ ప్రాథమిక విద్యావిధానం పటిష్టంగా ఉన్నది. ఇలా వ్యత్యాసాలు ఉండటం వలన ఒకే తరగతులు



చదివే విద్యార్థులు, భిన్న సామర్థ్యాలు కలిగి ఉంటారు కనుక ఇలాంటి పరిస్థితుల్లో డిటెన్షన్ విధానం అమలుపరిస్తే ఫలితాలు భిన్నంగా ఉంటాయి. ఈ డిటెన్షన్ విధానాన్ని అమలుపరచాలంటే, ముందుగా దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాలలోనూ, పూర్వప్రాథమిక, ప్రాథమిక విద్యా విధానం కచ్చితంగా ఒకే విధంగాఉండాలి. అదే సమయంలో, విద్యార్థులు పాఠశాలలో ప్రవేశించే వయస్సు కూడా కచ్చితంగా ఒకే విధానం ఉండాలి. ఈ విద్యావిధానం అంతా మాతృభాషలోనే ఉండాలి. సంవత్సరం చివరిలో పరీక్షలు నిర్వహించే కన్నా, ప్రతిమూడు మాసాలకు ఒకసారి, అంతర్గతంగా వారి సామర్థ్యాలను అంచనావేసి, వీటి ఆధారంగానే వారిని, పై తరగతిలోకి ప్రవేశింప చేయాలి. అదేసమయంలో, ఈ వయసులో ఉన్న విద్యార్థులకు అంతర్గతంగా బహుళ సామర్థ్యాలు దాగి ఉంటాయి. కనుక ఆ సామర్థ్యాలను కేవలం రాత పూర్వకంగానే కాకుండా, మౌఖికంగా కూడా అంచనా వేయాలి. భవిష్యత్తులో అన్ని సామర్థ్యాలు అందుకోగలరు అనే భావన ఉన్న విద్యార్థులను, డిటెన్షన్ చేయకుండా, పై తరగతులకు పంపాలి. డి టెన్షన్ చేయుట వలన విద్యార్థి, తన కన్న తక్కువ వయసు ఉన్న విద్యార్థి సమూహంలో కూర్చోనుటకు ఆత్మనున్యతా భావనతో ఉండవచ్చు. అప్పుడు ఆ విద్యార్థి పాఠశాల సమూహంలో ఉండకుండా, బయట ఉండే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించాలి అంటే ఇలాంటి విద్యార్థుల కొరకు ప్రత్యేక పాఠశాలను ప్రవేశపెట్టి, ఇలాంటి విద్యార్థులలో దాగి ఉన్న బహుళ సామర్థ్యాలను వెలికి తీయుటకొరకు, ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియమించాలి. అదే సమయంలోఇలాంటి విద్యార్థులు వేటిమీద ఆపేక్ష ఉన్నది అనేది గుర్తించి ,వారి ఆపేక్ష అనుగుణంగా ప్రోత్సహించాలి. డి టెన్షన్ విధానాన్ని పకడ్బందీగా అమలుపరచాలి అంటే దేశవ్యాప్తంగా పూర్వ ప్రాథమిక విద్య, పాఠశాల విద్య కచ్చితంగా ఒకే రంగంలో మాత్రమే ఉండాలి. అంతేకాకుండా మాతృభాషలోనే ఉండాలి అంటే ప్రైవేట్ రంగంలో నిషేధించాలి. అప్పుడే విద్యార్థుల్లో వ్యత్యాసం లేకుండా సామర్థ్యాలను అంచనా వేయుటసాధ్యమవుతుంది. ఫలితాలు కూడా కచ్చితంగా ఉంటాయి. అలాగే డి టెన్షన్ విధానాన్ని అమలుపరిచే రాష్ట్రాలు కావచ్చు లేదా దేశం కావచ్చు, డ్రాప్ అవుట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కొన్ని సంవత్సరాల క్రితం, దేశవ్యాప్తంగా,అన్ని రాష్ట్రాల్లోని ఈ విధానం ఉన్నది. కానీ ఈ విధానం వలన, డ్రాప్అవుట్స్ విద్యార్థుల సంఖ్య, ప్రతి సంవత్సరం పెరుగుట వలన అనేకమంది విద్యావేత్తలు,మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు అభిప్రాయం మూలంగా, కొన్ని సంవత్సరాల క్రితం ,ఈ విధానాన్ని రద్దు చేయడం జరిగినది. మరల ఇన్నాళ్లకు, డి టెన్షన్ విధానాన్ని అమలుపరచడం వలన గతంలో జరిగినటువంటి డ్రాపోర్ట్స్ పెరిగే అవకాశం లేకుండా చూడాలి. కొన్ని ప్రత్యేక సంస్థలు 5,8వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ ఫలితాల వలన విద్యార్థులలో ఆయా తరగతి సామర్థ్యాలు ఎక్కువమంది విద్యార్థులు పొందలేకపోవుట వలన, ఈ విధానాన్ని తీసుకొస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగినది. ఈ విధానం అమలు పరచడంవలన, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులలో జవాబుదారీతనం పెరుగుతుంది అని కొంతమంది విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులలో తరగతికి తగ్గట్టు సామర్థ్యాలు పొందాలి. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం, ఒకే రకమైన బోధన పద్ధతులు, ఒకే రకమైన బోధన అభ్యసనా వాతావరణం, ఒకే రకమైన పరీక్ష విద్యా విధానం, మరీ ముఖ్యంగా పూర్వ ప్రాథమిక, పాఠశాల విద్య,వారి వారి మాతృభాషలోనే ఉండేటట్లు చర్యలు చేపడితే తప్ప తారతమ్యం లేని విద్యావ్యవస్థ, ఏకరూప సమాజం ఏర్పడదు. అలా ఏర్పడాలి అంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన ఏకరూప విద్యావిధానాన్ని అమలుపరచుటకు చర్యలు చేపట్టాలి. అప్పుడే అత్యంత జ్ఞానాత్మకమైన సమాజం ఏర్పడుతుంది. •

# మానవాళిని ముంచెత్తుతున్న అంటువ్యాధుల విపత్తులు!

బి.మధుపాళి

కొవిడ్19 మహా విపత్తు ప్రపంచ మానవాళికి కఠినమైన గుణపాఠం నేర్పింది. చైనాలో బయట పడిన కరోనా వైరస్ గంటల్లో ప్రపంచాన్ని కమ్మేసింది. అంటువ్యాధులకు దేశ సరిహద్దులు తెలియవు, వయోపరిమితులను సహితం లెక్క చేయవు. పిల్లలను, మహిళలను సహితం వదిలి పెట్టడం లేదు. ఎనిమిది బిలియన్లకు పైగా ప్రపంచ జనాభా ఇంట్లో కూర్చొని గజగజ వణికిపోయింది. కరోనా వైరస్ అంటువ్యాధి లక్షల ప్రాణాలను బలి తీసుకుంది. కరోనా విపత్తు నేర్పిన పాఠాన్ని విశ్లేషించిన ఐరాస 27 డిసెంబర్ 2000రోజున నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంటువ్యాధుల కట్టడి,ఆరోగ్య సంరక్షణ పద్ధతులు,వ్యాధి నిర్ధారణ, చికిత్స విధానాలు లాంటి అంశాలను చర్చించడానికి ప్రతియేటా 27 డిసెంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ అంటువ్యాధుల సంసిద్ధత దినం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఎపిడెమిక్ ప్రిపేర్డ్‌నెస్"ను పాటించారని నిర్ణయించింది. గతంలో కలరా, ఎబోలా,మీసిల్స్,మలేరియా, హెచ్ఐవి ఎయిడ్స్,పోలియో, క్షయ లాంటి వ్యాధులు ప్రపంచ జనాభాను తీవ్రంగా వణికించాయి. అంటువ్యాధులు, మహమ్మారి మహా విపత్తులు నేడు ప్రపంచాన్ని కుదిపేస్తున్నాయి, రానున్న రోజుల్లో తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని వింటున్నాం. అంటువ్యాధులు ఎగిసి పడినప్పుడు వాటి కట్టడి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, సమర్థవంతమైన పర్యవేక్షణ, సత్వర వైద్య చికిత్సలులాంటి అంశాలను అవగాహన పరచడానికి అంతర్జాతీయ అంటు వ్యాధుల సంసిద్ధత దినం నిర్వహించడం 2000 తర్వాత ఆనవాయితీగా మారింది. ముసురుకుంటున్న అంటువ్యాధులను కట్టడి చేయడానికి అంతర్జాతీయ సంస్థలు, ప్రజారోగ్య వ్యవస్థలు, పౌర సమాజం, ప్రతివ్యక్తి సంసిద్ధంగా, సంఘీభావంతో ఉంటూ సమైక్యంగా పోరాడవలసి ఉందని తెలుసుకోవాలి. అంటువ్యాధులు ప్రబలడంతో దేశాల సామాజిక, ఆర్థిక అభివృద్ధులు దీర్ఘకాలికంగా చితికిపోవడం జరుగుతున్నది. అంతర్జాతీయ స్థాయి నుంచి కుటుంబం వరకు అందరూ అంటువ్యాధుల నిర్మూలనకు కృషిచేయాలి. అంటువ్యాధుల జననం, విస్తరించడం, తీవ్ర ప్రభావాలను చూపడం బహుముఖీన కోణంలో అర్థం చేసుకోవాలి. పర్యావరణ విధ్వంసం, జీవవైవిధ్యతకు విఘాతం కలిగించడం మానవులకు సంబంధించిన అంటువ్యాధుల్లో 60 నుంచి75 శాతం వరకు జునోటిక్ (జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులు) వ్యాధులుగా గుర్తించారు. అంటువ్యాధుల వ్యాప్తి మనిషి,పర్యావరణం,జంతువుల మధ్య సంబంధాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త సహకారం కేంద్రంగా 'వన్ హెల్త్ అప్రోచ్' ద్వారా దేశసరిహద్దులను దాటి సమైక్యంగా వ్యాధికారక సూక్ష్మజీవులపై యుద్ధం ప్రకటించాల్సి ఉన్నది. మానవాళి శ్రేయస్సే లక్ష్యంగా సురక్షిత నీరు,శక్తి వనరులు, ఆహారం, వాతావరణ మార్పులు లాంటి అంశాల్లో బహుముఖీనస్థాయిలో సానుకూల చర్యలుతీసుకోవాలి. పర్యావరణ వ్యవస్థలను విధ్వంసం చేయడం, అక్రమ వన్య ప్రాణుల వ్యాపారాలు, సాదు జంతువుల పెంపకాల్లో అవలక్షణాలు, మానవాళి అనాలోచిత జీవన విధానాలు లాంటివి అంటు వ్యాధులు రెచ్చిపోవడానికి కారణంఅవుతున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులు, జీవవైవిధ్య నష్టాలను కట్టడి చేయడానికి సుస్థిర వ్యవసాయపద్ధతులు, వన్యప్రాణులతో సంబంధాలు, సాదు జంతువుల సంరక్షణలు, నేలఎడారీకరణ సమస్యలు,వ్యవసాయోత్పత్తుల అమ్మకాల్లో ప్రతిబంధకాలు,ఆహార ఉత్పత్తుల వినియోగ అవలక్షణాలు, వ్యాధికారక పరాన్నజీవులు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన ముందడుగు వేస్తేనే అంటువ్యాధులపై యుద్ధంలో మనిషి విజేత కాగలడని తెలుసుకొని బతుకులు కొనసాగించాలి. •

# టమాటా సాగు ఎవరికి లాభదాయకం?

యేచన్ చంద్ర శేఖర్

సంపన్నుల నుండి సామాన్యుల వరకు దాదాపు ప్రతి రోజు వినియోగించే కూరగాయలలో టమాటా ఒకటి. టమాటా సాగులో భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. మన దేశంలో బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తరువాత టమాటాలు అతి ముఖ్యమైన పంట. గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిషా, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో టమాటా సాగు చేస్తున్నారు. భారతదేశంలో గత సంవత్సరం టమాటా ఉత్పత్తి మొత్తం 204.25 లక్షల టన్నులు కాగా, 2,744.32 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అతిపెద్ద టమాటాఉత్పత్తి రాష్ట్రంగా అవతరించింది. నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా ధర ఒక్కసారిగా పడిపోయింది. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్లు లేక పారబోయాల్సి వస్తోంది. డిమాండ్,సరఫరాలో అంతరం, వర్షపాతం, ఉత్పత్తి కాలానుగుణ చీడపీడల వల్ల దిగుబడి తక్కువగా ఉండటం, రాబడి తక్కువగా ఉండటం వల్ల రైతులు టమాటా సాగుకు విముఖంగా ఉండడం లాంటి కారణాల వలన ధరలలో హెచ్చుతగ్గులు సంభవిస్తుంటాయి. దీనితోపాటు దేశవ్యాప్తంగా విస్తరించిన టమాటా సాగు జూన్ నుండి ఆగస్టు, అక్టోబర్ నుండి నవంబర్ లాంటి నెలల్లో మందకొడిగా ఉండడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. టమాటా అధికంగా సాగు చేసే ప్రాంతాలలో భారీ వర్షాలు సరఫరాలో తీవ్ర అంతరాయం కారణంగా, ఆగస్టు 2023లో హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.160 ఉన్న టమాటా ధరలు రూ.220కు పెరగడంతో రిటైల్ మార్కెట్లో కిలోధర రూ.280కు చేరడంతో మధ్య తరగతితో పాటు అల్పాదాయ అట్టడుగు వర్గాల ప్రజలు విలవిలలాడిపోయారు. సరఫరా తగ్గి డిమాండ్ పెరిగినప్పుడు, పండుగలు శుభకార్యాల సమయాలలో దళారులు, మధ్యవర్తులు జోక్యం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది. గతేడాది పరిస్థితి ఇలా ఉంటే, ఈ యేడాది అక్టోబర్ మొదటి వారంలో అకాల వర్షాలు,కొన్ని ప్రాంతాలలో టమాటా పంటలపై వైరస్ దాడి కారణంగా సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి కేవలం ఒక వారంలోనే నాసిక్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో 20కిలోల టమాటా రూ.1,500 నుంచి రూ.1,600 పలుకడంతో నాగ్‌పూర్ వంటి నగరాల్లో కిలోకు రూ.100 నుండి రూ.120 వరకు రిటైల్ ధరపలికింది. సెప్టెంబర్ చివరి వారం నుండి పక్షం రోజులపాటు విపరీతంగా కురిసిన వర్షాల వల్ల కేవలం నాలుగో వంతు పంట మాత్రమే చేతికందడంతో ధర వారంలో రెండింతలైంది. అయితే నిన్న మొన్నటి వరకు చుక్కల్ని తాకిన టమాటా ధరలు మళ్లీ ఒక్కసారిగా పడిపోయాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో కురిసిన భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని ధరలు అమాంతం పెరిగితే ఇప్పుడు కొనేవాళ్లు



లేక పారబోయాల్సి వస్తోంది. తెలుగు రాష్ట్రాలలో నిన్న మొన్నటి వరకు రూ.70 నుండి రూ.100 రుపాయలకు చేరువైన కిలో టమాటాను ఇప్పుడు వ్యవసాయ మార్కెట్లలో కనీసం రుపాయి ధరకి కూడా కొనడం లేదు. మూడునెలల క్రితం అకాల వర్షాలతో పంటలు నష్టపోవడంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు ప్రధానంగా కర్నూలు, మదనపల్లి మార్కెట్ల నుంచి పెద్ద ఎత్తున సరఫరా అయ్యే టమాటాలో అంతరాయం ఏర్పడి ధరలు అమాంతం పెరిగాయి. అయితే సాధారణ పరిస్థితి నెలకొని డిసెంబర్‌లో కొత్త పంట చేతికి వచ్చేసరికి ధరలుఒక్కసారిగా పడిపోయాయి. టమాటా,ఉల్లిపాయలు, బంగాళాదుంపల పంటలకు ప్రత్యేకమైన పంట కాలం ఉండటంతో ఇవి పంటల లభ్యత ఆధారంగా ధరల హెచ్చుతగ్గులను సృష్టిస్తాయి. ఈ పంటల సాగు ఎక్కువ భాగం కొన్ని రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ ప్రాంతాల్లో ఆయా కాలంలో వచ్చే దిగుబడి, మార్కెట్ అంశాలు లేదా వాతావరణంలో సంభవించే మార్పులు దేశవ్యాప్తంగా ధరలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అనిశ్చిత రుతుపవనాలు, తెగుళ్ల లేదా వ్యాధుల వలన పంట దిగుబడి తగ్గడంతో అది ఉత్పత్తి చక్రం అనిశ్చితికి దారి తీసి గణనీయంగా ధర అస్థిరతకు కారణమవుతుంది. ప్రత్యేకంగా టమాటా పాడైపోయే స్వభావం, పరిమిత నిల్వ సామర్థ్యాలు మౌలికసదుపాయాల లేమికూడా ధరల హెచ్చు తగ్గులను తీవ్రతరం చేస్తాయి. వీటన్నిటికి తోడు డిమాండ్ సరఫరాలో అంతరం కూడాధరల హెచ్చుతగ్గులపై ప్రభావం చూపుతాయి. టమాటా ధరలలో అధిక అస్థిరత రైతులకు ఆదాయంలో అనిశ్చితికి దారితీస్తుంది. పంట చేతికి వచ్చిన సందర్భాలలో కుడా ఆ తర్వాత ధరలు భారీగా పతనమైతే మంచి దిగుబడి వచ్చినా రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది. దీని పర్యవసానంగా ఇది తరువాతి సీజన్‌లో ఈ పంటలను వేయకుండా రైతులను నిరుత్సాహపరుస్తుంది. ఇక్కడ చక్రీయ ద్విగ్విషయం (సైక్లికల్ ఫినామినా) గురించి వివరంగా చెప్పాలంటే, 2021లో తమ దిగుబడులకు ధర తక్కువ పలకడం వల్ల రైతులు టమాటోలను తక్కువ విస్తీర్ణంలో నాటి సోయా,పత్తి మొక్కజొన్న వంటి ఇతరపంటల వైపు మళ్లారు. దీని చక్రీయ ప్రభావం సీజన్‌లో ధరల అస్థిరతకు తరువాతి నెలల్లో సరఫరా కొరత కారణంగా అధిక ధరలకు దారితీసింది. మార్కెట్, వాతావరణ పరిస్థితులకు కూడా రైతులు నష్టపోతుంటారు. ఈ అనిశ్చితి వారిని తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది, ప్రత్యేకించి చిన్న సన్నకారు రైతులు ఆర్థికఒడిదొడుకులను తట్టుకునే పరిమిత సామర్థ్యం కలిగి ఉంటారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి, టమాటాకు మంచి డిమాండ్ ఉంటుందన్న ఆశాభావంతో రైతులు వారివారి ఆర్థిక స్థోమత మేరకు విస్తారంగా నట్లు వేసి అధిక దిగుబడి సాధించిన సందర్భాలలో కూడా మార్కెట్లో అధిక సరఫరా కారణంగా ధరలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈపరిస్థితులలో రైతులు తమ శ్రమ ఫలించి మంచి దిగుబడి వచ్చినప్పటికీ, మంచి లాభాలు అటుంచి గిట్టుబాటు ధర కూడా దక్కకపోవడంతో హతాశులవుతారు. నివారించేందుకు దేశవ్యాప్తంగా శీతలగిడ్డంగుల (కోల్డ్‌స్టోరేజీ) మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం, సరఫరాను స్థిరీకరించేందుకు,వృధాను తగ్గించేందుకు పంట ఉత్పాదకతను పెంచడం,పంట వైఫల్యాలు/నష్టాల వల్లఉత్పన్నమయ్యే అనిశ్చితి కారణంగా వ్యవసాయదారులను ఆర్థిక నష్టాల నుండి రక్షించే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేయడం, దళారుల ప్రమేయాన్ని వీలైనంత మేర తగ్గించి ప్రభుత్వ వ్యవస్థలు మధ్యవర్తిగా వ్యవహారించడం లాంటి చర్యల ద్వారా వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడమే కాకుండా రైతులకు ఆహారం మరియు ఆర్థిక భద్రత కల్పించడం సాధ్యమవుతుంది. •

# ప్రజావాక్కు



## పన్నుల విధింపు

తన నిరంకుశ,నియంతృత్వ ధోరణుల వలనే గత ఎన్నికల లో ఘోరంగా ఓడిపోయిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తిరిగి రెండవసారి గెలిచాక కూడా తన పాత పద్ధతులను విడిచిపెట్టడంలేదు. తమఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బతీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పడం ఆయన ఏకపక్ష ధోరణికి నిదర్శనం.ప్రస్తుతం అమెరికా నుంచి మన దేశంచేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో భారత్ వుంది. దాన్నిపూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్యపోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్‌మాటల అంతరార్థంగావుంది. ఈప్రకటనతో పరిస్థితి తిరిగిమొదటికివస్తుందన్నఅనుమానాలుతలెత్తుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

## తప్పెవరిది?

సినిమా కేవలం ఒక వినోద సాధనం మాత్రమే. అది నేడు పక్కా కమర్షియల్ అయ్యింది. ఒక వ్యాపార సినిమా బడ్జెట్ వందల కోట్లలో ఉంది. మరి ఆ సినిమాలకు బెనిఫిట్ షో ఎందుకు ఇవ్వాలి. అవేమైనా సాంఘికచరిత్ర కలిగిన నేపథ్యనివా? అంటే అదీ లేదు. సమాజానికి హాని కలిగించే విధంగాఉన్నాయి. వాటికీ అధికధరలు పెట్టి మరీ చూడాలా? ప్రభుత్వాలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలా? ఇక సంధ్యా థియేటర్ ఘటనలో తప్పు మాది కాదంటే మాది కాదు అని అటు హీరో ఇటు సినిమా హాలు యాజమాన్యం అటు పోలీసులు అంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం అటు సినిమాహాలుయాజమాన్యం ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

## స్పెషల్ దర్శనం వసతి కల్పించాలి

తిరుమల తిరుపతి దేవస్థాన దర్శనం కొరకు ఆంధ్ర, తెలంగాణ అనే బేధాభిప్రాయం లేకుండా అందరికీ అనుకూలంగా దర్శనం లభించే విధంగా ప్రత్యేక కలియుగ దైవం అనుకూలంగా ప్రత్యేక స్పెషల్ దర్శనం వసతి ఉచితంగా లభించే విధంగా ఇరు ప్రభుత్వాలు కలియుగ ఆరాధ్యదైవందర్శనం అందరికిలభించేలాచర్యలు తీసుకోవాలి.

-సి.లక్ష్మీనారాయణ, కరీంనగర్

## విసుగు పుట్టిస్తున్న విమర్శలు

భారత మాజీ ప్రధాని, భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు అయిన దివంగత అటల్ బిహారీవాజపేయి జన్మించి శత సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన జయంతిని దేశమంతా డిసెంబరు 25 జరుపుకున్నారు. ప్రధాని మోడీ కూడా వాజపేయి గారి మీద పెద్ద వ్యాసం రాసారు. చాలా మందికితెలుసున్నా రాయని కొన్నిసంగతులేమంటే వాజపేయి గారు ఆ రోజుల్లో పార్లమెంటులో ఏమూలనో నుంచొని జాతీయ,అంతర్జాతీయ విషయాల మీదఅనర్గళంగా ప్రసంగిస్తూంటే అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ విస్మయంతో అమితంగా ఆనందించేవారట. సభలలో నెహ్రూ కళ్లు వాజపేయి ఎక్కడున్నారో అని వెతికేవట. వాజపేయి భవిష్యత్తు నాయకుడని నెహ్రూ అన్నారట. కానీ ఈసంగతులెవరూ రాసినట్టు లేదు. ఓ సందర్భంలో వాజపేయి గారు ఇందిరాగాంధీ పనితనాన్ని కీర్తించారు. ఏలినవారు,ఏలుతున్నవారు కాంగ్రెసు హయాంలో జరిగిన మంచి పనులను కూడా మెచ్చుకుంటూండాలి. మాటి మాటికీ చేసే విమర్శలు విసుగు పుట్టిస్తున్నాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పనుల్లో వేగం పెంచాలి

కరీంనగర్ నుండి వరంగల్ రహదారి పనులు నత్తనడకన సాగడం కాస్త ఇబ్బందిగా ఉన్నది. రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణగా పెరుగాంచిన కరీంనగర్ రహదారి ఇలా సాగడం దురదృష్టకరం అటు చారిత్రకంగా కొండగట్టు వేములవాడ ప్రాంతాలను తనలో ఒంపుకున్న కరీంనగర్ రహదారి చాలా డెవర్సిన్స్ కలిగి ఉండడం పెద్ద పెద్ద వాహనాలు అటు వైపుగా ప్రయాణం చేయాల్సి రావడం ఇబ్బందిగా ఉన్నది. కావున రోడ్‌ను త్వరగా పూర్తి చేసి రహదారి కష్టాలు లేకుండా చూడాలి.

-భారత అవినాష్, జనగామ

## సమయం వృధా చేయకండి

సమయం ఎంతో అమూల్యమైనది. టైంవిలువ తెలిసిన వాళ్ల శ్రమ, పట్టుదలతో సద్వినియోగం చేసుకొని, ఉన్నతస్థానానికి చేరుకొని ఇతరులకు ఆదర్శనీయులవుతారు. అందుకే నిపుణులు కాలాన్ని వృధా చేయకండి, గడిచిన కాలం తిరిగిరాదు, ఏదో ఒకటి చేస్తూ ఉండండి అని అంటుంటారు. గతాన్ని తలుచుకోని వారుండరు. ఆ తీపిజ్ఞాపకాలతో ఆనందానికి లోనవుతుంటారు. జీవితమంటే సుఖదుఃఖాల సంగమం. అపజయానికి కుంగిపోకుండా విజయానికి తొలిమెట్టుగా భావించాలి.

- ఆర్.వెంకట్, బెంగళూరు

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'ఇండియా'లో కాంగ్రెస్ వద్దు




## కూటమినుంచి తొలగించాల్సిందేనని డిమాండ్ చేసిన ఢిల్లీ సిఎం అతీశి, ఎంపి సంజయ్ సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 26 :** ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్లేకుండా పోటీచేస్తామని ఎవరికివారే ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇపుడు ఆప్ మరో అడుగు ముందుకేసి ఇండియా కూటమి నుంచి ఈ శతాధిక వర్షపార్టీని తప్పించాలన్న డిమాండ్ కూటమి ముందుపెట్టింది. గురువారం ఆప్ నాయకులు మీడియా సమావేశం పెట్టిమరీ కాంగ్రెస్ పట్ల తమకున్న అసంతృప్తిని వ్యక్తం చేసారు. అంతేకాకుండా తీవ్రనిరసన కూడా తెలిపారు. బిజెపితో కుమ్మకవుతోందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు హానిచేసే కార్యాచరణనే అవలంభిస్తోందని ఆరోపించారు. దీనిపై తాము ఇండియా బ్లాక్‌లోని ఇతర కూటమి పార్టీల నాయకులను కూడా కలిసి సంప్రదింపులు జరపనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంపై ఇరువైపులా ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలుచేసుకుంటున్నారు. దీనితో ఇపుడు విపక్ష కూటమి మరింత నిర్వీర్యం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ సిఎం అతిశిమోర్లేనా, రాజ్యసభ ఎంపి ఆమ్ ఆద్మీపార్టీ సంజయ్‌సింగ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చర్యలు ఇండియా కూటమి ఐక్యతను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని అన్నారు. హర్యానా ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీపై చిన్నపాటి విమర్శను కూడా చేయలేదని అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ బిజెపి ఇచ్చిన స్క్రిప్ట్‌నే చదువుతున్నదని అన్నారు. బహుశా ఆ పార్టీ అభ్యర్థుల జాబితా బిజెపి ఆఫీసులో ఖరారయినట్లుందని సంజయ్‌సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అజయ్ మాకెన్; సందీప్‌దీక్షిత్‌లు ఆప్‌ను టార్గెట్‌చేస్తూ బిజెపిని పక్కనపెట్టి తమపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదంతా బిజెపికి లబ్దిచేకూర్చేందుకేనని అన్నారు. అజయ్‌మాకెన్ అన్ని పరిధులు అతిక్రమించారని, అరవింద్ కేజ్రీవాల్‌ను దేశవ్యతిరేకిగా వెల్లడించడం ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీతరపున ప్రచారం చేసుకోవాల్సిందిపోయి కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్‌లున్నాయని, ప్రచారంచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకూ ఏ ఒక్క బిజెపి నాయకుడిపైనా ఒక్క ఎఫ్ఐఆర్‌కూడా దాఖలుచేయలేక పోయిందని అన్నారు. కూటమిలోని ఇతర పార్టీలన్నింటినీకలిసి కాంగ్రెస్‌ను ఈ కూటమినుంచి తొలగించాలనే కోరతామన్నారు. ఇక సిఎం అతిశి కూడా ఇదే ప్రకటన చేసారు. కాంగ్రెస్ పార్టీ ఆప్‌ను తక్కువచేసి చూపించాలన్న తహతహలో అన్ని పరిధులు దాటుతోందని ఆరోపించారు. సందీప్‌దీక్షిత్, ఫర్హద్‌సూరి వంటి వారు బిజెపికి మద్దతిస్తున్నారని ఇలాంటి కుట్రలు ఇండియా కూటమికి ఏవిధంగా లబ్దిచేకూరుస్తాయని అన్నారు. అందువల్లనే కూటమి నుంచి కాంగ్రెస్‌ను బహిష్కరించాలని కోరారు. ఢిల్లీ అసెంబ్లీకి రానున్న ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. పార్లమెంటు శీతాకాల సమావేశాలనుంచి కూడా ఇండియా కూటమి నాయకత్వం మార్పు తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఆర్జేడి చీఫ్ లాలూప్రసాద్ అయితే మమతా బెనర్జీ నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ 12 పాయింట్లతోకూడిన శ్వేతపత్రాన్ని విడుదలచేస్తూ ఆమ్ ఆద్మీపార్టీ, బిజెపిలను విమర్శించింది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు విస్మరించాయని, రాజధానిలోని కీలక సమస్యలను దాటవేస్తున్నాయని ఆరోపించింది. మౌకా మౌకా హార్‌బార్ ధోకా పేరిట విడుదలచేసిన ఈ 12 పాయింట్లలో కాలుష్యనగరంగా మార్చివేసారని, పౌర సౌకర్యాలు దెబ్బతిన్నాయని, విద్య, హెల్త్‌కేర్, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. సీనియర్ సిటిజన్లకు పింఛన్లు విస్మరించారని, మురికివాడల్లో కూల్చివేతలు ముమ్మరంచేసారని, ఇంటిసమస్య ఢిల్లీలో తీవ్రం అయిందని, ఆర్థికంగా వెనుకబడిన వారికి స్కూళలో సీట్ల కేటాయింపు రిజర్వేషన్ ఇవ్వలేదని, ఆసుపత్రుల్లో సిబ్బందికొరత, మౌలిక వనరులలేమి యాజమాన్యం అవకతవకలు మెండుగా ఉన్నాయన్నారు. యమునా నదిజలాలు రోజురోజుకూ కలుషితం అయిపోతున్నాయని విషజలాలుగా మారిపోయాయని కాంగ్రెస్ ఆరోపించింది. ఆప్ బిజెపిలు ప్రజాభద్రతను విస్మరించాయని వ్యర్థాలను అరికట్టలేకపోతున్నాయని, క్రైమ్‌రేటును పెంచేసాయని అన్నారు. కాంగ్రెస్ జాతీయ కోశాధికారి ఎంపి అజయ్ మాకెన్ మాట్లాడుతూ కేజ్రీవాల్ అవినీతి యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. కొవిడ్19 మహమ్మారికాలంలో పూర్తిగా విఫలం అయిందని జన్‌లోక్‌పాల్ ఇప్పటికీ అమలుచేయలేకపోయిందన్నారు. 3652 రోజుల తర్వాతకూడా ఈ బిల్లు ఇప్పటికీ అమలులోకి రాలేదని, ఇది వారిచ్చిన ఎన్నికల హామీయేనని అన్నారు. అధికారంలో ఉన్న పంజాబ్‌లో కూడా జన్‌లోక్‌పాల్‌ను అమలుచేయలేకపోయారని, కొవిడ్‌కాలంలో ప్రజలు చనిపోతుంటే కేజ్రివాల్ విలాసవంతమైన భవనంకోసం కోట్లు వ్యయంచేసారని, 11 ఏళ్ల తర్వాతకూడా ఢిల్లీలో రేషన్‌కార్డులు జారీచేయలేదని గుర్తుచేసారు. ప్రచారప్రకటనలపై భారీ వ్యయంచేసి ప్రభుత్వ నిధులు దుబారాచేస్తున్నారని అన్నారు.



# సిఎం పదవి ఆఫర్ వచ్చినా వద్దన్నాను!

## బాలివుడ్ నటుడు సోనూసూద్

**ముంబయి, డిసెంబరు 26:** బాలివుడ్ నటుడు సోనూసూద్ తనజీవితంలో ఎదురయిన కీలక ఘట్టాలనువివరించారు. రాజకీయాల్లో ఉన్నత పదవులు చేపట్టే అవకాశాలు వచ్చాయని, అయితే వాటిని తానే వద్దనుకున్నట్లు తెలిపారు. వాటిలో ఇఎం పదవికూడా ఉందని వద్దనడానికి తనకు కారణాలు కూడా ఉన్నాయన్నారు. దేశంలోనే మంచిపేరున్న కొందరు సిఎం బాధ్యతలు చేపట్టాలి అంటూ నాకు అవకాశం ఇచ్చారు. కానీ దాన్ని తిరస్కరించా. దీనితో డిప్యూటి సిఎం రాజ్యసభ ఆఫర్లుకూడా ఇచ్చారు. రాజకీయాల్లో ఉంటే దేనికోసంమనం పోరాడాల్సిన అవసరం లేదని అన్నారు. అయితే వారిచ్చిన అవకాశాలు స్వీకరించలేక పోయానని సోనూసూద్ వెల్లడించారు. డబ్బు సంపాదించడం కోసం లేదా అధికారాల కోసం చాలామంది రాజకీయాల్లోకి వస్తుంటారని, వాటిపట్ల తనకు ఆసక్తిలేదన్నారు. ప్రజాసేవ చేయడానికి అయితే ప్రస్తుతం నేను అదేపనిచేస్తున్నానిన అన్నారు.

ఎవరికైనా స్వయంగానే సాయం అందిస్తున్నానని, దానిగురించి ఎవరినీ అడగడం లేదని, ప్రస్తుతం స్వేచ్ఛగా జీవిస్తున్నట్లు తెలిపారు. సాయం విషయంలోకూడా అలాగే ఉంటున్నట్లు చెప్పారు. రాజకీయ నాయకుడిగా మారితో జవాబుదారితనంతో వ్యవహాటించాలి. అది తనను మరింత భయపెడుతుందని సోనూసూద్ అన్నారు. ప్రజాదరణ ఉన్నవారే జీవితంలో ఎదగడంప్రారంభిస్తారని, నిజానికి ఎత్తయిన ప్రదేశాల్లో ఆక్సిజన్ ఉండదన్నారు. మనం ఎత్తుకు ఎదగాలని కోరుకుంటామని కానీ ఎంతకాలం ఉంటామన్నదే ముఖ్యమని అన్నారు. కొవిడ్ సమయంలో వలస కార్మికులకు సోనూసూద్ చేసిన సేవ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

# 12 మంది భార్యలు 102మంది సంతానం

## 578 మంది మనుమలు, మనుమరాళ్లు

## తూర్పు ఉగాండాలో ఒక వ్యక్తి వసుదైక కుటుంబం



**కంపాలా, డిసెంబరు 26:** ప్రపంచంలోని అనేక దేశాలు సంతానోత్పత్తి క్షీణిస్తుండటంతో కుటుంబనియంత్రణ వ్యవస్థను సడలించి పిల్లల్ని కనాలని ప్రోత్సహిస్తున్నాయి. వృద్ధుల జనాభా పెరుగుతూ యువజనాభా తగ్గుతోందన్న వాదన పెరుగుతోంది. కొన్ని దేశాలయితే జనాభా పెరిగిపోయి సమస్యలు తెచ్చుకుంటున్నాయి. ఈక్రమంలో ఉగాండాలో ఒక తండ్రి అయితే ఏకంగా 102 మంది పిల్లల్ని కన్నాడు. ఆతనికి 12 మంది భార్యలు. ఇక మనుమల జనాభా అయితే 570 మందివరకూ ఉన్నట్లు తేలింది. తూర్పు ఉగాండాలోని ముకిజా గ్రామానికి చెందిన ముసా హసహ్యా కసేరాకు 578 మంది మనుమలున్నారు. మూసాకు ఇపుడు 70 ఏళ్ల వయసు ఉంది. భారీ కుటుంబాన్ని పోషించేందుకు అనేక సవాళ్లు కూడా ఎదుర్కొన్నాడు. పరిమిత వనరులు, ఆకలి మంటలు ఎక్కువ ఉన్న దేశంలో వీరందరిని పోషించడం ఒకింత కష్టమే అయినా భరించానని మూసా చెపుతున్నాడు. అందరినీ గుర్తుపెట్టు కునేందుకువీలుగా ఒక పుస్తకం పెట్టుకుని వారందరిపేర్లను రిజిస్టరు చేసుకున్నాడు. మొదటి భార్యను 1972లో పెళ్లిచేసుకున్నాడు. ఆనాడు వారికి 17 ఏళ్ల వయసులోనే మొదటి సంతానం పుట్టింది. నాసోదరుడు, బంధువులు, స్నేహితులకు కూడా ఎక్కువమందిని పెళ్లిచేసుకుని మరింతగా సంతానాన్ని కనాలని, మన కుటుంబ వారసత్వం పెరగాలని కోరేవాడినని హసహ్యా తెలిపాడు. బాల్యవివాహాలను 1995లోనే ఉగాండా నిషేధించింది. అయితే బహుభార్యా త్వాన్ని మాత్రం అనుమతించింది. 10 నుంచి 50 ఏళ్లవయసున్న వారు సుమారు 102 మంది పిల్లలున్నారు. ఆయన చిన్నభార్య వయసు ఇపుడు 35 ఏళ్లు. కొన్నిసార్లు తన భార్యలను కూడా గుర్తించలేదు. నాపిల్లల్ని అడిగి తెలుసుకుంటానని చెపుతున్నాడు. ఆతడి కొడుకుల్లో ఒకడయిన షాబాన్ మాగినో స్కూలు టీచర్‌గా ఉన్నాడు. ఆతడే మొత్తం కుటుంబ వ్యవహారాలను చూస్తుంటాడు.



# బోరుబావిలో చిన్నారి..

## ర్యాట్ హోల్ మైనర్స్‌ను వినియోగిస్తున్న అధికారులు!

**జైపూర్, డిసెంబర్ 26:** రాజస్థాన్‌లో ఓ బోరు బావిలో మూడేళ్ల చిన్నారి పడిపోయింది. ఆ బాలికను బయటకు తీసేందుకు దాదాపు 68 గంటల నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ర్యాట్ హోల్ మైనర్స్ వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోఠ్‌పుత్లీ జిల్లాలో చేతన అనే చిన్నారి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతువద్ద బాలిక చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబ సభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించారు. పైపుతో బోర్‌లోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. క్లిప్‌ల సహాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు తెలిపారు. ఇప్పటికే 160అడుగుల గొయ్యి తవ్వాం. ఇక చిన్నారి ఉన్న బోరుబావికి సమాంతంగా రంధ్రం చేయాల్సి ఉంది. అది పైలింగ్ మిషన్‌తో కుదరదు. కాబట్టి మనుషులే తవ్వాల్సి ఉంటుంది. నేడు ఆ చిన్నారిని బయటకు తీస్తాం అని ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి యోగేష్‌కుమార్ మీనాతెలిపారు. ప్రస్తుతం ర్యాట్ హోల్ మైనర్స్ సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# ఉక్రెయిన్‌తో సంధికి మార్గాలు అగమ్యగోచరం

## యుద్ధం అంత తేలిగ్గా ఆగదు: రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్

**మాస్కో, డిసెంబరు 26:** ఉక్రెయిన్‌తో యుద్ధం తేలిగ్గా ఆపేది లేదని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ గురువారం స్పష్టంచేశారు. రష్యా, పొరుగుదేశాల్లో సుదీర్ఘకాలం శాంతి నెలకొనేలా చట్టబద్ధమైన ఒప్పందాన్ని మాస్కో కోరుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పట్లో సంధికి మార్గాలు కనిపించడం లేదన్నారు. ఒకవేళ బలహీనమైన ఒప్పందం చేసుకుంటే.. పశ్చిమ దేశాలు మళ్లీ ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేసి బలోపేతం చేస్తాయని రష్యా అనుమానిస్తున్నట్లు తెలిపారు.

'రష్యా భద్రతకు హామీ ఇచ్చే షరతులున్న చట్టపరమైన ఒప్పందం మాకుఅవసరం. ఆ సంధిని ఉల్లంఘించలేని విధంగా దానిని తయారు చేయాలి. అదే సమయంలో మా పొరుగు దేశాల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలి' అని లావ్రోవ్ పేర్కొన్నారు. ఇక ఇటీవల తిరుగుబాటు చోటుచేసుకొన్న సిరియాపై తాజాగా లావ్రోవ్ స్పందిస్తూ.. ఆ దేశ కొత్త పాలకులు మాస్కోతో దీర్ఘకాలం వ్యూహాత్మక సంబంధాలను కోరుకుంటున్నారు. దీనిపై క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉస్కోవ్ ఇటీవల మాట్లాడుతూ తాము సిరియా పాలకులతో దౌత్య, సైనిక స్థాయిలో సంప్రదింపులు చేపట్టామని తెలిపారు.

ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా కాబోయే అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించేందుకు సానుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అదే సమయంలో భూభాగాలను వదులుకోవడానికి, కీవ్ నాటోలో చేరడానికి తాము అంగీకరించమని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే.

# మహా కుంభ్‌మేళాకు 40కోట్లమంది భక్తులు

## అధికారుల ముందస్తు అంచనాలతో ఏర్పాట్లు



**లక్నో,డిసెంబరు 2:** ప్రయాగరాజ్‌లో జరిగే కుంభ్‌మేళాలో ఈసారి పవిత్రగంగా స్నానంచేసేందుకు లక్షలకొద్దియాత్రీకులు వస్తారని యుపి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గతంలోవలే కాకుండా ఈసారి కుంభ్‌మేళాకు 40కోట్లమందికిపైగా యాత్రీకులు వస్తారని ప్రభుత్వం అచనావేస్తోంది. అమెరికా, కెనడా దేశాల జనాభాకంటే ఎక్కువమంది ఈసారి కుంభ్‌మేళాకు రాగలరని అంచనా. ఆరువారాలపాటు సాగే కుంభ్‌మేళా ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే అతిపెద్ద పండుగలా కొనసాగుతుంది. కొన్ని శతాబ్దాల చరిత్ర ఉన్న ఈ కుంభ్‌మేళాకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు మరీ ముఖ్యంగా యాత్రీకులు వస్తుంటారు. 12 ఏళ్లకోసారి వచ్చే ఆ పవిత్ర కుంభ్‌మేళాలో గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే సంగమ ప్రాంతంలో పుణ్యస్నానం ఆచరించడం ఎంతో పుణ్యం అని భక్తులు భావిస్తారు. ఈసారి జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వరకూ ఈ కుంభ్‌మేళా జరుగుతుంది. కుంభ్‌మేళా ఏర్పాట్లు అంటే ప్రత్యేకించి ఒక దేశం నిర్మించడమేనని కొత్తదేశంగా ఆవిర్భవించడమేనని నిపుణులు చెపుతున్నారు. రోడ్లు, లైటింగ్, హౌసింగ్, సీవరేజి సౌకర్యాలు ఎంతోకీలకంగా ఉండాలని చెపుతున్నారు. సాలీనా జరిగే మక్కా యాత్రకు 1.8 మిలియన్లమంది ముస్లిలు పాల్గొంటుంటారు. సౌదీలోని మక్కాకు ఈసంఖ్యకు మించి యాత్రకువెళ్లారు. ఇప్పటివరకూ 1.50 లక్షల మరుగుదొడ్లు నిర్మించారు. 68వేలకుపైగా లెడ్‌లైటింగ్ స్తంభాలు ఏర్పాటయ్యాయి. సామూహిక వంటశాలలు ఏర్పాటు అయ్యాయి. ఒకేసారి 50వేలమందికి సరిపడే వంటను చేస్తారు. నగరం మొత్తం ప్రధానిమోడీ, సీఎం యోగి ఆదిత్యనాథ్‌లతో ఉన్న కుంభ్‌మేళా పోస్టర్లే దర్శనమిస్తున్నాయి. హిందూ మతంలో శతాబ్దాల తరబడి వస్తున్న ఆచార సాంప్రదాయాలకు ప్రతీకగా ఈ కుంభ్‌మేళా ఆచరిస్తారు.

ఈ మహాసంగమంలో పుణ్యస్నానం చేస్తే స్వర్గప్రాప్తి సిద్ధిస్తుందని నమ్మకం. తమకు మోక్షం కలుగుతుందని భక్తుల నమ్మకం. జననమరణాలనుంచి తమకు విముక్తి కలుగుతుందని భావిస్తారు. దేవతలు, రాక్షసులు అమృతం కోసం పోటీపడి చిలుకుతుండగా నాలుగు చుక్కల అమృతం భూమిపై పడిందని అందులో ఒకటి ప్రయాగరాజ్‌లో పడిందని పురాణాలు చెపుతున్నాయి. మిగిలినవి హరిద్వార్, నాశిక్, ఉజ్జయినిలో పడినట్లు పురాణాల్లో వివరిస్తున్నారు. అందువల్లనే ఈ ప్రాంతాల్లో కుంభ్‌మేళా రొటేషన్ అవుతుందని వేదపండితులు చెపుతున్నారు. ప్రయాగరాజ్‌లో 12 ఏళ్లకోసారి జరిగే ఈకుంభ్‌మేళా అతిపెద్ద కుంభ్‌మేళా అని చెప్పాలి. గత కుంభ్‌మేళాకు 24కోట్లమంది భక్తులు వచ్చారని ఈసారి రెట్టింపు సంఖ్యలో రావచ్చన్న అంచనాలతో ఏర్పాట్లుచేస్తున్నారు.

# 'బ్రహ్మపుత్ర'పై భారీ జలవిద్యుత్ ప్రాజెక్టుకు చైనా శ్రీకారం!

## భారత్‌కు వాటర్ బాంబ్



**బీజింగ్, డిసెంబరు 26:** ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ దేశం చైనా ఆమోదం తెలిపింది. టిబెట్ తూర్పు అంచులో యార్లంగ్ జంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు అక్కడి మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో ఆ దేశానికి చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతి పెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్. అంటే కొత్త జలాశయం సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం.

టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది (దీనిని టిబెట్‌లో యార్లంగ్ జంగ్బోగా పిలుస్తారు) భారత్ గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవహిస్తోంది. మన దేశంలోని ఈశాన్య రాష్ట్రాలకు ఇది వరదాయిని. ఈ నదీ జలాల ప్రవాహతీరు, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనా మధ్య ఒప్పందం ఉంది. వర్షాకాలంలో ఈ నదికి విపరీతంగా వరదలు వస్తుంటాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో అపరనష్టాన్ని కలగజేస్తుంటాయి. ఒప్పందం ప్రకారం మే 15వ తేదీ నుంచి అక్టోబరు 15వ తేదీ వరకు బ్రహ్మపుత్ర జలసంబంధ (హైడ్రాలాజికల్) విషయాన్ని ఎగువనున్న చైనా దిగువనున్న భారత్‌తో పంచుకోవాల్సి ఉంది.

ముఖ్యంగా వరదలొచ్చే అవకాశం ఉన్నప్పుడు నదీ మట్టాల్ని దిగువనున్న దేశాలకు తెలియజేయాలి. కానీ, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తర్వాత చైనా ఆ సమాచారాన్ని భారత్‌కు సరిగా ఇవ్వడం లేదు. బ్రహ్మపుత్ర నదీ జలాలపై చివరిసారిగా కుదిరిన ఒప్పందం 2023తో ముగిసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ తర్వాత కొత్త ఒప్పందం జరగలేదు. ఈ తరుణంలో ప్రాజెక్టు నిర్మాణానికి చైనా సిద్ధమవడం కలవరపెడుతోంది. ఒకవేళ చైనా ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేస్తే భారత్‌కు పక్కలో బల్లెంలా మారే ప్రమాదం ఉంది. ఎండాకాలంలో బ్రహ్మపుత్ర నీటిని మళ్లించేందుకు బీజింగ్‌కు అవకాశం ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టు భారత్-చైనా సరిహద్దుకు కేవలం 30 కి.మీ. దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగానూ భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి.

# ఆయుధాలు వీడి కొత్త యేడాదిలో ప్రశాంతజీవనం

## కుకీ, మెయితీ తెగలకు బోడో మండలి-చీఫ్ హితవు



**గువాహతి, డిసెంబరు 26:** పొరుగురాష్ట్రంగా ఉన్న మణిపూర్‌లో మారణకాండకు తలపడుతున్న మెయిటీ, కుకీ తెగలు తమ ఆయుధాలను ఇప్పటికైనా సమాధిచేసి కొత్తసంవత్సరంలో ప్రశాంతజీవనాన్ని ప్రారంభించాలని అస్సాంలోని బోడోలాండ్ ప్రాదేశిక మండలి బిటిసి చీఫ్ ప్రమోద్ బోరో పిలుపునిచ్చారు. బోడోలాండ్‌లో తెగలవైరం గురించి తనకు పూర్తి అవగాహన ఉన్నదని విద్యార్థినేతగా ఉన్నప్పటినుంచి పూర్తి అవగాహన ఉన్నదని అన్నారు. ఇలాంటి వివాదాలవల్ల రెండు తరాలపై ప్రభావం పడిందని గుర్తు చేసారు. మణిపూర్‌లో ప్రస్తుతం ఉన్న వివాదం రానున్న రెండు భావితరాలకు వ్యాపిస్తుంద న్నారు. బోడోలాండ్ ఉద్యమం రెండు తెగలమధ్య రాజుకున్న చిచ్చు 1996, 2012ల్లో హింసాత్మకమైన అంశం గుర్తుచేసారు. ఈఘర్ష ణలు నేటికీ మా జీవితాలను రగల్చివేస్తున్నా యని అన్నారు.

మణిపూర్ అయినా మరెక్కడయినా సరే వారి అజెండాను సమీక్షించుకోవా లని, ఘర్షణల ప్రభావం గుర్తుచేసుకోవాలని ప్రజ లపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూసుకో వాలని కోరారు. బోడో, ఆదివాసిలపై 1996లో జరిగిన హింసలో 200 మంది చనిపోయారు. రెండు లక్షలమందికి పైగా నిరాశ్రయులయ్యా రన్నారు. 2012లో జరిగిన ఘర్షణలో 100 మందికిపైగా చనిపోగా నాలుగు లక్షలమంది నిరాశ్రయులయ్యారని, బోడోలు, బెంగాలి ముస్లింలమధ్య జరిగిన ఈ ఘర్షణ ఇరువైపులా మారణహోమం సృష్టించింది. ఇపుడు అదే మెయితీలు, కుకీలు కొనసాగిస్తున్నారని, ఇపుడు వారి భవిష్యత్ అజెండాను సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. హింసకు దూరంగా ఉండాలని, నేటి సమాజంలో ఏ ఒక్కరూ హింసను ఇష్టపడరని ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న కృషిలో ఇపుడు ఈ హింసకు తావు లేదని, సానుకూల వాతావరణంలోమన పిల్లలు బతకాలని ఆయన ఆకాంక్షించారు. అసోంలోని ఐదు జిల్లాల పరిధిలో బిటిసి స్వయంప్రతిపత్తి ఉన్న కమిటీగా కొనసాగుతోంది. కాగా ఇపుడు బోడోలాండ్ చీఫ్ చేసిన వ్యాఖ్యలు మైయిటీ, కుకీ తెగల్లో చర్చనీయాంశంగా మారాయి.

# బ్యానర్‌లో తప్పుగా భారత్ చిత్రపటం

## కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టిన బిజెపి




**బెంగళూరు, డిసెంబరు 26:** కర్ణాటకలోని బెళగావిలో కాంగ్రెస్ నవ సత్యాగ్రహ బైఠక్ ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై బిజెపి విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది. బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్తాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకు ఇదంతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు! తక్షణమే బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి అంటూ సిఎం సిద్ధరామయ్యను బిజెపి ఎక్స్ వేదికగా డిమాండ్ చేసింది. గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు.

స్వార్థం, బుజ్జగింపు రాజకీయ కోసం కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానర్లే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా? అని బిజెపి నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన హస్తం పార్టీ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఖండించింది. ఆ బ్యానర్లను తమ పార్టీ అధికారంగా పెట్టింది కాదని ఎవరో అనుచరులు పెట్టి ఉండవచ్చునని పేర్కొంది.

# అసద్ భార్యకు ప్రాణాంతక కేన్సర్

**డమాస్కస్, డిసెంబరు 26:** అధికారానికి దూరం అయిన సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశాన్ని వీడి కుటుంబంతోసహా రష్యాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే ఆయన వ్యక్తిగత జీవిత రహస్యాలు కూడా ఇపుడు బయటపడుతున్నాయి. అసద్ సతీమణి అస్మా ప్రాణాంతక క్యాన్సర్‌తో పోరాడుతున్నట్లు ఒక అంతర్జాతీయ మీడియా కథనం వచ్చింది. లుకేమియాతో బాధపడుతున్న అస్మా ప్రస్తుతం ఐసొలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారని టెలిగ్రాఫ్ కథనం వెల్లడించింది. ఆమెపరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిపింది. ఆస్మాకు ఈ వ్యాధి ఉన్నట్లు గత మేలోనే కేన్సర్‌వ్యాధి బారినపడినట్లు వెల్లడి అయింది. 2019లో ఆమె రొమ్ము కేన్సర్‌ను జయించారు. ఏడాదిపాటు చికిత్సతీసుకుని బయటపడ్డారు. తర్వాత కొన్నేళ్లకే ఆమె బ్లడ్‌కేన్సర్ బారిన పడటం గమనార్హం. లండన్‌లోని సిరియన్ తల్లితండ్రులకు జన్మించిన అస్మా అక్కడే పెరిగారు. కంప్యూటర్ సైన్స్ అభ్యసించిన ఆమె కొంతకాలంపాటు ఒక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలోపనిచేసారు. ఆ తర్వాత 2000వ సంవత్సరంలో తన 25వ ఏట సిరియాకు వచ్చారు. అదే ఏడాది అసద్‌ను వివాహంచేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. తిరుగుబాటుతో ఈనెల8న అసద్ కుటుంబంతో కలిసి రష్యాకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. నాటినుంచి ఆయన మాస్కోలోని ఓ రహస్య ప్రాంతంలో శరణార్థిగా ఉంటున్నారు. అయితే రష్యా అధికారులు మాత్రం ఆయనపై ఆంక్షలు విధించినట్లు వార్తలు వచ్చాయి. ఆయన ఆస్తులను స్తంభింపచేసి మాస్కో వదిలివెళ్లవద్దని కూడా ఆంక్షలున్నట్లు వినవస్తోంది. ఈ ఆంక్షలతో విసిగిపోయిన అసద్‌భార్య విడాకులు కోరుతున్నట్లుకూడా ప్రచారంలోకి వచ్చింది. ఇందుకోసం ఆమె కోర్టులో దరఖాస్తుచేసారని వార్తలొచ్చినా వాటిని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ఖండించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ఉద్యమాల శిఖరం ఉద్దరాజు రామం

## - సామాన్యుడి గొంతుకే రామం - పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**ప్రభాతవార్త నరసాపురం :**
గ్రామీణ ప్రాంతం నుండి ఉద్యమ కారునిగా ఎదిగిన ఉద్దరాజు రామం ఉద్యమ శిఖరంలాంటి వారని పలువురు వక్తలు కొనియాడారు... ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సి.పి.ఎం.నేత ఉద్దరాజు రామం జీవిత విశేషాలతో కూడిన పుస్తకాన్ని గురువారం నాడు సి.పి.ఎం.పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ఆవిష్కరించారు.. నరసాపురంలోని అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం లో గురువారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమానికి సి.పి.ఎం.జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఉద్దరాజు రామం గొప్ప నిష్కలంక దేశభక్తుడని అన్నారు.. అత్యంత సామాన్య జీవితాన్ని గడిపిన తొలి తరం కమ్యూనిస్టు రామం అని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారన్నారు..దేశ స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలను ఆయన భరించారన్నారు.అనేక సంవత్సరాలు జైలులో నిర్భందించినా ఆయన పట్టుదలతో ఉద్యమాన్ని కొనసాగించారన్నారు.. రైతుల్ని, సామాన్య ప్రజానీకాన్ని అనేక పోరాటాల వైపు నడిపించారన్నారు. సుందరయ్య గారితో కలిసి ఉద్దరాజు రామం కుల వివక్షకు వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేసారన్నారు...పలు సంఘ సంస్కరణ కార్యక్రమాలు చేపట్టిన రామం అందరికీ ఆదర్శప్రాయుడయ్యారన్నారు...అయితే ప్రస్తుతం మత వివక్ష దేశంలో పెరుగుతోందని.. మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అలాగే భాషా ప్రయుక్త రాష్ట్రాలను విభజిస్తూ ప్రజలను వేరు చేస్తున్నారని తెలిపారు. ఈ పోకడలకు వ్యతిరేకంగా పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు...సి.పి.ఎం పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఏ.బేబీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం సోషలిస్టులు,కమ్యూనిస్టులు, ఇతర అనేక శక్తులు పోరాటం జరిపాయని ఆ పోరాటం లో వీరోచితంగా పాల్గొన్న నాయకుడు ఉద్దరాజు రామం అని అన్నారు. 1957 నుండి 1962వరకూ పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన రామం చాలా చురుకైన పాత్ర పోషించారన్నారు..అటువంటి



మాట్లాడుతున్నసిపిఎం పాలిటబ్యూరో సభ్యులు ఎం ఏ బేబీ, బీవీ రాఘవులు

చారిత్రక సమయంలో కేరళ రాష్ట్రంలో ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వాన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేసారు.. అయితే ఆ ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య విరుద్ధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిందన్నారు.ఆ సమయంలో ఉద్దరాజు



రామం పార్లమెంట్ లో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా నిలదీశారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఆర్.ఎస్. ఎస్. మరియు మతోన్మాద ఫాసిస్టు శక్తులు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న దేశభక్తుల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నాయని తెలిపారు. ఈ శక్తులకు వ్యతిరేకంగా రామం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని విశాల వేదికను ఏర్పాటు చేసి పోరాటం కొనసాగించాలని ఆయన కోరారు... ఇంకా ఈ సభలో సి.పి.ఎం.కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఏ.గఫూర్,రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, కె.రమాదేవి, రామం తనయుడు ఉద్దరాజు బాపిరాజు, డి.వి.ఎస్.వర్మ తదితరులు మాట్లాడారు... తొలుత వక్తలను సి.పి.ఎం.నాయకులు కవురు పెద్దిరాజు వేదికపైకి ఆహ్వానించగా చింతకాయల బాబూరావు వందన సమర్పణ చేసారు.



## విద్యార్థులకు 10వ తరగతి కీలకం :కలెక్టర్ నాగరాణి



**భీమవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త :**
విద్యార్థులకు 10వ తరగతి ఎంతో కీలకమని, చదువుపై ఏకాగ్రతతో మంచి ఫలితాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులతో గూగుల్ మీట్ లో పాల్గొని పరీక్షల ఉత్తీర్ణతపై దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులకు 10వ తరగతి ఉత్తీర్ణత అనేది ఎంతో కీలకమైనదని, తదుపరి తరగతులలో ప్రవేశించి ఉన్నత భవిష్యత్తును పొందాలంటే ఎంతో ముఖ్యమన్నారు. మరి ముఖ్యంగా ఆడపిల్లలు పదో తరగతి ఉత్తీర్ణత కాకపోతే అంతటితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వస్తుందన్నారు. అటువంటి వారి చదువు కొనసాగించుటకు కుటుంబ సభ్యులు ఆదరణ కూడా తగ్గుతుందని ఈవిషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని సూచించారు. సమయం వృధా చేయకుండా పరీక్షల వరకు పట్టుదలతో చదివి ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఎస్ ఏ 2 ఫలితాలు ఆధారంగా విద్యార్థులకు ఏ సబ్జెక్టులలో మార్కులు తగ్గాయో వారికి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక తరగతులను నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో గూగుల్ మీట్ ద్వారా మాట్లాడి వారి ప్రిపరేషన్ పై ఆరా తీశారు.గూగుల్ మీట్ లో డీఈవో ఇ.నారాయణ, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

## తణుకును కాపాడండి -మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

**తణుకు, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):**
దుర్వాసన, దుర్గంధం మధ్య నివాసాల్లో తిండి కూడా తినలేకపోతున్నామని, కంటి నిండా నిద్రలేదని మా ప్రాంతంలో పశు వధ కర్మాగారం మూసివేయాలంటూ తేతలి గ్రామ ప్రజలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకుటు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం తణుకు మండలం తేతలిలో పశువధ నిర్వహిస్తున్న లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కర్మాగారం ముందు తేతలి గ్రామస్థులతోపాటు, గోసేవా సమితి సభ్యులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్షకు హాజరైన కారుమూరి వారికి తన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా కారుమూరి మాట్లాడుతూ రక్తపాతానికి తణుకు నియోజకవర్గంలో చోటే ఉండకూడదనే ఉద్దేశ్యంతో తాను బాధితులకు పూర్తి అండగా నిలబడతానని, పశు వధ కర్మాగారం నుంచి వారికి విముక్తి కలిగించే వరకు తాను కూడా గ్రామస్థుల పక్షాన నిలబడతానని వారికి హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ కర్మాగారం తెరచుకోగానే ఉన్నతాధికారులతో మాట్లాడి ఒక్క పశువు తల కూడా తెగకుండా నిలిపివేశానని ఆ అధికారం, అవకాశం నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఉంటుందన్నారు. అయితే ఇంత దారుణంగా అక్రమంగా పశు వధ నిర్వహిస్తున్నప్పటికీ తణుకు ఎమ్మెల్యే ఇంతవరకు మాట్లాడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. భవిష్యత్తులో అఖిలపక్షం తరపున అన్ని పార్టీలతో కలిసి తణుకులో శాంతి ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు.

**తణుకుకే అరిష్టం...**
తణుకు గడ్డపై ఇంతటి రక్తపాతం జరగడం తణుకుకే అరిష్టమని,



పశు వధ నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా తాగే నీరు, పీల్చే గాలి కూడా కలుషితం అవుతుందని అన్నారు. కర్మాగారం సామర్థ్యం మేరకు రోజుకు 400 పశువులను వధిస్తే తణుకు ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. తణుకు నియోజకవర్గ వాసులంతా పిల్లాపాపలతో సుభిక్షంగా ఉండాలంటే ఈ రక్తపాతాన్ని అడ్డుకోవాల్సిందేనని అన్నారు. ఈ సందర్భంగా బాధితులు తాము పడుతున్న ఇబ్బందులను కారుమూరికి విన్నవించుకున్నారు. ఈ పశు వధ కర్మాగారం వెనుక ఎవరు ఉన్నారో ఏం చేస్తున్నారో తమకు తెలుసని వారిని నమ్మి మోసపోయామని వాపోయారు. తేతలి గ్రామ మాజీ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, కోట స్వామీజీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమంలో గోసేవా సమితి సభ్యులు కొండ్రెడ్డి శ్రీనివాస్, జల్లూరి జగదీష్, కాకిలేటి రాజేంద్రప్రసాద్, గోసేవా సమితి సభ్యులు, తేతలి గ్రామస్థులు, జట్టు హమాలీలు పాల్గొన్నారు.

## ఏలూరు లో రంగా కార్నర్ వద్ద ఫ్లాష్ ఆధ్వర్యంలో బడేటి బుజ్జి కాంశ్య విగ్రహ ఆవిష్కరణ

**ఏలూరు టౌన్,డిసెంబర్ 26,- ప్రభాతవార్త :**
మరణించిన తర్వాత కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే వ్యక్తులే నిజమైన నాయకులవుతారని, అటువంటి కోవకు చెందిన వ్యక్తే, తన సోదరులు, మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని రంగా కార్నర్ వద్ద ఫ్లాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే చంటి మాట్లాడారు. విగ్రహం ఏర్పాటు ఆలోచన తనది ఆవిష్కరణ ఫ్లాష్ సంస్థదని అభినందనలతో ప్రారంభమైన ఆయన ప్రసంగం తీవ్ర భావోద్వేగంతో సాగింది. వారసత్వ రాజకీయాలకు అసలు సిసలైన విలువల్ని జోడించి ఏలూరు నియోజకవర్గంలో విమర్శలకు



అతీతమైన పాలన సాగించిన ఘనత బడేటి కుటుంబానికే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నిబద్ధతతోనే తాను తన అన్న బడేటి బుజ్జి బాటలో నడుస్తున్నానన్నారు. వ్యక్తిగత స్వార్ధానికి అతీతంగా నియోజకవర్గంలో పాలన సాగిస్తున్నానన్నారు. బడేటి కుటుంబం మీద ఉన్న గౌరవమే తన గెలుపునకు కారణమని, అటువంటి అభిమానుల రుణం తీర్చుకుంటానన్నారు. అవినీతి అక్రమాలకు అతీతంగా రాజకీయాలను కొనసాగిస్తున్నానని స్పష్టం చేశారు. అహకారంతో ప్రజల్ని పీడించుకుతిన్న నాయకుల్ని చూసిన ప్రజలు తిరిగి బడేటి కుటుంబ విలువలకే పట్టంకట్టారని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానాన్ని సంపాదించుకున్న మాస్ లీడర్ దివంగత బడేటి బుజ్జి అని కొనియాడారు. ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటుకు కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యులు పార్టీలకు అతీతంగా ఆమోదం తెలిపిన విషయాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు.

## వంగవీటి రంగా,బడేటి బుజ్జి లకు నివాళులర్పించిన కాపుసంక్షేమ సేవాసంఘం

**ఏలూరు టౌన్,డిసెంబర్ 26, ప్రభాత వార్త :**
వంగవీటి మోహన రంగా వర్ధంతి,బడేటి బుజ్జి విగ్రహావిష్కరణ సందర్భంగా విగ్రహాలకు కాపుసంక్షేమ సేవాసంఘం వాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు మాట్లాడుతూ పేదల హృదయాలలో చిరస్థాయిగా నిలచిన వంగవీటి మోహన రంగా వర్ధంతి డిసెంబర్ 26 నే బడేటి బుజ్జీ గారు స్వర్గస్తులవటం ,ఇద్దరు మంచి వ్యక్తుల వర్ధంతి ఒకే రోజున రావటం యాదృచ్ఛికమైన సంఘటన అన్నారు. ఈ కార్యక్ర మంలో కాపుసంక్షేమ సేవాసంఘ నాయకులు మోటేపల్లి చంద్రశేఖర్,వాసా రాజు,నడపన దాన భాస్కర్,మంచెం వెంకటేశ్వర రావు,దండిపాటి జగన్మోహన రావు,గంధం వెంకట రామకృష్ణ, రామిశెట్టి రామచంద్ర రావు,ఘంటా వెంకట్,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్‌టీవీ ఏర్పాటుకు సన్నాహాలు - ఘనంగా సింగంశెట్టి జన్మదినోత్సవ వేడుక


**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :**
ప్రజా సంబంధాలు ఉంటేనే నాయకులుగా మనగలుగుతారని పలువురు వక్తలు పేర్కొన్నారు. పదవితో సబంధం లేకుండా అందరితో స్నేహ సంబంధం కలిగిన ఎస్ఆర్‌టీవీ అధినేత సింగంశెట్టి సత్యనారాయణ (సత్యరాజ్) పుట్టిన రోజు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సాయిబాలాజీ టౌన్ షిప్‌లో జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుశ్శాలువాలతో సత్కరించారు. బొకేలిచ్చి ఉత్సాహంగా ఫొటోలు దిగారు. వారు మాట్లాడుతూ సత్తిరాజు గత రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందారన్నారు. పవిత్రమైన క్రిస్మస్ రోజున పుట్టిన సత్తిరాజు నిస్వార్ధ సేవలందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నూతనంగా ఎస్ఆర్‌టీవీ పేరుతో ఏపీ, తెలంగాణా రాష్ట్రాల్లో టీవీ ఛానల్ ఏర్పాటు చేశారని అభినందనలు తెలిపారు. ఈ ఆకర్యక్రమంలో జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, టుబాకో బోర్డు అధ్యక్షుడు ఘంటసాల గాంధీ, పోలవరం మాజీచైర్మన్ బుద్దాల సత్యనారాయణ, దేవులపల్లి సర్పంచ్ దోరేపల్లి సత్యనారాయణ, ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేవీఎస్.శంకరరావు, జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే.జబీర్, బీసీఎన్ ఛానల్ అధినేత షేక్ బాబ్జీ, అనన్యచిత్ర డైరెక్టర్ బి.ప్రసాదరాజు, అంబికా గ్రూపు సంస్థల చైర్మన్ ఉక్కుర్తి సీతారామ్, శ్రీరామా



రెస్టారెంట్ అధినేత మద్దాల ప్రసాద్, దేవరకొండ దత్తు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి అభిషేకాలు

**ఆగిరిపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
స్థానిక గంగాఅన్నపూర్ణసమేత శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానం లో గల అయ్యప్పస్వామి వారికి పంచామృత ద అభిషేకం లు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచామృతముతో పాటు వివిధ రకాలు పళ్ళ రసములతో అభిషేకములు చేయడం జరిగింది. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రము లతో విశేషాలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం అర్చకులు దేవులపల్లి శ్రీనివాస్ మూర్తి నిర్వహించగా బెజవాడ శ్రీనివాసరావు గురుస్వామి కావూరి శ్రీనివాస్ పల్లగాని వెంకట్ కోటేశ్వరరావు సముద్రాల రవికిరన్ సగ్గుర్తి గోపికృష్ణ ముక్కు మహేష్ తదితర స్వాములు పాల్గొన్నారు ఈ అభిషేకం అనంతరం బొట్ల రవి స్వామి స్వాములు భిక్ష ఏర్పాట్లు చేసినారు.



## ఈనెల 30న అఖిలపక్షాల నిరసన జయప్రదం చేయండి - కె.వి.పి.ఎస్

**పెనుమంట్ర, డిసెంబర్- 26, ప్రభాతవార్త:**
పెనుగొండ మండలం సిద్ధాంతం గ్రామంలో గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కే రత్నరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపాలని వామపక్ష పార్టీలు పిలుపుని ప్రజలందరూ జయప్రదం చేయాలని కోరారు. అంబేద్కర్‌ను అభిమానించే వారందరూ హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల చేసిన అహంకారపురిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని అన్నారు. కేంద్ర మంత్రిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఆయన్ను వెనకేసుకు రావడం దేశానికే తలవంపు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అన్ని తరగతులు, వర్గాల ప్రజానీకం, సామాజిక, ప్రజాసంఘాలు 30వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలకు మద్దతునిచ్చి, పాల్గొనాలని వామపక్షాలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



## నేటి సమాజానికి నిఘా నేత్రాలు ఎంతో అవసరం

### కైకలూరు రూరల్ సీఐ రవికుమార్

**కైకలూరు,డిసెంబర్,26 (ప్రభాతవార్త) :**
నేటి సమాజంలో భద్రతకు సంబంధించి సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో ఎంతో కీలకమని,ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్ తెలిపారు. గురువారం మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమం నందు ఎస్ఐ రామచంద్రరావు ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా ఒక ఏరియాలో ఉంది అంటే 100 మంది పోలీస్ వారి యొక్క నిఘా ఉన్నట్లని,సీసీ కెమెరాల అమరిక మన ఇంటి వైపు కాకుండా వీధి వైపు కవరయ్యేలాగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దాని వలన ఏదైనా కేసు దర్యాప్తులో చాలా ఉపయోగకరమైనటువంటి సమాచారాన్ని సీసీ కెమెరా అందిస్తుందన్నారు.ఆధునిక సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నట్లు సమయం కాని సమయంలో అపరిచితులు మన ఇంటి చుట్టుపక్కల సంచరించిన సమయంలో మనకు మన ఫోనుకు అలారం సౌండ్ ను అంద చేస్తుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే ప్రజలు దాని యొక్క వైఫై కనెక్షన్ ను పోలీస్ స్టేషన్ లకు అనుసంధానం చేస్తే పోలీసు వారి యొక్క పర్యవేక్షణ కూడా ఉంటుందని భరోసాను ఇచ్చారు.ఎంతో ఖర్చు పెడుతూ ఉంటామని అతి తక్కువ రేట్లకు వచ్చేటటు వంటి సీసీ కెమెరాలు పబ్లిక్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కెమెరాల యొక్క విలువ ప్రజల పోగొట్టుకునే వాటికంటే ఎంతో తక్కువ ధరలో అందుబాటులో



ఉంటున్నట్లు అటువంటి వాటిని అమర్చుకోవాలని, ఏదైనా నేరం జరిగిన తర్వాత బాధపడే కంటే నేరాలు జరగకుండా కాపాడుకోవాలంటే సీసీ కెమెరాల యొక్క పర్యవేక్షణ అవసరమని ప్రజలకు సీసీ కెమెరాలు యొక్క ఉపయోగాలను సిఐ వివరించారు.

## వైభవంగా రామాలయ పునః ప్రతిష్ట.

**ముదినేపల్లి. డిసెంబర్ 26( ప్రభాతవార్త).:**
గుడ్లవల్లేరు మండలం విన్నకోట శివారు సుబ్బిచెరువు గ్రామంలో శ్రీ రామాలయం పునః ప్రతిష్ట ఎంతో వైభవగా నిర్వహించారు. ముదినేపల్లికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ అంబుల మనోజ్ కుటుంబ సభ్యులు భక్తి శ్రద్దలతో ఉదయం 11:51 నిమిషానికి ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రాలతో సీత రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారి విగ్రహాలను పునః ప్రతిష్టించి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదలు అందించారు . వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించారు. అనంతరం గొప్ప అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి, డాక్టర్ అంబుల మనోజ్, అంబుల సాయిబాబు , అంబుల అనుపమ గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాలు, కార్మికులు అభ్యున్నతి కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వంగవీటి

**పాలకొల్లు: డిసెంబర్- 26, ప్రభాతవార్త:**
బడుగు బలహీన వర్గాలు, కార్మికులు అభ్యున్నతి కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు . రంగా 36 వ వర్ధంతి సందర్భంగా స్థానిక మారుతి థియేటరు సెంటర్లో ఉన్న రంగా విగ్రహానికి గురువారం పూలమాల వేసి మంత్రి రామానాయుడు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాను ఒక కుల నాయకుడిగా పరిగణించడం సమంజసం కాదన్నారు.ఆ రోజుల్లో బలహీన వర్గాలకుకార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ఆమరణ దీక్ష చేస్తూ ఆయన హత్యకు గురయ్యారన్నారు.తన జీవితకాలంలో కార్మికులు అభ్యున్నతి కోసంపాటుపడిన వ్యక్తి రంగా అని మంత్రి కొనియాడారు.సాహసమే ఊపిరిగా పోరాటమే శ్వాసగా నిరంతరం పాటుపడిన గొప్ప ప్రజానాయకుడని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటరత్నం మాట్లాడుతూ రాజ్యాధికారం దక్కని జాతి మనుగడ కోల్పోతుందని చెప్పిన డాక్టరు బి ఆర్ అంబేద్కర్ మాటలను గుర్తు చేసుకుంటూ కాపు కులస్థులంతా ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు ,రంగా యూత్ అధ్యక్షులు మండెల రజనీ, చాంబరు అధ్యక్షులు కె.వి.ఆర్. నరసింహారావు, పెనుమాక రామ్మోహన్, చెవాకుల సూర్యనరేష్, కొమ్ముల మురళి,వైఎస్ఆర్సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, అడబాల వెంకటరమణ,చేగొండి సూర్యప్రకాష్,నడపన గోవింద రాజులు నాయుడు, జనసేన నాయకులు బోనం చినబాబు, తులా రామలింగయ్య, సిడగం సురేంద్ర,మైగాపుల పద్మజ, గుండుమోగుల వీరాస్వామి, బల్లెం ప్రశాంత్,అర్జి సాయి పుర



ప్రముఖులు, ఇనుకొండ శేషాద్రి,రావి శివ, కుంపట్ల రాజా,జీవి, మండేల జీజీ ,బోనం మునసబు, మండేల పెద్ద, రాయి సూరిబాబు,కానూరిజిబాబు, కొమ్ములదినేష్, యాళ్ల రవీంద్రనాథ్, సుంకర గణేష్ ,చినిమిల్లి గణపతి , చెన్ను విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను గౌరవించడం మన సాంప్రదాయం

**కైకలూరు డిసెంబర్ 26 (ప్రభాతవార్త ) :**
నేటి సమాజంలో ఆడపిల్లలను గౌరవించడం మన సాంప్రదాయమని కైకలూరు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సురేంద్ర తెలిపారు. గురువారం మండలంలోని ఆటపాక శ్రీ చైతన్య స్కూల్ నందు భేటీ సమన్-రెస్పెక్ట్ ద గర్ల్స్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా 400 మంది విద్యార్థులతో ప్ల కార్డ్స్ నినాదాలతో ర్యాలీ చేశారు. ప్రిన్సిపాల్ సురేంద్ర మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించడం మన సాంప్రదాయమని వాళ్ల కి ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇవ్వవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏసియన్ ఎస్ పార్ధసారధి,ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్ ,ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్



వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో పి దానయ్య ,ప్రైమరీ ఇంచార్జ్ కే స్వర్ణలత, పాఠశాల డీన్ పి నరేష్ కుమార్ , పాఠశాల సి ఇన్చార్జి ఏసుబాబు , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతృభూమి కోసం కృషి చేసిన మహనీయుడు వాజ్ పాయ్.

**ఆగిరిపల్లి %శ్రీ%డిసెంబర్ 25 ప్రభాతవార్త. :** స్థానిక మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు కొవ్వలి బాబురావు అధ్యక్షతన జరిగిన, దావాజీ ప్రధానమంత్రి,భారతరత్న స్వర్గీయ శ్రీ అటల్? బిహారి వాజ్?పేయి గారి శత జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ మాతృభూమి స్వేచ్ఛ కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి,ఆయన అసాధారణ మాటతీరు దేశ భక్తుల గుండెల్లో ఉత్సహన్ని ఉరుకులెత్తించగలదని,అలాగే ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టించగలదని,అద్భుతమైన వాక్చాతుర్యం గల గొప్ప రాజనీతిజ్ఞుడని అటల్ జీ అమర పద%శీ%లో "ఛోటే మన్ సే కోయ్ బడా నహీం హెూతా.. టూటే మాన్ సే కొయ్ ఖాడ నహీం హెూతా"(సంకుచిత మనస్సుతో ఎవ్వరు గొప్పవారు కాలేరు..విరిగిన మనస్సుతో ఎవ్వర్శు పెద్దగా నిలబడలేరు)అనే పదం చిరకాలం నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి



నాయకులు నూజివీడు నియోజకవర్గ టీడీపీ బిసి సెల్ ఆరేపల్లి శ్రీనివాసరావు ,ఆగిరిపల్లి టిడిపి టౌన్ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు , బిజెపి మండల ఉపాధ్యక్షులు జలసూత్రం శేషగిరిరావు ,రెడ్డి రామారావు ,ఆగిరిపల్లి 12 వార్డు మెంబర్ పరసా రాంబాబు ,చిట్టూరి వెంగళరావు,తోట వెంకట రాంబాబు ,జె. శంకర్రావు,మైనార్టి షెర్చ షేక్ షలీంబాషా తదితరులు పాల్గొన్నారు.

## పారిజాత గిరి హుండీ ఆదాయం లెక్కింపు



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామ ఇవారి దేవస్థానం హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఏలూరు ఇన్‌స్పెక్టర్ వి.సురేష్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. 90 రోజులకు గాను రూ.9,54,726లు హుండీల ద్వారా ఆదాయం వచ్చినట్లు ఈవో మానికల రాంబాబు వివరించారు. ఈ హుండీ లెక్కింపులో ఏలూరు, విజయవాడ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వారు, కామయ్యపాలెం, పుట్లగట్లగూడెం సేవా సంఘం వారు, ఇండియన్ బ్యాంకు అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు దండు ధనరాజు పాల్గొన్నారని ఈవో రాంబాబు తెలిపారు.

## శ్రీచైతన్య స్కూలులో భేటీ సమాన్ కార్యక్రమం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం శ్రీచైతన్య స్కూలులో గురువారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా భేటీ సమాన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జంగారెడ్డిగూడెం నిర్మల ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.గిరిజ విచ్చేశారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థినులకు ఆరోగ్య భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శుభ్రత, సమాజం ప ట్ల వారి బాధ్యతను వివరించారు. శ్రీచైతన్య స్కూలు యాజమాన్యం ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ గిరిజను సన్మానించారు. ఏవో కోనా శ్రీనివాస్, డీన్ రామ్మోహన్,ప్రైమరీ ఇన్‌ఛార్జ్ రజని రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జిల్లాలో పల్లె పండుగలో 983 సీసీ రోడ్ల నినర్మాణం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మొదటి విడతగా 983 సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.92.02 కోట్లు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ కే.వెట్రి సెల్వి తెలిపారు. గురువారం చింతలపూడి నియోజకవర్గంలో రూ.2.60కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లుకు ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు నెలాఖరు నాటికి రహదారులు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రెండో విడతలో డ్రెయినేజీలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు సమస్యల లేకుండా పల్లె పండుగ కార్యక్రమం ద్వారా రోడ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టిందన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు 2047వ సంవత్సరానికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా



తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. అనంతరం పొలసిగూడెంలో రూ.70లక్షలు, ఎర్రగుంటపల్లిలో రూ.30లక్షలు, సీతానగరంలో రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, పీఆర్ ఎస్‌ఈ రమణమూర్తి, డ్వామా పీడీ సుబ్బారావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ త్రినాథబాబు, తహశీల్దార్ జోసఫ్, ఎంపీడీవోలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆసన్నగూడెం పోలసి గూడెం. గ్రామాలలోసీసీ రోడ్లు ప్రారంభోత్సవం



. లింగపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త ....ఆసన్నగూడెం గ్రామంలో రూ. 60 లక్షల రూపాయలతో, పోలసీగూడెం గ్రామంలో రూ. 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి తో పాటు చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ రాజ్.కూటమి నాయకులు బొల్లినేని శ్రీనివాసరావు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గరిమళ్ల చలపతి రావు. ఎర్ర శ్రీను. తహసిల్దార్ నజీముల్లాషా. ఎంపీడీవో శ్రీదేవి. పి ఆర్ ఏ ఈ జగన్నాథం. ఈ ఓ ఆర్ డి రత్న కుమార్.ఏపీఓ. వరలక్ష్మి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టి సి హెచ్ ఆర్ పాలెం లో రెవెన్యూ సదస్సు.



లింగపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త : లింగపాలెం మండలం లో.టి సి హెచ్ ఆర్ పాలెం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.డిప్యూటీ తాసిల్దార్ మరియు సూపర్నెంట్ ప్రసాద్ పాల్గొన్నారు డిటి ప్రసాద్ రిసర్వ్ టీటీ నాగబాబు చేతుల మీదగా కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో రైతులకు సమస్యలు పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కు టమి నాయకులు. చల్లగుళ్ల సత్యనారాయణ చౌదరి. వీఆర్వోలు రైతులు తాహిసిల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### జడ్పిటిసి చెలికాని అనూష



పోలవరం(చాట్రాయి)డిసెంబర్ 26, ప్రభాత వార్త : స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చాట్రాయి జడ్పిటిసి చెలికాని అనూష అన్నారు. చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో సత్య సాయి సేవ ట్రస్టు మరియు నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలకు సేవలు అందించాలని లక్ష్యంతోనే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కళ్ళు పై పేదలు శ్రద్ధ చూపరని అందువల్ల గ్రామాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తే కంటి జబ్బులు బయటపడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు,

## నేడు జంగారెడ్డిగూడెంలో కళ్యాణమస్తు ట్రస్ట్ ప్రారంభం

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఆర్యవైశ్య పేద నూతన వధూవరులకు కావలసిన మంగళద్రవ్యాలు అందించేందుకు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ సన్నిధిలో కంచర్ల అచ్చయ్య, వెంకటమ్మ కళ్యాణమస్తు ట్రస్ట్‌ను శుక్రవారం ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు అద్దంకి రఘురామ్ తెలిపారు. ఆర్యవైశ్య నూతన వధూవరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## మోహన రంగాకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా పరిషత్ ప్రాంగనంలో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా, మాజీ ఎమ్మెల్యే బడేటి రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఆయన నివాళులర్పించారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ నేడు వైకాపా భారీ ర్యాలీ

పెనుమంట్ర, డిసెంబర్–26, ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఆచంట మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు నేడు ఉదయం10:00 గం. నుండి శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో తూర్పుపాలెం వైస్సార్సీపీ కార్యాలయం నుంచి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం జరుగును. ఇందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను సమాయత్తం చేస్తోంది. డిసెంబర్ 27న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలియజేసేందుకు ప్రజలు కూడా సిద్ధం అవుతున్నారని తుర్పపాలెం క్యాంప్ కార్యాలయం తెలిపింది. తూర్పుపాలెం వైస్సార్సీపీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ గా తరలి వెళ్లి నియోజకవర్గ కేంద్రమైన ఆచంట లోని సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున ఆచంట నియోజకవర్గం వైస్సార్సీపీ కి చెందిన వివిధ హెూదాలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు,

## నారుమళ్లకు విత్తన శుద్ధి అవసరం

అత్తిలి – డిసెంబర్ 26 ( ప్రభాత వార్త ):నారుమళ్లకు తప్పనిసరిగా విత్తన శుద్ధి చెయ్యాలని అత్తిలి వ్యవసాయాధికారి టి .కె . రాజేష్ సూచించారు విత్తనాలు నాటటానికి 20 నుండి 25 కిలోలు వెదజల్లే పద్ధతిలో 12 నుండి 15 కిలోలు వాడాలని , గొర్రు తో నాటే పద్ధతిలో 25 నుండి 30 కిలోలు వాడాలని , శ్రీ వరి సాగులో ఐతే 2 కిలోలు , యాంత్రిక పద్ధతిలో 12 నుండి 15 కిలోలు వాడాలని సూచించారు .నారుమడిని 10–12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టడానికి,తీయటానికి వీలుగా కాలువలను ఏర్పాటు చేయాలి. 5 సెంట్ల నారుమడికి 2 కిలోల నత్రజని, 1 కిలో భాస్వరం , 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాల న్నారు. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రబీ కాలంలో భాస్వరంను రెట్టింపు వేయాల ని సూచించారు. శిలీంద్రనాశనితో శుద్ధి చేసి మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాల న్నారు. విత్తిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రా చొప్పున వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ. లేక క్లోరిపైరిఫాస్ 2.0 మి. లీ. లీటర్ నీటికి కలిపి విత్తిన 10 రోజులకు 17 రోజులకు పిచికారీ చేయాల ని సూచించారు. మండె కట్టిన తర్వాత ముక్కు పగిలిన విత్తనాలను నారుమడిలో సమానముగా పలుచటి నీటి పొర ఉంచి విత్తుకోవాల ని,మరుసటి రోజు నారు మడిలో నీటిని మొత్తము తీసివేయాల ని తెలిపారు.

## సంక్రాంతి సంబరాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో పండుగలు ముఖ్య భూమిక అని, ఆ పండుగల్లో సంక్రాంతి అతి ప్రదనమైనదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సంక్రాంతి సంబరాల పోస్టర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. సంక్రాంతి, దసరా, ఉగాది దీపావళి పండుగలను గత 36 ఏళ్లుగా వారోత్సవాలుగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 11 వ తేదీ వరకు వివిధ పాఠశాల కళాశాలలో అన్ని వర్గాల వారితో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని, గంగిరెడ్లు, డప్పుల వాయిద్యాలు, రంగవల్లులు, గోబిళ్ళ పేరంటాలు బోగి పండగ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, అరసవల్లి



సుబ్రమణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## ఆక్వాకల్చర్ ఉత్పత్తులు లాంచ్ చేసే కార్యక్రమం

**కాళ్ళ డిసెంబర్ 26(ప్రభాతవార్త) :** పంటల దిగుబడి పెంచడానికి సేంద్రీయ పద్ధతుల్లో వివిధ రకాల మందులను స్వరూప్ ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీస్ 1993 సంవత్సరం నుంచి తయారు చేస్తుందని రైతు కార్యాచరణ సమితి నాయకులు పాతపాటి మురళి రాజు అన్నారు. మండలంలోని పెదఅమిరంలోసమీర్ రాజన్ పాత్రేచే సేంద్రీయ పద్ధతుల్లో ఆక్వాకల్చర్ ఉత్పత్తులు లాంచ్ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్ పాత్రే మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాసిక్ కేంద్రంగా స్థాపించబడింది. మొదట ద్రాక్ష సాగుకు కెమికల్స్, ఎసెన్షియల్ హార్మోన్స్ ను తయారుచేసి రైతులకి అందుబాటులో తీసుకువచ్చామన్నార అన్ని పంటలకి సంబంధించి వాటి దిగుబడి పెంచడానికి సేంద్రీయ పద్ధతుల్లో వివిధ రకాల మందులను తయారుచేసి 30 సంవత్సరాలుగా పూర్తిగా సేంద్రీయ పద్ధతుల్లో 50 కన్నా ఎక్కువ రకాల మందులను మా సొంత తయారీ యూనిట్లో తయారు చేయడం జరిగిందన్నారు. మా 25 ఉత్పత్తులకు 100% రసాయనాలు లేని ఆర్గానిక్ ప్రొడక్ట్స్ గా నూకా సర్టిఫికెట్ పొందడం జరిగిందన్నారు. భారత దేశంలోని అన్ని రాష్ట్రాల తో పాటు ఏషియా, అమెరికా, ఆఫ్రికన్ దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నామన్నారు.



సేంద్రియ పద్ధతుల్లో ఆక్వా రంగానికి మంచి మంచి ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా చేసుకొని ఈ ఆక్వా రంగలోనికి వస్తున్నట్లుగా వివరించారు. సౌత్ బిజినెస్ హెడ్ వై. రఘు కుమార్ కంపెనీ ఆగ్రో ప్రొడక్ట్స్ గురించి, కంపెనీ వివరాలను, ల్యాబ్ ఫెసిలిటీస్ను, మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు గురించి ఎక్సపోర్ట్స్ గురించి వివరించారు. అసిస్టెంట్ డెవలప్మెంట్ మేనేజర్, ఝాన్సి లక్ష్మి భాయి ఆక్వా ప్రొడక్ట్స్ గురించి వాటి ఉపయోగాలు వివరించారు. ప్రసాద్ గారు,భగవాన్ ట్రేడర్స్, వెంకట రామ రాజు, రవీంద్ర రమేష్ ,మురళి రాజు, సూర్యనారాయణ, రమణ, కోనాజోసెఫ్, కె. ఎస్.ఆర్. ఆక్వా నీడ్స శ్రీ లక్ష్మి శ్రీనివాస ఆక్వా ట్రేడర్స్, శ్రీనివాస్ రాజులచే ప్రారంభించబడింది

## ఘనంగా ప్రారంభమైన మెగా క్రీడా సంబరాలు



జీలుగుమిల్లి, డిసెంబర్–26, ప్రభాతవార్త: మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో జనవరి 8వ తేదీన జరగనున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన్మదినం సందర్భంగా నియోజకవర్గస్థాయి క్రీడా సంబరాలు గురువారం ఎమ్మెల్యే బాలరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత కోడి పందాలు పేకాట ఇలాంటి జూద క్రీడల వైపు మరలకుండా ఈ క్రీడా సంబరాలు దోహదపడతాయన్నారు.

## కృష్ణ మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం



చాట్రాయి, డిసెంబర్ 26, ప్రభాతవార్త చాట్రాయి మండలం చీపురుగూడెం సంఘము నందు కృష్ణా మిల్క్ యూనియన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరం జిల్లా పాలకవర్గ సభ్యులు మరియు సంఘ అధ్యక్షులు బొట్టు రామచంద్ర రావు లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిరువూరు క్లస్టర్ మేనేజర్ టి. సాంబశివ మూర్తి పాల్గొని మాట్లాడు తూ పాడిరైతులు పశు పోషణ లో తీసుకోనవలసిన జాగ్రత్తలు, అలాగే తిరగబోళ్లుచున్న గేదలు విషయంలో తీసుకొన వలసిన చర్యలు గురించి, మినరల్ మిక్సర్ వాడకం వలన ఉపయోగాలు గురించి వివరంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మన యూనియన్ డాక్టర్ మనోజ్ మరియు సిబ్బంది రూట్ సూపర్వైజర్ బి నరసింహారావు, వేతన కార్యదర్శి పి.రాంబాబు, పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
రికవరీ సెక్షన్, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు,
చిన్నమీరాం, భీమవరం ☎ 83310 19868

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేదీ: 20.01.2025, ఉ.10.30 గం.ల నుండి మ.11.30 గం.ల వరకు

కెనరా బ్యాంక్, ఏలూరు ఎస్.ఎ.ఆ. బ్రాంచ్ (13620), ఫోన్: 9440905113

1. రిజర్వు ధర: రూ. 29,70,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,97,000/-

కెనరా బ్యాంక్, చాట్రాయి, (1330), ఫోన్: 8331016651

2. రిజర్వు ధర: రూ. 14,20,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,42,000/-

3. రిజర్వు ధర: రూ. 8,25,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 82,500/-

4. రిజర్వు ధర: రూ. 15,60,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,56,000/-

5. రిజర్వు ధర: రూ. 25,15,400/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,51,540/-

www.canarabank.com ... (baanknet), ... https://www.baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 23.12.2024, ప్రదేశం: భీమవరం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## రైలు నుంచి జారిపడి మృతి చెందిన వ్యక్తి ఆచూకీ లభ్యం



తణుకు, డిసెంబర్ 26 (ప్రభాత వార్త): ఇరగవరం మండలం రేలంగి రైల్వే గేటు సమీపంలో ఇటీవల రైలు నుంచి జారి పడి మృతి చెందిన ఘటనలో మృతుడి ఆచూకీ లభ్యమైనట్లు తణుకు రైల్వే పోలీసులు తెలిపారు. అత్తిలి మండలం గుమ్మంపాడు గ్రామానికి చెందిన గుండే రాజశేఖర్ అనే చిన్నా (34)గా గుర్తించినట్లు చెప్పారు. ఈనెల 22 రాత్రి ఇంటి నుంచి బయటికి వెళ్లిన రాజశేఖర్ తిరిగి రాలేదు. అయితే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే రైలు నుంచి జారి పడి మృతి చెందినట్లుగా రైల్వే పోలీసులు భావిస్తున్నారు. తొలుత గుర్తు తెలియని వ్యక్తిగా భావించిన పోలీసులు మృతదేహాన్ని తణుకు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యులు నిర్ధారించడంతో పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. భీమవరం రైల్వే ఎస్సై పిటివి రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్ రంగా వర్ధంతి



భీమవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త :వంగవీటి మోహన రంగా వర్ధంతి భీమవరం పట్టణం లో అతిరధ మహారధులు మధ్య ఘనంగా జరిగింది.జోహార్ వంగవీటి మోహన రంగా అంటూ అభిమానులు పెద్దగా నినాదాలుచేశారు. పలు కూడళ్ళలోవంగవీటి మోహనరాంగా విగ్రహాలు వద్ద వర్ధంతి సభలు నిర్వహించి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భీమవరం ఎమ్మెల్యే పి ఎ సి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జనసేన రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమల రావు, క్షత్రియ పరిషత్ చైర్మన్ కనకరాజు సూరి, సూర్యమిత్ర చైర్మన్ ఇర్రింకి సూర్యారావు, చల్లారము కాపుసంఘ నాయకులుపాల్గొన్నారు.


## బాలోత్సవంలో బాలబాలికలు పాల్గొనండి .. డీఈవో నారాయణ పిలుపు



భీమవరం డిసెంబర్ 26 ప్రభాతవార్త : ఈనెల 28,29 తేదీల్లో నిర్వహిస్తున్న బాలోత్సవం –2024 కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని డీఈవో నారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కలక్టరేట్ లోని డీఈవో కార్యాలయంలో బాలోత్సవం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను నైపుణ్యతను వెలికితీయడానికి ఈ బాలోత్సవంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బాలోత్సవ కమిటీ చీఫ్ ఏడ్వజర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరం డిఎన్నార్ విద్యాసంస్థ లోని ఎస్ సి హెచ్ బిఎఆర్ఎం హైస్కూల్లో రెండురోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కుమార్ స్వామి రాజు, కెవి కృష్ణారావు, చిన్నయ్య పాల్గొన్నారు

# ఇదొక సినీ చరిత్ర నవల: 'మన సినిమా- ఫస్ట్ రీల్'!

ఒక రచయిత పీహెడ్‌డీ గ్రంథం రాస్తే ఎలా ఉంటుందో..మన సినిమా ఫస్ట్ రీల్ పుస్తకం అలా ఉంది. నా దృష్టిలో జయదేవ కాలమిస్ట్, జర్నలిస్ట్ మాత్రం కాదు. అంతకు మించిన వాడు. కచ్చితంగా రచయితకు ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నవాడు. ఒక విషయాన్ని చాలా ఆథెంటిక్‌గా చెప్పగలడు. ఫస్ట్ రీల్‌లో తెలుగు టాకీ తాలూకా కథ చెప్పాడు. ఇదొక నవల లాంటి పుస్తకం. సినిమా మీద ప్రేమ ఉన్న వ్యక్తి పుస్తకం రాస్తే ఎంత ప్రామాణికంగా ఉంటుందో ప్రూవ్ చేశాడు. జయదేవ సినిమా రచయిత అయ్యేలోపు మరిన్ని పుస్తకాలు రాయాలని కోరుకుంటున్నాను అని ప్రముఖ దర్శకుడు రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. తొలి పూర్తి తెలుగు టాకీ భక్త ప్రహ్లాద సరైన విడుదల తేదీని తన పరిశోధనలో వెలికి తీసిన ప్రముఖ జర్నలిస్టు రచయిత, ఉత్తమ సినీ విమర్శకుని గా నంది పురస్కార గ్రహీత డాక్టర్ రెంటాల జయదేవ పాతికేళ్ల సినీ పరిశోధనకు అక్షర రూపం మనసినిమా..ఫస్ట్ రీల్. దక్షిణ భారత సినిమా చరిత్రను సమగ్రంగా పాఠకులకు అంది స్తున్న గ్రంథం ఇది. ఎమెస్కో పబ్లికేషన్స్ ప్రచు రించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరా బాద్ బుక్ ఫెయిర్‌లోని బోయి విజయ భారతి వేదికపై జరిగింది. ప్రముఖ దర్శకులు త్రివిక్రమ్ గారు పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్యకు, మలి ప్రతిని సభాధ్యక్షత వహించిన ఎమెస్కో విజయ్ కుమార్‌కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, జయదేవకు జర్నలిజంలో పాఠాలు చెప్పిన గురువు ఆచార్య డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ కవి విమర్శకులు అఫ్సర్, రచయిత్రికల్పనా రెంటాల, దర్శకులు దశరథ్, సీనియర్ జర్నలిస్ట్ ఇందిరా పరిమి తదితరులు పాల్గొన్నారు. త్రివిక్రమ్ చేతుల మీదుగా మన సినిమా..ఫస్ట్ రీల్ పుస్తకం అందుకున్నారు. పుస్తకావిష్కరణ తర్వాత త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను సినిమాలకు రాస్తూ, దర్శకుడిని అయ్యే సన్నాహాల్లో ఉన్న రోజుల్లో మద్రాసులో రెంటాల జయదేవ పరిచయం అయ్యారు. ఆ టైంలో ఆయన ఖఇండియా టుడేఖ మ్యాగజైన్‌లో పని చేసేవారు. అందులో ఆయన రాసే ప్రత్యేక సినిమా వ్యాసాలు, సమీక్షలు, ముఖ చిత్ర కథనాలు, కాలమ్స్ చూసి ఇతను



ఎవరో బాగా రాస్తున్నారు అని ఇష్టం ఉండేది. కలిశాక మా మధ్య స్నేహం మొదలైంది. ఇన్నేళ్లుగా కొనసాగుతూ ఉంది. మా స్నేహానికి అతని సాహిత్యం గానీ, నా సినిమాలు గానీ అడ్డుకాలేదు. జయదేవ రాసిన మన సినిమా..ఫస్ట్ రీల్‌లో ఇప్పటికి 200 పేజీలు చదివా. కృష్ణ కౌండిన్య, మామిడాల హరికృష్ణ మొత్తం చదివారని తెలిసి భయపడ్డా. ఇప్పుడు నేను పుస్తకంలో వివరాల జోలికి వెళ్లడం లేదు. ఎందుకంటే, నేను పోటీగా ఉండే ఏరియాలోకి ఎంటర్ అవ్వను. పోటీ లేని ఇంకో ఏరియాలోకి ఎంటర్ అవుతా (నవ్వుతూ...).

# 'అనగనగా ఒక రాజు' ప్రీ వెడ్డింగ్ టీజర్

యువ సంచలనం నవీన్ పొలిశెట్టి మూడు వరుస ఘన విజయాలతో తెలుగు నాట ఎంతో పేరు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అన్ని వర్గాల ప్రేక్షకుల మనసు గెలిచిన కథానాయకుడిగా నిలి చారు. ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉన్న యంగ్ స్టార్‌లలో నవీన్ ఒకరు. అయితే తీవ్ర గాయాల కారణంగా ఆయన సంవత్సరం పాటు నటనకు దూరమయ్యారు. ఇప్పుడు పూర్తిగా కోలుకొని, తన నూతన చిత్రం అనగనగా ఒక రాజుతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి



సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. నవీన్ పొలిశెట్టి పుట్టిన రోజు సందర్భంగా ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ను నిర్మాతలు ఆవిష్కరించారు. నవీన్ పొలిశెట్టి మాదిరిగానే ఈ వీడియో ఎంతో ప్రత్యేకంగా మరియు పూర్తి వినోదాత్మకంగా ఉంది. ప్రీ వెడ్డింగ్ వీడియోలో నవీన్ పొలిశెట్టి పోషించిన రాజు పాత్ర తన వివాహానికి సిద్ధమవుతున్నట్లు చూపించారు. రాజుగారి పెళ్ళి అంటే ఎలా ఉండాలి?అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది. ఇక అనంత్ అంబానీ వివాహానికి హాజరైన హాలీవుడ్ ప్రముఖుల ఫోన్ నెంబర్ల కోసం, నవీన్ ఏకంగా ముఖేష్ అంబానీకి ఫోన్ చేసి మాట్లాడినట్లు చూపించడం కడుపు బ్బా నవ్వించింది. అలాగే ప్రీ వెడ్డింగ్ ఫోటోషూట్ సమయంలో వధువుగా మోస్ట్ హ్యాపెనింగ్ నటి మీనాక్షిచౌదరి కనిపించారు. ఈ ఫోటోషూట్ సమయంలో కూడా నవీన్ పోషించిన రాజు పాత్ర నవ్వులు పంచింది. రాజుగా నవీన్ పొలిశెట్టి మార్క్ హాస్యం, అద్భుతమైన విజువల్స్, సంగీతం ఈ ప్రీ వెడ్డింగ్ వీడియో టీజర్‌ని బ్లాక్ బస్టర్‌గా మలిచాయి. ముఖ్యంగా నవీన్ కామెడీ టైమింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఫిబ్రవరి 28న 'శబ్దం'



వైశాలితో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండో సారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్‌శబ్దం కోసం చేతులు కలిపారు. 7బి ఫిల్మ్స్ శివ, ఆల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్ బానుప్రియ శివ సహనిర్మాత. ఇప్ప టికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ శబ్దం రిలీజ్‌డేట్‌ని అనౌన్స్‌చేశారు. ఫిబ్రవరి 28, 2025న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్ హీరో ఆది పినిశెట్టి ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ఈ చిత్రాన్ని ముంబయి, మున్నార్, చెన్నైలోని అనేక ప్రదేశాలలో చిత్రీకరిం చారు. కేవలం ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసమే 2 కోట్ల రూపాయల బడ్జెట్‌తో 120 ఏళ్ల నాటి లైబ్రరీ సెట్‌ను నిర్మించారు. సంగీత దర్శకుడు థమన్ సినిమాకోసం ప్రత్యేకమైన సౌండ్ ఎఫెక్ట్స్, ఆర్‌ఆర్ చేయడానికి హంగేరీకి వెళ్లాలని ప్లాన్‌చేస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లే, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్ కీలక పాత్రల్లో కనిపించ నున్నారు. ఈ చిత్రానికి అరుణ్ పద్మనాబన్ డీవోపీగా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ చేస్తున్నారు. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.

# 'హిట్ ది థర్డ్ కేస్' పోస్టర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని మోస్ట్ క్రేజీయస్ట్ మూవీ 'హిట్ ది థర్డ్ కేస్'లో ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని ఈ చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఉండనుంది. క్రిస్మస్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. నాని బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో సన్ గ్లాసెస్ ధరించి స్టయిలీష్ అవతార్‌లో కనిపించారు. బ్లాక్ హార్స్ కళ్ళెం పట్టుకొని డైనమిక్ లుక్ లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్‌లో మంచుతో నిండిన మోంటెన్ ల్యాండ్ స్కేప్ విజువల్ ఫీస్ట్ లా వుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతోంది. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు టాకీని చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. నాని క్యారెక్టర్ గ్లింప్స్ లో చూపినట్లుగా, ఇంటెన్స్, ఫెరోషియస్‌గా ఉంటుంది. తన పాత్ర టఫ్, డైనమిక్ పర్సోనకి సరిపోయేలా నాని అద్భుతంగా మేక్ఓవర్ అయ్యారు. ఈ చిత్రంలో ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ డీవోపీ, మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తున్నారు, కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. హిట్ 3 మే 1, 2025న థియేటర్లలోకి రానుంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునాని మస్ ప్రొడక్షన్స్ డీవోపీ: సాను జాన్ వర్గీస్ సంగీతం: మిక్కీ జె మేయర్ ఎడిటర్:



కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్) సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్ కలర్స్: ఎస్ రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో.

# జనవరి 1 'మార్కో' తెలుగు రిలీజ్

ట్యాలెంటెడ్ హీరో ఉన్ని ముకుందన్ లీడ్‌రోల్‌లో నటిం చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో. హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిం చారు. ఈ హై బడ్జెట్ యాక్షన్ మూవీని క్యూబ్స్ ఎంటర్‌టైన్ మెంట్స్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. ఇప్పటికే కేరళలో విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని ఎన్వీఆర్ సినిమా తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది. జనవరి 1, 2025 ఈ చిత్రం తెలుగు ప్రేక్ష కుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రక్తపు మరకలతో సీరియస్‌గా చూస్తున్న ఉన్ని ముకుందన్ లుక్ టెర్రిఫిక్‌గా వుంది. ఈ వైలెంట్ యాక్షన్ ఎంటర్ టైనర్ లో యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్ కీలక పాత్రలు పోషించారు, కేజీఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ మ్యూజిక్ అందించారు. చంద్రు సెల్వరాజ్ డీవోపీ పని చేసిన ఈచిత్రానికి షమీర్ మహమ్మద్ ఎడిటర్. నటీనటులు: ఉన్ని ముకుందన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్ రచన దర్శకత్వం: హనీఫ్ అదేని.





రాశి సింగ్ నయా లుక్

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సాంగ్ సూపర్బ్

పాపులర్ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు తన సెకండ్ మూవీ అక్కడఅమ్మాయి ఇక్కడ అబ్బాయితో అలరించ బోతున్నారు. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ను యంగ్ ట్యాలం టెండ్ డైరెక్టర్స్ దుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్, మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావ డంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా, మేకర్స్ ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి నటించిన సెకండ్ సింగిల్ టచ్ లో ఉండు సాంగ్ విడుదల చేసారు. లీడ్ పెయిర్ సందడి చేసిన రొమాం టిక్ నెంబర్ లే లే తర్వాత, రెండవపాట టచ్‌లో ఉండు మాస్ అప్పీల్‌కు పర్ఫెక్ట్ లైవ్లీ, హైఎనర్జీ బీట్‌ను అందించింది. చంద్రిక రవి లైవ్లీ , కలర్‌ఫుల్ సెట్టింగ్‌లో ప్రదీప్ మాచిరాజుతో కలిసి డ్యాన్స్‌చేస్తూ గ్లామర్‌ను యాడ్ చేసింది. ప్రదీప్ తన డైనమిక్ డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకు న్నాడు, మాస్‌ని అలరించే పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ అందిం చాడు. చంద్రబోస్ రాసిన మాస్ లిరిక్స్ అలరించాయి. లక్ష్మీ దాస, పి రఘుల



ఎనర్జిటిక్ వోకల్స్ ఈ పాటను ఫ్యాన్స్ అఫ్ మాస్ హిట్ చేశాయి. ఆకట్టుకునే రిథమ్, వైబ్రెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అక్కడఅమ్మాయి ఇక్కడ అబ్బాయి థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజిక్ సెన్సేషన్‌గా మారుతోంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషి స్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్‌గా పని చేస్తున్నారు. కోదాటిపవనకల్యాణ్ ఎడిటర్. సందీప్ బొల్లా కథ, డైలాగ్స్ అందించగా, ఆశిస్తేజ పులాల ప్రొడక్షన్ డిజైనర్.

తారాగణం: ప్రదీప్‌మాచిరాజు, దీపికా పిల్లి, వెన్నెలకిషోర్, సత్య, గెటప్ శ్రీను, మురళీధర్ గౌడ్, జి ఎం సుందర్, జాన్ విజయ్, రోహిణి, ఝాన్సీ, తదితరులు. సాంకేతిక సిబ్బంది: ప్రొడక్షన్ బ్యానర్: మాంక్స్, మంకీస్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: నితిన్ – భరత్, సంగీతం: రధన్, డిఒపి: ఎంఎన్ బాలరెడ్డి, ఎడిటర్: కోదాటి పవనకల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: ఆశిస్తేజ పులాల, కథ, మాటలు: సందీప్ బొల్లా, కోడైరెక్టర్: సంఘమిత్ర గడ్డం, కాస్ట్యూమ్ డిజైనర్: మానస నున్న, కొరియోగ్రఫీ:శేఖర్ విజె, విశ్వరఘు, యష్, రామ్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రీధర్ ఆవునూరి,విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: అరుణ్ పవార్, డి, ఎస్ఎఫ్ఎక్స్, మిక్సింగ్: అన్నపూర్ణ స్టూడియోస్, డైరెక్షన్ టీం: కొలను కార్తీక్ దబ్బెట, బొక్కగౌతమి రెడ్డి, హిమ వంత్, వీజే మద్దాల అసోసియేట్ ఎడిటర్: లిఖిత్ లీ.

# 'రెట్రో' యాక్షన్ ప్యాక్డ్ టీజర్ లాంచ్

వెర్సటైల్ స్టార్ సూర్య హైలీ యాంటి సిపేటెడ్ సూర్య44, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈ సినిమాకి 'రెట్రో' అనే టైటిల్‌ను చేస్తూ క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేసిన ఎక్సయి టింగ్ టీజర్ ద్వారా టైటిల్‌ని రివిల్ చేశారు. సూర్య, సుబ్బరాజ్‌ల ఫస్ట్ కొలాబరేషన్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని సూర్య తన 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై స్వయంగా నిర్మిస్తున్నారు. టైటిల్ టీజర్ రెట్రో వరల్డ్‌కి గ్లింప్స్‌ని ప్రజెంట్ చేస్తోంది, ఇది ఇంటెన్స్ యాక్షన్, రొమాన్స్, ఎమోషనల్ డెప్త్‌ను బ్లెండ్ చేసిన గ్యాంగ్‌స్టర్ డ్రామా. టీజర్ సూర్య పాత్రపై కేంద్రీకృతమై ఉంది. పూజా హెగ్డే పాత్రపై అతని ప్రేమ, హింసాత్మక ప్రపంచం నుండి బయటికి వెళ్ళడానికి అతని సంఘర్షణని ప్రజెంట్ చేస్తోంది. కాశీ ఘాట్‌లపై కూర్చున్న సూర్య, పూజల మధ్య పీస్ ఫుల్ మూమెంట్‌లో టీజర్ ప్రారంభమైంది. ఒక పవర్ ఫుల్ సన్నివేశంలో, సూర్య తన హింసాత్మక గతాన్ని విడిచిపెడతానని హామీ ఇస్తాడు, రౌడీయిజం ప్రపంచంలో భాగం కానని ప్రతిజ్ఞ చేస్తాడు. పూజ హెగ్డేకి ప్రపోజ్ చేసినప్పుడు ఈ సున్నితమైన క్షణం రొమాంటిక్ మలుపు తీసుకుంటుంది, ఆమె ఆనందంగా అంగీకరిస్తుంది. టీజర్‌లో సూర్య పాత్ర తాలూక గత సంఘర్షణ కీలకంగా వుంది. సూర్యని అతని తండ్రి ప్రపంచంలోని ఇతర ప్రమాదకరమైన వ్యక్తులతో ముడిపడి ఉన్న వైలెంట్ లెగసీ వెంటాడు తుంది. టీజర్ అతని ఫెరోషియస్ గ్యాంగ్‌స్టర్ వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చూపుతుంది. టీజర్ ఫైనల్ మూమెంట్స్‌లో సూర్య అసలైన ఇంటెన్స్ వెర్షన్‌ని ప్రజెంట్ చేస్తోంది. టీజర్ సూచించిన ట్లుగా, ఈ చిత్రం కమర్షియల్ అప్పీల్‌ను గ్రిప్పింగ్ కథనం వుంటుంది. శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రఫీ విజువల్ గ్రాండియర్‌తో మెరుస్తుంది, సంతోష్ నారాయణన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎమోషనల్, యాక్షన్ ప్యాక్డ్ మూమెంట్స్‌ని ఎలివేట్ చేసింది. మహ్మద్ షఫీక్ అలీ ఎడిటర్. ఈ చిత్రానికి రాజశేఖర్ కర్పూర సుందర పాండియన్, కార్తికేయ సంతానం (స్టోన్ బెంచ్ ఫిల్మ్స్) సహ నిర్మాతలు.నటీనటులు: సూర్య, పూజా హెగ్డే, జయరామ్, కరుణాకరన్, జోజు జార్జ్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కార్తీక్ సుబ్బరాజ్, నిర్మాతలు: జ్యోతిక, సూర్య, బ్యానర్: 2డి ఎంటర్ టైన్‌మెంట్ సహ నిర్మాతలు: రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం (స్టోన్ బెంచ్ ఫిల్మ్స్), డీవోపీ: శ్రేయాస్ కృష్ణ సంగీతం: సంతోష్ నారాయణన్.



# 'డ్రింకర్ సాయి' ప్రీ రిలీజ్ ఈవెంట్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, టెక్నిషియన్స్‌గా మేము ఎప్పుడూ తెరవెనకే ఉంటాం. కానీ డ్రింకర్ సాయి ఈవెంట్స్ మమ్మల్ని కూడా హైలైట్ చేస్తున్నారు. ఈ సినిమాను మేము మల్టిపుల్ టైమ్స్ చూశాం. కుటుంబంతో కలిసి సినిమాను మీరంతా చూడొచ్చు అన్నారు. ప్రొడ్యూసర్ ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమా బాగా వచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మంచి సాంగ్స్ ఇచ్చారు. అలాగే చంద్రబోస్ లిరిక్స్‌కు పేరొచ్చింది. ధర్మ, ఐశ్వర్య జోడి బాగుందంటూ రెస్పాన్స్ వస్తోంది. నాకు డ్రింకర్ సాయి క్యారెక్టర్ బాగా నచ్చింది. హై ఎనర్జిలో ఆ క్యారెక్టర్ పర్ ఫార్మ్ చేస్తుంటుంది. హీరోయిన్ ఐశ్వర్య క్యారెక్టర్ చాలా బాగుంటుంది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య శర్మ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాలో నేను బాగ్ క్యారెక్టర్ చేయగలను అని నాకంటే ఎక్కువగా నమ్మారు డైరెక్టర్ కిరణ్. ఆయన నాకు ఇచ్చిన సపోర్ట్ మర్చిపోలేను. అలాగే ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్ అన్నారు. డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ, ఈ రోజు డ్రింకర్ సాయి సినిమా డైరెక్ట్ చేసి ఈ వేదిక మీద మాట్లాడుతున్నానంటే మా పేరెంట్స్ ఇచ్చిన బ్లెస్సింగ్స్ కారణం. ఎన్నో ఏళ్ల ఇండస్ట్రీలో పడిన కష్టానికి ఫలితంగా ఒక మంచి సినిమాను మీ ముందుకు తీసుకురాబోతునా అన్నారు. హీరో ధర్మ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాను మా ప్రొడ్యూసర్స్ ఎంతో ప్యాషనేట్‌గా నిర్మించారు. ఈ సినిమా ప్రొడక్షన్‌లో సక్సెస్ రేట్ చాలా తక్కువని తెలిసినా కథను నమ్మి వారు కాంప్రమైజ్ కాకుండా ప్రొడ్యూస్ చేశారు అన్నారు. నటీనటులు ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత,



రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు. టెక్నికల్ టీమ్, కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్: రాజు వైజాగ్, వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి, ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్, లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి, మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్, రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమలశెట్టి.

# భవిష్యత్ తరాలకు వారధులు: ఈ మహిళలు

'ఒక మహిళ ఎదుగుతోంది అంటే... భవిష్యత్ తరాలకు వారధులు వస్తున్నాయని అర్థం... ప్రముఖులు చెప్పే మాటే ఇది నిజమని నిరూపిస్తున్నారు! చిన్న ఊరి నుంచి వచ్చి గ్లోబల్ సీఈఓ స్థాయికి ఎదిగారు లీనా నాయర్ ప్రయాణం ఎంత కష్టమో తెలుసు కాబట్టే... తోటిమహిళలకు దాన్ని సులభం చేస్తున్నారు. అనుకోకుండా సంస్థలోకి అడుగుపెట్టారు ప్రీతారెడ్డి. అయినా అపోలోని సమర్థంగా నడిపిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్యరంగంలో సాంకేతికతను జోడిస్తూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. శక్తిమంతమైన మహిళలకు ఉదాహరణలే వీళ్లు. కాబట్టే... ఈ ఏటి మేటి మహిళలు.

## ఓ సూట్‌లో ఆమెకు ప్రాధాన్యం లీనా నాయక్ ..

ఫ్యాషన్‌పై కొద్దో గొప్పో అవగాహన ఉన్న ఎవరికైనా బగ్జరీ బ్రాండ్ షనెల్ గురించి తప్పక తెలుస్తుంది. రెండేళ్ల క్రితం దానికి సీఐఓ అయ్యారు లీనా నాయర్. ఆ హోదాని దక్కించుకున్న తొలి భారతీయ సంతతి మహిళావిడ ఆమె నియామక కబురు తెలియగానే 'ఫ్యాషన్‌పై అవగాహన లేని వ్యక్తిని ఎలా తీసుకుంటారు' అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కానీ కొద్దికాలంలోనే అది తప్పని నిరూపించారు. లీనా. ఏ కాల సాధించలేనిది కాదు... ఏ అవరోధమూ దాటలేనిది కాదంటారామె. మహారాష్ట్రలోని చిన్న ఊరు లీనాది. అమ్మాయిలకు సరిపడదని వారించినా ఇంజినీరింగ్ తీసుకున్నారు. కాలేజీకి సైకిల్ మీద రోజూ 12 కి.మీ. వెళ్లేవారు. ఎంతో పట్టుదలతో చదివిన ఆమె జేవియర్ కాలేజీలో సీటు సంపాదిం చారు. అక్కడ మాస్టర్స్‌లో గోల్డ్ మెడలిస్ట్, హిందు స్థాన్ యూనిలీవర్ (హెచ్ యూఎల్)లో సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లో చేరడం ద్వారా కెరియర్‌ని గుర్తిం చింది. ఆపై అక్కడ ఎన్నో హోదాలని పొందారు. ఈ విషయంలోనూ సందేహా లెన్నో. అవన్నీ పటా పంచలు చేస్తూ ఎదిగారు. అపై లండన్ చేరుకున్న ఆమె అక్కడా ఎదిగి... ప్రపంచానికి పరిచయమయ్యారు. తరువాత షనెల్కి మారి... సంస్థ పగ్గాలు. లాభాల్లో నడిపి శభాష్ అనిపించుకు న్నారు. తొలి మహిళ. తొలి నల్లజాతీయురాలు, తొలి ఏషియన్. తొలి భారతీయు రాలు... అంటూ నా గురించి చాలా విన్నా. ఇక్కడ నేనొక్కదాన్నే నిల్చొంటే సరిపోదు. మరింతమంది మహిళలు ఈ స్థాయికి చేరాలి అనే లీనా... మేనేజీరియల్‌లో మహిళలకు అవకాశాలు ఇచ్చారు. యూహెచ్‌ఎల్‌లో మహిళల వాటా 50 శాతం తెచ్చిన ఆమె... షనెల్లో సీ సూట్‌లో 60 మందికి చోటిచ్చారు. కేవలం ఆధిపత్యం చూపే వ్యక్తుల అభిప్రాయాలతో కొత్త బాటలు వేయలేం.



లీనా

2024 మేటి మహిళలు

విభిన్న వ్యక్తుల వాదనలు వినాలి. అం దుకే మహిళలకు చోటిస్తాం టారు లీనా. షనెల్ ఫౌండేషని నిధుల వాటాని పెంచి... బాలికలు, మహిళాభివృద్ధి కి అత్యధిక మొత్తం కేటాయి స్తున్న సంస్థల్లో ఒకటిగా నిలిపారు. తను ఎదిగి, మహిళా సాధికారత`కు తోడ్పడుతున్నందుకు 'టైమ్'ఈ ఏడాది "విమెన్ ఆఫ్ ది ఇయర్ జాబితాలో లీనాను చేర్చింది. దానిలో ఏకైక భారతీయ మహిళ లీనా.

## వైద్య రంగంలో సాంకేతికత: ప్రీతారెడ్డి ....

వైద్యరంగంతో పరిచయం నాన్న ప్రతాప్‌రెడ్డి ద్వారానే జరిగిందంటారు ప్రీతా. చిన్నతనంలో తండ్రితో కలిసి ఆయన పనిచేసే చోటికి వెళ్లేవారట. ప్రజలపై ఆరోగ్యరంగం చూపే ప్రభావమెంతో అప్పుడే తెలిసిందామెకు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో డిగ్రీ, అన్నామలై యూనివర్సిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో పీజీ చేశారు. కానీ చదువవ్వగానే కంపెనీలోకి అడుగుపెట్టలేదు ప్రీతా. గృహిణిగా మారారు. 1983లో నాన్న ఆహ్వానం మేరకు జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్గా అపోలోలో అడుగుపెట్టారు. బాధ్యతలు ఇలా తీసుకున్నారంతే! ధర్నా చేస్తున్న ఉద్యోగులు దర్శనమిచ్చారు. అప్పటికి సంస్థ నడిచే తీరుపై అవగాహనే లేదామెకు. వాళ్లంతా బయట నిల్చొని ఉండటం చూసిన ఆమె క్యాంటీన్ వాళ్లతో మాట్లాడి భోజనం పెట్టిం చారట. ఎవరు వారిం చినా వాళ్ల ఆకలినే చూశారామె. భోజనం పూర్తయ్యాక కోసం మర్చి పోయిన ఉద్యోగులు తిరిగి తమ విధుల్లో తాము చేరిపోయారట. సమస్య ఏదైనా అమ్మ కోణంలో చూడటం ప్రీతాకి అలవాటు అంటారామె తోబుట్టు వులు.ఆమె మాత్రం మనసుతో ఆలోచించడానికి సృజనాత్మకత, పరిశోధన తోడవ్వాలం టారు. తన ఆలోచనా తీరుతో సంస్థను విస్తరిస్తూ అంచెలం చెలుగా ఎదిగారు. నాన్న వారసత్వం అందిపుచ్చుకుని ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్పర్సన్ అయ్యారు. రిమోట్ హెల్త్కేర్, డిజిటల్ థెరప్యూటిక్స్, ఏఐ డయాగ్నొస్టిక్స్ రోబోటిక్ సర్జరీలు వంటివెన్నో ప్రవేశపెట్టి ప్రపంచ ఆరోగ్య రంగంలో 'అపోలో'కి స్థానం కల్పించారు. ఈ క్రమంలో ఎన్నో పురస్కారాలనీ అందుకున్నారు. ఈ ఏడాది పార్చ్యూన్ 'మోస్ట్ పవర్ఫుల్ విమెన్ ఏషియా' పేరుతో 100మంది మహిళల్ని ఎంపిక చేసింది. ఆ జాబితాలో చోటుదక్కించు కున్న ఏకైక తెలుగు ఆడపడుచు ప్రీతా. వైద్యరంగానికి అందించిన సేవలకుగానూ డా. ఎంజీఆర్ మెడికల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ని అందుకున్నారు. 'మేం కాపాడిన ప్రతి ప్రాణం... మా గెలుపునకు చిహ్నామే' అంటారు ప్రీతా.



ప్రీతారెడ్డి

# తిరుప్పావై

### 12వ పాశురము

కన్నైత్తిళం కత్తెరుమై కన్జుక్కిరంగి,
నినైత్తు ములైవళియే నిన్టుపాల్
శోర
ననైత్తిల్లమ్ శేలాక్కుమ్ నచ్చెల్వన్
తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై
చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్
నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ్ ఈదెన్న
పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో
రెమ్బావాయ్



గేదెలు పాలు పితుకువారు లేకపోవుటచేత బేగ. దూడలను తలుచు కొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకొని, పొదుగులనుండి పాలు కార్చుటచేత, ఇల్లంతా బురద అయినది. అటువంటి గేలు సంపద యున్న ఓ గోపకుడిని చెల్లెలు ఈ రోజు గోపిక, "పైనుంచి మంచు కురుస్తున్నది. మీ ఇంటిద్వారము పట్టుకొని నిలబడి యున్నాము. దక్షణనున్న లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడు శ్రీరాముని గానము చేయుచున్నాను. ఇకనైనవారు మాట్లాడవా? ఏమియు గాఢని? అనుచు వెలు పలి గోపికలు లోపల ఉన్న ఆ గోపికను మేల్కొలుపు తున్నారు.

ఫలం: "అష్టాక్షరి మంత్రం చదివిన ఫలితం లభిస్తుంది"

# పిల్లల్లో ఒత్తిడి దూరం చేసేద్దాం!



ఒత్తిడి. ఇది కేవలం పెద్దవాళ్లనే కాదు.. పిల్లలను కూడా వేధిస్తున్న మానసిక సమస్య. ఈ రోజుల్లో పాఠశాలకు వెళ్లే పిల్లలు కూడా వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనవుతు న్నారు. ఈ సమస్యను ముందుగానే గుర్తించి తగిన పరిష్కారం చూపాలని రిలేషన్ నిపుణులు. లేదంటే ఇది వారి ఎదుగుదల పైనే ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందం టున్నారు. కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలతో కొన్ని టిప్స్ పాటింప జేయడం వల్ల ఒత్తిడి దరి చేరకుండా కాపాడు కోవచ్చంటున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి..

**ఆటలాడిస్తున్నారా?** మారుతోన్న జీవనశైలిలో చాలామంది పిల్లలకు బయటకు వెళ్లి ఆటలాడుకునే సమయం, వెసులుబాటు దొరకట్లేదనే చెప్పాలి. ఎప్పుడు చూసినా చదువుహోమ్ వర్క్, ట్యూషన్లు అంటూ ప్రస్తుతం గడిపేస్తున్నారు. ఇక సెలవులొచ్చినా, కాస్త ఖాళీ సమయం దొరికినా చాలామంది స్మార్ట్‌ఫోన్‌లోనే ఆటలు ఆడేస్తూ దాన్నే ప్రపంచం అనుకుంటున్నారు. ఈ అలవాట్లే పిల్లల్లో ఒత్తిడికి కారణమవుతున్నాయి నిపుణులు. అందుకే రోజూ సాయంత్రం ఓ గంట సేపు పిల్లలతో ఆటలాడించడం మంచిదంటున్నారు. దీనివల్ల ఎండార్ఫిన్లు విడుదలవుతాయి. ఇవి ఒత్తిడిని దూరం చేసి సంతోషాన్ని దరి చేరుస్తాయి. అలాగే ఇవి సహజసిద్ధ నొప్పి నివారిణిలుగానూ పనిచేస్తాయి. ఇలా ఆటలతో పాటు రన్నింగ్, సైక్లింగ్, డ్యాన్సింగ్.. వంటి వ్యాయామాలనూ వారి జీవితంలో భాగం చేస్తే సానుకూల ఫలితం ఉంటుందని పుణులు చెబుతున్నారు.

**ఓ ప్రశం!** పిల్లలను అతి గారాబం చేయడం వల్ల చెప్పిన మాట వినరని, భవిష్యత్తులో వాడు చేయి దాటి పోయి ఎదుర్కోవాల్సి వస్తుందని కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలతో సీరియస్‌గా ఉంటారు. అయితే అన్ని సందర్భాల్లో పిల్లలతో ఇలా వ్యవహరించడం సరికాదంటు న్నాడు. నిపుణులు ఇప్పటికే ఒత్తిడి ఎదుర్కొంటున్న పిల్లలతో ఇలా సీరియస్‌గా ఉంటే మానసికంగా మరింత కుంగిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే ఇలాంటి పిల్లల్ని సాధారణ స్థితికి తీసుకురావా లంటే ప్రశంసలు మించింది లేదంటున్నారు. ఈ వారు చేసే చిన్న చిన్న ప్రయత్నాలను అభినందించడం వల్ల.. వారిలో ఒత్తిడి క్రమంగా తగ్గి.. ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. దీనికి ప్రశాంతతను అందించే డోప మైన్ స్థాయిలు వారిలో పెరగడమే కారణమ!

**మ్యూజిక్ మ్యాజిక్!** పిల్లల్లో ఒత్తిడి, ఆందోళనలను దూరం చేయడానికి కొందరు తల్లిదండ్రులు వివిధ రకాల థెరపీలు ఇప్పిస్తారు. అయితే వీటిలోనూ మ్యూజిక్ థెరపీ ఒత్తిడిని దూరం చేయడంలో మ్యాజిక్ పనిచేస్తుందంటు న్నారు నిపుణులు. ఈ చికిత్స వల్ల భావోద్వేగాలు అదుపులో ఉండటంతో పాటు.. పిల్లలు తమ భావాల్ని కూడా ధైర్యంగా బయటపెట్టగలుగుతారు! వారు ఒత్తిడికి లోనవడానికి గల కారణాలేంటో తెలుస్తాయి.. వాటిని దూరం చేస్తే పిల్లలు హ్యాపీగా ఉండగలుగు తారు.

# ఏకాగ్రతను పెంచే 'తాడాసనం'

తాడ్.. అనే పదానికి సంస్కృతంలో పర్వతం అని అర్థం. తాడాసనం వేయడానికి ముందుగా... పాదాలను ఒకదానికొకటి తాకిస్తూ నిల్చొండి. మోకాళ్ల నుంచి ఉదరభాగం వరకూ అన్ని కండరాలనూ స్టిఫ్‌గా ఉంచుకోండి. ఇప్పుడు నెమ్మదిగా గాలి పీల్చుకుంటూ రెండు చేతులని పైకి లేపి జోడించాలి. అరచేతులు ఆకాశంవైపు ఉండాలి. ఆపై నెమ్మదిగా మడాలను పైకి లేపి వేళ్లపైన కదలకుండా నిలబడండి. ఈ స్థితిలో 1012 సార్లు శ్వాస తీసుకుని, నెమ్మదిగా గాలి వదు లుతూ యథాస్థానానికి 7 రండి. తర్వాత కాళ్లను దూరం చేసి నెమ్మదిగా విశ్రాంతి పొందండి. తాడాసనంతో భిన్నమైన ఉపయోగాలున్నాయి. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు సాయపడు తుంది. నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. తద్వారా ఏకాగ్రతతో పాటు ధారణశక్తి పెరుగుతుంది. మానసిక స్థిరత్వం వస్తుంది. చీలమండలు, మోకాళ్ల సర్జరీలు అయినవారు ఈ ఆసనం వేయొద్దు.



# అద్దం మెరవాలంటే ..

డ్రస్సింగ్ టేబుల్, బాత్రూమ్, లివింగ్ రూమ్.. ఇలా ఇంట్లో ఆయా గదుల్లో అద్దాలు ఏర్పాటుచేసు కుంటాం. అయితే వీటిపై దుమ్ము, ధూళి చేరడమే కాకుండా నీళ్ల మరకలూ పడుతుంటాయి. వీటిని తొలగించి అద్దాన్ని మెరిపించాలంటే కొన్ని చిట్కాలు చేస్తాయంటున్నారు నిపుణులు.

తో తుడవడం వల్ల అద్దంపై మరకలు, దుమ్ము, ధూళి.. పూర్తిగా తొలగి పోతాయి. ఫలితంగా అద్దం తళతళలాడు తుంది.



**షేవింగ్ క్రీమ్ తో!** వేడినీటితో స్నానం చేయడం తర్వాత బాత్రూమ్‌లోని అద్దంపై పొగమంచులా ఒక పొర ఏర్పడుతుంది. ఈ నీటి మరకలు ఓ పట్టాన వదలవు. ఇలా జరగకుండా ఉండాలంటే.. స్నానానికి ముందే ఆ అద్దంపై షేవింగ్ క్రీమ్ను సన్నటి పొరల పూయాలి. స్నానం పూర్తయ్యాక పొడి వస్త్రంతో శుభ్రంగా తుడిచేస్తే ఫలితం ఉంటుంది. కార్ల అద్దాలు, గ్లాస్ కిటికీలు.. శుభ్రం చేయడానికి ఈ చిట్కాను ఉపయోగించవచ్చు.

**డిస్టిల్డ్ వాటర్..** ఇంట్లోని అద్దాన్ని శుభ్రం చేయడానికి చాలామంది సాధారణ నీటిని ఉపయోగిస్తారు. అయితే దీనికి బదులు డిస్టిల్డ్ వాటర్ని ఉపయోగించడం మంచిది. ఈ నీటి ఇక ఈ నీటిని ఇతర క్లీనింగ్ ఉత్పత్తుల్లో కూడా కలుపుకొని వాడుకోవచ్చు.

**బేకింగ్ సోడాతో..** అద్దం పై పడిన జిడ్డు మరకల్ని తొలగించడానికి బేకింగ్ సోడా చక్కటి ప్రత్యామ్నాయం అంటున్నారు. నిపుణులు. ఇతర స్పాంజి లేదా ఒక శుభ్రమైన గుడ్డను బేకింగ్ సోడాలో అది అద్దంపై రుద్దాలి. ఆ తర్వాత కొన్ని నీళ్ల చల్లి మరో శుభ్రమైన గుడ్డతో తుడిచేస్తే అద్దంపై ఉన్న మొండి మరకలన్నీ తొలగిపోయి అద్దం తళతళా మెరిసిపోతుంది.

**తెల్లటి పేపర్ తో..** తెల్లటి పేపర్లను ఉండలుగా చుట్టి, నీటితో తడిపి.. వీటితో అద్దంపై నెమ్మదిగా, గుండ్రంగా పై కింది వరకు రుద్దుతూ రావాలి. ఫలితంగా అద్దంపై పడిన మరకలు సులభంగా తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదనంగా వెనిగర్, నీరు కలిపిన మిశ్రమాన్ని ముందుగా అద్దం పై స్ప్రే చేసి.. తర్వాత దాన్ని పేపర్‌తో శుభ్రం చేస్తే సరిపోతుంది. అయితే ఈ కొందరు నూ పేపర్ని వాడుతుంటారు. కానీ తడి వల్ల ఆ పేపర్ ఇంక్ అద్దానికి అంటుకొని మరిన్ని మరకల అవకాశం ఉంటుంది. కాబట్టి తెల్లటి పేపర్ ఉపయోగించడం మంచిది. అలాగే అద్దం మూలాల్ని కాటన్ స్వాబ్స్, మృదువైన బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్ తో శుభ్రం చేయాలి.

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

e mail: cheli@vaartha.com

# సంతోషంగా ఉండాలంటే ?

గత జ్ఞాపకాలు, సంఘటనల్ని తలచు కుంటూ మానసిక ఒత్తిడికి గురవుతుంటారు చాలామంది. కానీ మానసికంగా ధృడంగా ఉండే వ్యక్తులు ఇందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుంటారు. గతాన్ని మర్చిపోయి వర్తమానంలో జీవిస్తుంటారు. ఈ క్షణం ఎంత సంతోషంగా, ఎంత విలువైనదిగా గడపాలనేవారి ఆరాటమే వారిని ఎల్లప్పుడూ హ్యాపీగా, పాజిటివ్ ఉంచుతుందని చెబుతున్నారు. ✦ ప్రశంసలకు పొంగిపోవడం, సవాళ్లు ఎదురైతే కుంగిపోవడం మానసికంగా బలహీనంగా ఉండే వారి స్వభావం అదే మానసికంగా ధృఢంగా ఉండే వ్యక్తులు తమ జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమానంగా స్వీకరి స్తారు. సవాళ్లు ఎదురైనా వాటిని ఓర్పుతో, నేర్పుతో అధిగమిస్తూ తమ చుట్టూ ఉన్న వారికి స్ఫూర్తి గా విలుస్తుంటారు. ✦ జీవితం ఎల్లప్పుడూ స్థిరంగా తను ఎప్పుడూ ఏదో ఒక మార్పు చోటుచేసు కుంటుంది. ఆ మార్పుల్ని స్వీకరిస్తూ వాటికి అను గుణంగా మారిన ప్పుడే జీవితాన్ని ఆస్వా దించగలం. మాన సికంగా ధృఢంగా ఉండే వ్యక్తులు ఇలా చడానికి ఇష్టపడతారంటున్నారు నిపుణు లు. అది సామవాల మార్చినా ప్రతికూల మార్పైనా అభ్యని అగిపోకుండా పాకటవిటీతో ముందుకు సాగడం వారికి ముందు నుంచే అలవాటని చెబుతున్నారు. ఉన్న దాంట్లో తృప్తిపడము చాలానుంది. ఈ క్రమంలో ఇంకా కావాలన్న ఆరాటమే వారి ఇంతృప్తికి కారణమువుతుంది. దీనివల్ల మానసిక ప్రశాంతత లోపిస్తుంది, కానీ మానసికంగా ధృఢంగా అండే వ్యక్తులు తనుకు ఉన్న దాంట్లోనే ఆనందాన్ని వెతుక్కుంటారు. ఈ సంతృప్తే వారిని సంతోషంగా ఉంచుతుంది. ✦ మానసికంగా దృడంగా ఉండే పైనే కేంద్రీకృతమై ఉంటాయి. దీనివల్ల వారు ఇతర విషయాల గురించి ఆలో చించి మనసు పాడుచేసుకునే అవకాశమే ఉం డదు. ఇలా ఎదిగే క్రమంలో నిపుణుల వద్ద నుంచి తెలియని విషయాలు తెలుసుకోవ డానికి వారు వెనుకంజ వేయరు.. నామోషీగాచాలామందిలో ఎదురయ్యే మానసిక సమస్యలకు కారణం ఆర్థిక పరమైన అంశాలే! ఇవి తలెత్త కుండా ఉండాలంటే దీర్ఘకాలిక లక్ష్యాలు మేలు



# అందానికి 'నైట్' రొటీన్ !

సాధారణంగా మనకొచ్చే మొటిమలు, బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్, కళ్ల కింద నల్లటి వలయాలు.. ఇలాంటి సమస్యలన్నింటికీ కారణాలేంటో తెలుసా? చర్మంపై పడిన దుమ్ము ధూళి అలాగే ఉండిపోవడం, మేకప్ తొలగించక పోవ డం.. ప్లాస్టిక్! ఈ కారణంగా చర్మ చర్మాలు మూసుకుపో తాయి. అందుకే రాత్రి పూట చర్మాన్ని సంరక్షి ంచే విష యంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలంటున్నారు. నిపుణులు.

**మేకప్‌ని ఇలా తొలగించుకోవాలి...** రాత్రి పూట పడుకున్న సమయంలో మన శరీరం చర్మాన్ని రిపేర్ చేస్తుంది. అయితే పడుకునే ముందు మేకప్ తొలగించకపోవడం వల్ల చర్మ రంధ్రాల్లో చేరిన దుమ్ము దూళి అక్కడే ఉండిపోతుంది. దానివల్ల మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు మేకప్ పూర్తిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. అయితే చాలామంది మేకప్ తొలిగించుకోవడానికి క్లెన్సర్ని మాత్రమే ఉపయోగిస్తారు. కానీ, మేకప్ రిమూవర్ని వాడడం మంచిది. దీనివల్ల చర్మపు పీహెచ్ మారకుండా ఉంటుంది. మేకప్ తొలగించుకోవడానికి ఒక కాటన్ బాల్ని తీసుకొని దాన్ని రిమూవర్‌లో ఖిముంచి మసాజ్ చేస్తున్నట్టుగా తొలగించుకుంటే. మేకప్ పూర్తిగా తొలగిపోతుంది.. ఫలితంగా చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది.



**ఐ క్రీమ్:** ఒక్క కంటి తప్ప.. ముఖంపై అన్ని కింద నూనె గ్రంథులుంటాయి. అందుకే ఈ ప్రదేశం చాలా సున్నితంగా ఉంటుంది. కళ్ల కింద చర్మాన్ని కాపాడుకోవ డానికి రోజూ రాత్రి ఐ క్రీమ్ ఉపయోగించడం మంచిది. దీనివల్ల కంటి కింది భాగంలో తేమ పెరిగి నల్లటి వలయాలు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముందు కంటి కింద క్రీం అప్లై చేసి తర్వాత నెమ్మదిగా మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ కూడా మెరుగుపడుతుంది. కారణంగా నల్లటి వలయాలు త్వరగా తగ్గుతాయి.

**స్క్రబ్ చేయాలి..** రోజూ కాకపోయినా.. అప్పుడప్పుడైనా చర్మాన్ని స్క్రబ్ చేస్తూ ఉండాలి. దీనివల్ల చర్మం మీదకున్న మృతకణాలు బాగా తొలగిపోతాయి. ఫలితంగా చర్మరంధ్రాలు మూసుకుపోకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్ రాకుండా ఉంటాయి. ఇక రాత్రి పూట ఈ ప్రక్రియను పాటిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయి నిపుణులతో పాటు మీ చర్మతత్వానికి సరిపడే స్క్రబ్ని పాత్ర కూడా ముఖ్యమే! .. కంటి కింది భాగం మాదిరిగానే ఉంటాయి పెదాలు కూడా సున్నితంగా ఉంటాయి. అందుకే పెదాలపై స్క్రాబ్ చేయకూడదు. పెదాలను గోరువెచ్చని నీటితో కడిగి ఓ శుభ్రమైన వస్త్రంతో తుడవాలి. మరీ గట్టిగా కాకుండా నెమ్మదిగా రుద్దడం వల్ల అక్కడ ఏర్పడిన మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత లిప్బామ్ పూయడం వల్ల వాటికి తేమ అందుతుంది. దీనివల్ల పెదాలు పొడిబారకుండా జాగ్రత్తపడచ్చు.. అన్నీ చేసినా మాయిశ్చరైజర్ రాసుకోవడం చాలా అవసరం. చర్మానికి తేమ అంది సున్నితంగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. చర్మానికి కావాల్సిన విటమిన్లు, ఇతర పోషకాలు అందుతాయి.. చర్మం పీహెచ్ స్థాయులు అదుపులో ఉంటాయి.

# కంద హల్వా

**కావలసినవి:**
కందగడ్డలు: అరకిలో, నెయ్యి: పావు కప్పు, పాలు: ఒక కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, చక్కెర: అర కప్పు, జీడిపప్పు, బాదం పప్పు: నాలుగు చొప్పున.

**తయారీ విధానం :**
కందగడ్డలను ఉడకబెట్టి మెత్తగా మెదిపి పెట్టుకోవాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి నెయ్యి వేసి వేడయ్యాక కందగడ్డ మిశ్రమం వేసి సన్నని మంటపై వేయించాలి. పాలు, యాలకుల పొడి, చక్కెర వేసి కలుపుతూ బాగా దగ్గరపడేలా ఉడికించాలి. పైనుంచి జీడ పప్పు, బాదం పప్పు ముక్కలు వేసుకుంటే ఘుమఘుమలాడే కందగడ్డ హల్వా సిద్ధం.




# రంగవల్లి





- శాంతి నర్వా
సరూర్‌నగర్

18 చుక్కలు
6 వరసలు
ఇటు అటు
వదిలి 6 వరకు





సూజాత పి.వి.ఎల్
సైనిక్‌పురి,
సికింద్రాబాద్

20 చుక్కలు
2 వరసలు
2 వచ్చే వరకు
సరి చుక్కలు

ఆట

# మను ఖేల్ రత్న వివాదాస్పదం

## మినహాయించలేదన్న క్రీడా మంత్రిత్వ శాఖ

## పరిగణనలోకి తీసుకోలేదన్న మను తండ్రి

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో డబుల్ పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ వివాదం కొనసాగుతోంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారనే చర్చ మొదలైంది. ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ క్రీడాభిమానులు ఆరోపణలు చేస్తున్నారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, ఏ ఆటగాడిని మినహాయించలేదని క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు అంటున్నారు. అయితే ఖేల్ రత్న నుండి తమ కుమార్తెను పక్కన పెట్టారన మను భాకర్



తండ్రి నిరాశ వ్యక్తం చేస్తున్నాడు. అంతకు ముందు మను తండ్రి రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్‌ను పరిగణించకపోవడం చాలా షాకింగ్‌గా ఉందని విచారం వ్యక్తం చేశారు. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారని, అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారని రామ్ కిషన్ అన్నారు. కాగా మను అవార్డును పట్టించుకోలేదని వెలుగులోకి రావడంతో, క్రీడా మంత్రిత్వ శాఖ మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని తెలిపింది. కాగా, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా, ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిడ్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించింది.




# షూటింగ్‌లో మహేశ్వరీ, అనంత్‌జిత్‌కు గోల్డ్ మెడల్

ఢిల్లీ: నేషనల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జిత్ సింగ్ నరుకాజోడీ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. షూటింగ్ ఛాంపియన్‌షిప్ స్కీట్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో జరిగిన ఫైనల్లో రాజస్థాన్‌కు చెందిన మహేశ్వరి-అనంత్ జోడీ 44-43తో ఉత్తరప్రదేశ్‌కు చెందిన మైరాజ్ అహ్మద్ ఖాన్-అరీబా ఖాన్ జంటపై ఉత్కంఠ విజయం సాధించింది. పంజాబ్‌కు చెందిన గనేమన్ షెకాన్-అభయ్ సింగ్ బ్రాంజ్ మెడల్ గెలిచారు. ఇక జూనియర్ మిక్స్‌డ్ స్కీట్ ఈవెంట్‌లో తెలంగాణకు చెందిన బత్తుల మునెక్-జహ్రా దీశవాలా ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ కాంస్య పతక మ్యాచ్‌లో మునెక్-దిశ జంట 42-36తో రాజస్థాన్‌కు చెందిన యదురాజ్ సింగ్-యశస్వి రాథోడ్‌ను ఓడించింది.

## 37వ అండర్ 13 గర్ల్స్ ఛాంపియన్‌గా

# తెలంగాణ అమ్మాయి

**ఢిల్లీ:** అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ చదరంగ క్రీడాకారుల జాబితాలో మరో చాంపియన్ అవతరించింది. రాష్ట్రానికి చెందిన నరహరి శరణ్య దేవి 37వ జాతీయ అండర్-13 గర్ల్స్ చెస్ చాంపియన్‌షిప్-2024 టైటిల్‌ను సొంతం చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో శరణ్య 11 రౌండ్లలో 9 పాయింట్లు సాధించి సత్తా చాటింది. ఆద్యంతం హోరాహోరిగా సాగిన ఈ టోర్నీలో రెండో స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన నివేదిత 8.5 పాయింట్లతో శరణ్యకు గట్టిపోటీనిచ్చింది. ఇదే టోర్నీలో తెలంగాణకు చెందిన దీక్షిత (8.5 పాయింట్లు), శివాంశిక (8 పాయింట్లు) వరుసగా 6,7వ స్థానాల్లో నిలవడం విశేషం.




# పాక్ చేతిలో టీమిండియా ఫ్యూచర్

## ఆ రెండు మ్యాచ్‌లు గెలిస్తేనే అర్హత

## వరల్డ్ టెస్టు ఛాంపియన్ ఫైనల్ టెన్షన్

**ఢిల్లీ:** భారత్‌పాక్ జట్ల మధ్య పోరు అంటే ఫ్యాన్స్ ఓ యుద్ధంలా భావిస్తూ ఉంటారు. టీమిండియా అభిమానులు ఎప్పుడు పాక్ ఓడిపోవాలని కోరుకుంటూ ఉంటారు. అయితే ఇప్పుడు టీమిండయా ఫ్యాన్ మాత్రం పాక్ గెలవాలని ప్రార్థించవలసిన పరిస్థితి వచ్చింది. భారత్, ఆస్ట్రేలియాతో పాటు పాకిస్థాన్, దక్షిణాఫ్రికా మధ్య కూడా ఈ నెల 26 నుంచి టెస్టు మ్యాచ్‌లు ప్రారంభం య్యాయి. సొంత మ్యాచ్‌తో పాటు, పాకిస్థాన్ జట్టు కూడా మ్యాచ్‌లు గెలవాలని టీమిండియా అభిమానులు కోరుకుంటున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కి భారత్ చేరడం కష్టంగా కనిపిస్తోంది. వచ్చే రెండు టెస్టుల్లో పాక్ జట్టు దక్షిణాఫ్రికాపై గెలిస్తే ఈ మార్గం సులభమవుతుంది. భారత జట్టు నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు మ్యాచ్‌లు గెలవడం అంత సులభం కాదు. ఒక్క మ్యాచ్‌లో ఓడినా, డ్రా అయినా టీమిండియా ఫైనల్ ఆడడం కష్టమే. అందుకే భారత్‌కు పాక్ సహాయం కావాలి. ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు 63.33 శాతం పాయింట్లతో రేసులో ముందంజలో ఉంది. దక్షిణాఫ్రికాతో పాకిస్థాన్ 2 టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో ఒక్క మ్యాచ్ అయినా దక్షిణాఫ్రికా గెలిస్తే ఫైనల్‌కు టిక్కెట్ కన్ఫర్మ్ అవుతుంది. అందువల్ల దక్షిణాఫ్రికాపై పాక్ జట్టు 20తో గెలిస్తే టీమిండియాకు ఫైనల్ ఆడే అవకాశాలు పెరుగుతాయి. బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని భారత జట్టు 2-1తో కైవసం చేసుకుంటే అప్పుడు పాకిస్థాన్ జట్టు కనీసం 1-0తో దక్షిణాఫ్రికాను ఓడించాలి. అలాగే ఆస్ట్రేలియా జట్టును 1-0ను శ్రీలంక ఓడించాలి. ఒకవేళ టీమ్ ఇండియా 2-2తో సిరీస్‌ను డ్రా చేసుకుంటే దాని శాతం పాయింట్లు 55.26గా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ఫైనల్‌కు చేరుకోవాలంటే దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌ను 20 తేడాతో పాక్ జట్టు కైవసం చేసుకోవడం తప్పనిసరి. భారత్, ఆస్ట్రేలియా సిరీస్ 1-1తో డ్రాగా ముగిస్తే, అప్పుడు భారత్ 53.51 శాతం పాయింట్లను కలిగి ఉంటుంది. అలాగే భారత్ ఫైనల్‌కి వెళ్లాలంటే దక్షిణాఫ్రికాతో జరిగే రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్థాన్ గెలవాల్సి ఉంటుంది. అంతే కాకుండా శ్రీలంక జట్టు ఆస్ట్రేలియాను 1-0తో ఓడించాలి లేదా సిరీస్‌ను 0-0తో డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ భారత జట్టు ఆసీస్‌తో సిరీస్ ఓడిపోతే దాదాపుగా వరల్ట్ టెస్టు చాంపియన్‌షిప్ నుంచి నిష్క్రమించినట్టే అవుతుంది. అప్పుడు పాకిస్థాన్ 2-0తో విజయం సాధించడం కూడా పెద్దగా ఉపయోగపడదు.





# బాక్సింగ్ డే తొలి రోజు ఆస్ట్రేలియా శుభారంభం

## 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు నమోదు

## హాఫ్ సెంచరీలతో చెలరేగిన టాపార్డర్ బ్యాటర్లు

## ఆసిస్ దూకుడుకు బుమ్రా అడ్డుకట్ట

**ఢిల్లీ:** బాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియాకు శుభారంభం దక్కింది. టాపార్డర్ బ్యాటర్లు చెలరేగారు. టాప్ 4 బ్యాటర్లు హాఫ్ సెంచరీలు సాధించారు. మెల్‌బోర్న్‌లో తొలి రోజు గురువారం ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా 86 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 311 పరుగులు చేసింది. క్రీజ్‌లో స్టీవ్ స్మిత్ (68 పరుగులు), ప్యాట్ కమిన్స్ (8 పరుగులు) ఉన్నారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో రాణించాడు. ఆకాశ్ దీప్, సుందర్, జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలుత టాస్ నెగ్గిన ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సామ్ కాన్‌స్టాస్ (60 పరుగులు), ఉస్మాన్ ఖవాజా (57 పరుగులు) తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన మార్నస్ లబూషేన్ (72 పరుగులు), స్టీవ్ స్మిత్ (68 పరుగులు) కూడా హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ క్రమంలోనే తొలి మూడు వికెట్లకు వరుసగా 50+ భాగస్వామ్యాలు నమోదయ్యాయి. ఆసీస్ టాపార్డర్ నిలకడగా ఆడుతుండడం వల్ల భారత్ డీలా పడింది. తొలుత ప్రభావం చూపని బుమ్రా, క్రమంగా టచ్‌లోకి వచ్చాడు. 44.1 ఓవర్ వద్ద ఖవాజాను ఔట్ చేసి తొలి వికెట్ దక్కించుకున్నాడు. ఇక ప్రమాదకరమైన ట్రావిస్ హెడ్ (0)ను బుమ్రా చక్కని ఇన్ స్వింగర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. అక్కడే భారత్ మళ్లీ గేమ్‌లోకి వచ్చింది. లేదంటే హెడ్ మరోసారి భారీ స్కోర్ చేసేవాడేమో! ఆ తర్వాత మిచెల్ మార్ష్ (4) ను కూడా పెవిలియన్ చేర్చి భారత్‌కు బుమ్రా మళ్లీ బ్రేక్ ఇచ్చాడు. ఈ విధంగా భారత బౌలర్లలో బుమ్రా మూడు వికెట్లు తీసుకోగా, ఆకాశ్, జడేజా, సుందర్ చెరో వికెట్ తీసుకున్నారు. కాగా మెల్‌బోర్న్ టెస్టుకు భారత జట్టు ఓ మార్పు చేసింది. గిల్‌ను పక్కన పెట్టేసి వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నది. టీనేజర్ కొన్‌స్టాస్ ఆడి తీరు అందర్నీ ఆకట్టుకున్నది. తొలి టెస్టు ఆడుతున్న అతను కేవలం 65 బంతుల్లో 60 రన్స్ చేశాడు. టాప్ నలుగురు బ్యాటర్లు హాఫ్ సెంచరీలు చేసినా, ఎవరు కూడా సెంచరీ చేరుకోలేకపోయారు. సుమారు 88 వేల మంది ప్రేక్షకుల ముందు మొదటి రోజు తన అరంగేట్రంతో కొన్‌స్టాస్ అదరగొట్టాడు.







# గో మెకానిక్ ఆదాయం 3 రెట్లు పైపైకి

**ముంబై, డిసెంబరు 26:** కార్ సర్వీసెస్, రిపేర్ ప్లాట్‌ఫామ్ గోమెకానిక్ మూడేళ్లలో నికర ఆదాయం మూడింతలకుపైగా అధికమై రూ.700 కోట్లకు చేరుకుందని అంచనా వేస్తోంది. ఆ తర్వాత పబ్లిక్ లిస్టింగ్‌కు వెళ్తామని కంపెనీ కో-ఫౌండర్, సిఇఒ హిమాన్షు అరోరా తెలిపారు. ప్రస్తుతం 3శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నామని, మూడేళ్లలో దీనికి 10శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ద్విచక్ర, ఎలక్ట్రిక్ వెహికిల్స్ సర్వీసెస్ విభాగంలోకి ప్రవేశిస్తామన్నారు. కంపెనీ ప్రస్తుతం 125 నగరాల్లో 800 గరాజ్‌ల ద్వారా సేవలను అందిస్తోంది. 2027 నాటికి 500 నగరాల్లో 2,500 గరాజ్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం అని వివరించారు. గతంలో ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు బయటపడడంతో కంపెనీని ఇన్వెస్టర్లు అమ్మకానికి పెట్టారు. లైఫ్‌లాంగ్ గ్రూప్ అనుబంధ కంపెనీ సర్వీజ్జీ 2023 మార్చిలో గోమెకానిక్‌ను కొనుగోలు చేసింది. గొమెకానిక్ 2023-24లో రూ.210 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్‌లో రూ.85 కోట్లు నమోదు చేసింది. విడిభాగాలు ఉపకరణాల అమ్మకాలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. వీటి విక్రయాలు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.432 కోట్లు నమోదయ్యే అవకాశం ఉంది. నికర రాబడి దాదాపు రూ.200 కోట్లకు చేరుకుంటాం అని అరోరా చెప్పారు. యాక్టివ్ కస్టమర్లు నెలకు 8 లక్షలు ఉన్నారని గోమెకానిక్ కో-ఫౌండర్, సిఒఒ ముస్కాన్ కక్కర్ వివరించారు. నిర్వహణ లాభం నమోదు చేస్తున్నామని, 2027 నాటికి నికర లాభం అందుకుంటామని ఆమె వెల్లడించారు.

# అన్‌లిమిటెడ్ 5జి గిఫ్ట్‌తో అంబానీ జియో పోటీ

వాణిజ్యం




**న్యూఢిల్లీ, డిసెంబరు 26:** 2024లో ముఖేష్‌అంబానీ టెలికాం వెంచర్ రిలయన్స్ జియో కొంత ఒడుదుడుకులను చూస్తోంది. ప్రధానంగా అనంత్ వివాహం తర్వాత టారిఫ్ రేట్ల పెంపుకు తీసుకున్న నిర్ణయం మంచి కంటే చెడే చేసింది. గడచిన నాలుగు నెలల్లో జియో ఏకంగా కోటి మంది కి పైగా యూజర్లను కోల్పోవటం తో అంబానీ సరికొత్త వ్యూహం తో ముందుకొచ్చినట్లు తెలు స్తోంది. రిలయన్స్ జియో తన వినియోగదారులకు మెరుగైన ఇంటర్నెట్ అందించేందుకు 4జీ నుంచి 5జీ కవరేజీని విస్తృత పరిచింది. ఈ క్రమంలో చాలా మంది మెరుగైన సేవల కారణం గా 5జీకి అప్‌గ్రేడ్ అవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కంపెనీ తన వినియోగదారులకు కొన్ని రీఛార్జ్ ప్లాన్లపై అపరిమిత 5జీ ఇంటర్నెట్ అందుబాటులో ఉంచింది. దీనివల్ల డేటా అయిపోతుందనే చింత ఏమాత్రం లేకుండా నెట్ వినియోగించుకోవచ్చు. అయితే ఇందుకోసం ప్రతిరోజూ 2జీబీ ఇంటర్నెట్ ఉండే ప్లాన్ రీఛార్జ్ చేసుకోవటం తప్పనిసరనే విషయం తెలిసిందే. ఈ సమస్యకు పరిష్కారాన్ని అందించాలని నిర్ణయించిన జియో, అందరికీ 5జీని చేరువ చేసేందుకు కంపెనీ అపరిమిత 5జీ వోచర్‌ప్లాన్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం కంపెనీ ప్రకటించిన అపరిమిత 5జీ డేటా వోచర్ రూ.601కి అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని కింద యూజర్లు 12 నెలల పాటు అపరిమిత 5జీ డేటాను వినియోగిం చుకోవచ్చు. పైగా వోచర్‌ను యూజర్లు తమ కుటుంబ సభ్యులతోపాటు స్నేహితులకు బహుమతిగా అందించవచ్చు కూడా. జియో అందిస్తున్న ఈ గిఫ్ట్ వోచర్ ప్లాన్‌ను మైజియో అప్లికేషన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. అపరిమిత 5జి వోచర్‌ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారు లు రోజుకు 1.5-4జిబి డేటాను అందించే ప్లాన్‌సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని యాప్ ద్వారానే తమ ప్రియమైన వారికి గిఫ్ట్ చేయవచ్చు. కాకపోతే వోచర్‌ను బహుమతిగా ఇచ్చే ముందు గ్రహీత అర్హత గలప్లాన్‌లో ఉన్నారని నిర్ధారించుకోవటం ముఖ్యం. జియోప్రస్తుతం ప్రకటించిన రూ.601 అనేది ఒక రకమైన అప్‌గ్రేడ్ వోచర్. ఇందులో 12 5జీ అప్‌గ్రేడ్ వోచర్‌లు అందు బాటులో ఉన్నాయి. మీరు మైజియో యాప్‌కి వెళ్లడం ద్వారా దాన్ని రీడీమ్ చేసుకోవచ్చు. ఈ వోచర్‌ని యాక్టివేట్ చేయడానికి వినియోగదారులు 199, 239, 299, 319, 329, 579, 666, 769, 899 నుండి ఏదైనా రీఛార్జ్ ప్లాన్‌ని ముందుగా కలిగి ఉండాలి. అలాగే రోజువారీ డేటా లిమిట్ 1జీబీ ఉన్న ప్లాన్‌హోల్డర్లు మాత్రం వోచర్ రిడీమ్ చేసుకోలేరు. యూజర్లు రూ.1899 వార్షిక ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే కూడా ప్రయోజనాలను అందుకోలేరు.


# ఇండియా సిమెంట్ సిఇఒ రాజీనామా

**ముంబై, డిసెంబరు 26:** దేశంలోని సంపన్న వ్యాపారవేత్త కుమారమంగళం బిర్లా నేతృత్వంలోని సిమెంట్ దిగ్గజం అల్ట్రాటెక్ సిమెంట్స్ ఇండియా సిమెంట్స్ కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలు ప్రయత్నాలకు గ్రీన్ సిగ్నల్ దక్కింది. కాంపిటీటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈ డీల్‌కు అంగీకారం తెలుపుతూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. అల్ట్రాటెక్ ఇండియాసిమెంట్స్ మధ్య కొనుగోలు ఒప్పందం విలువ దాదాపు రూ.7,000 కోట్లకు జరిగింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఇండియా సిమెంట్స్ ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్న ఎన్ శ్రీనివాసన్ తన బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కొనుగోలు ఒప్పందం నేపథ్యంలో జరిగిన పరిణామాల కారణంగా కొత్త ప్రమోటర్లు వస్తున్నందున రాజీనామా జరిగినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాథ్, భార్య చిత్రా శ్రీనివాసన్, విఎం మోహన్ కూడా కంపెనీ బోర్డు నుంచి వైదొలిగినట్లు ఇండియా సిమెంట్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీలో ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్న వ్యక్తులు సైతం తమ రాజీనామాను ప్రకటించారు. ఈ క్రమంలో బోర్డు నలుగురు కొత్త డైరెక్టర్లుగా కెసి ఝన్వర్, వివేక్ అగర్వాల్, ఇఆర్ రాజ్ నారాయణన్, అశోక్ రామచంద్రన్‌లను నియమించింది. అంతేకాకుండా ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్లుగా అల్కా భారుచా, వికాస్ బలియా, సుకన్య కృపాలు ఇండియా సిమెంట్స్ బోర్డులోకి వచ్చారు. అల్ట్రాటెక్ కంపెనీ ఇండియా సిమెంట్స్‌కి చెందిన 32.72 శాతం పెయిడ్ అప్ కేపిటల్ ప్రమోటర్ల నుంచి కొనుగోలు చేసింది. ఫెయిర్ ట్రేడ్‌రెగ్యులేటర్ ఇండియా సిమెంట్స్ పెయిడ్‌అప్ ఈక్విటీ షేర్ కేపిటల్‌లో 26శాతం వరకు ఓపెన్ ఆఫర్ ద్వారా పొందేందుకు అల్ట్రాటెక్‌సిమెంట్‌కి క్లియరెన్స్ ఇచ్చింది. అల్ట్రాటెక్ భారతదేశంలో గ్రే సిమెంట్, వైట్ సిమెంట్, రెడీమిక్స్ కాంక్రీట్, క్లింకర్, బిల్డింగ్ ఉత్పత్తుల తయారీ, విక్రయాల వ్యాపారంలో ఉంది. ప్రస్తుతం బిర్లాలకు చెందిన సిమెంట్ వ్యాపారం దేశంలో మెదటి స్థానంలో కొనసాగుతుండగా, అదానీగ్రూప్ నుంచి గట్టిపోటీని అందుకుంటోంది. గౌతమ్ అదానీ దూకుడుగా కొత్త కంపెనీలను కొనుగోలు చేస్తూ విస్తరిస్తున్న వేళ అల్ట్రాటెక్ సిమెంట్స్ నుంచి ఈ కొనుగోలు జరిగింది. ఈ క్రమంలో ఇంట్రాడేలో ఇండియా సిమెంట్స్ స్టాక్ స్వల్ప లాభంతో రూ.372.60 వద్ద ట్రేడింగ్ కొనసాగగా, అల్ట్రాటెక్ సిమెంట్స్ స్టాక్ ధర రూ.11,425.05 వద్ద ఎన్‌ఎస్‌ఈలో ట్రేడింగ్ కొనసాగింది.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 26:** దేశీయస్టాక్‌మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీ య సానుకూలసంకేతాల మధ్య గురువారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆటో, ఫైనాన్స్ రంగ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి. తర్వాత ప్రధాన షేర్లలో ఇన్వెస్టర్లు విక్రయాల కు దిగగా నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదుడు కుల్లో కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 78,557.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,173.38 -78,898.37 పాయింట్ల వద్ద ట్రేడయింది. చివరికి 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక ఇంట్రాడే లో 23,854.50 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 22 పాయింట్ల లాభంతో 23,750 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రాబ్యాంకు, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్, జొమాటో, టెక్‌మహీంద్రా, నెస్లేఇండియా, రిల యన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,642డాలర్ల వద్ద ట్రేడయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 12 పైసలు పడిపోయి 85.27 రూపాయల వద్ద నిలిచింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.